

STAY UPDATED IN REAL-TIME WITH OUR WHATSAPP CHANNEL


GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/53323

# సమయజ్యోతి

ప్రతీ అక్షరం - ప్రజలకోసం

తెలుగు దిన పత్రిక

CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి : 12 సంచిక : 85 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 04 బుధవారం,జూన్ 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్





# 18 ఏళ్ల నిరీక్షణకు తెర..

## ఆర్సీబీకి తొలి ఐపీఎల్ టైటిల్





ఐపీఎల్‌లో ఛాంపియన్‌గా నిలవాలనుకున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(%=జదీ%) కల నెరవేరింది. మూడుసార్లు ఆఖరి మెట్టుమీద తడబడిన ఆర్సీబీ ఎట్టేకేలకు ట్రోఫీని ముద్దాడింది. అహ్మదాబాద్‌లో ఉత్కంఠగా సాగిన ఫైనల్లో పంజాబ్ కింగ్స్(%ూబఅయిుఎ ఖఱఅస్త్రం%)ను 6 పరుగుల తేడాతో ఓడించి విజేతగా అవతరించింది. విరాట్ కోహ్లీ(43), జితేశ్ శర్మ(24) మెరుపులతో 190 రన్స్ కొట్టిన బెంగళూరు.. కృనాల్ పాండ్యా(2-17) రాణించడంతో పంజాబ్‌ను కట్టడి చేసింది. శశాంక్ సింగ్(61 నాటౌట్) చివరిదాకా పోరాడినా ఓటమిని తప్పించలేకపోయాడు. చివరి ఓవర్లో శశాంక్ 22 సిక్సర్లతో చెలరేగినా.. బెంగళూరు విజయం ఖాయమైంది.ఈ సాలా కప్ నమదే అంటూ ఐపీఎల్ బరిలో నిలిచే ఆర్సీబీ తమ కలను సాకారం చేసుకుంది. ఆరంభ సీజన్ నుంచి ట్రోఫీ కోసం చకోర పక్షిలా ఎదురుచూసిన ఆ జట్టు 18వ సీజన్‌లో ఛాంపియన్‌గా అవతరించింది. ఉత్కంఠ పోరులో పంజాబ్ కింగ్స్‌ను మట్టికరిపించి టైటిల్‌ను కైవసం చేసుకుంది. దాంతో, రెండోసారి ఫైనల్ చేరిన పంజాబ్‌కు గుండెకోత తప్పలేదు.

# ట్రంప్ ఫోన్‌తో మోడీ సరెండర్

## ఆపరేషన్ సింధూర్‌కు అందుకే బ్రేక్

### రాహుల్ గాంధీ విమర్శలు



భోపాల్,జూన 3(సమయజ్యోతి): ఆపరేషన్ సిందూర్ కొనసాగుతున్న సమయంలో కాల్పుల విరమణకు అంగీకరించడంపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి ఫోన్‌కాల్ రాగానే ప్రధాని నరేంద్ర మోదీ సరెండర్ అయ్యారని ఆరోపించారు. భోపాల్‌లోని రవీంద్ర భవన్‌లో మంగళవారం నాడు జరిగిన పార్టీ సదస్సులో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, బీజేపీ-ఆర్ఎస్ఎస్ నేతలపై చిన్న ఒత్తిడి వచ్చినా సరే భయపడి పారిపోతారని అన్నారు. ట్రంప్ అక్కడి నుంచి ఫోన్ చేసి చెప్పగానే మోడీ సరెండర్ అయ్యారని విమర్శించారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 1971 సంక్షోభంలో నిర్ణయాత్మక వైఖరి ప్రదర్శించారని రాహుల్ గుర్తుచేశారు. 1971లో అమెరికా సెవెన్త్ ఫ్లీట్ వచ్చినప్పుడు, నేను ఏమి చేయాలో అదే చేస్తానంటూ ఇందిరాగాంధీ చెప్పారని అన్నారు. కానీ ఆర్ఎస్ఎస్, బీజేపీ నేతలకు మాత్రం ఇండిపెండెన్స్ సమయం నుంచీ లొంగుబాటు- లేఖలు రాయడం అలవాటని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ లొంగిపోదని చెప్పారు. గాంధీ, నెహ్రూ, సర్దార్ పటేల్ లొంగిపోయే వ్యక్తులు కారని, సూపర్ పవర్‌లను ఎదిరించి పోరాటం చేశారని చెప్పుకొచ్చారు. కాగా, ఇండియా-పాక్ మధ్య కాల్పుల విరమణకు ఎవరూ మధ్యవర్తిత్వం చేయలేదని కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ ఇటీ-వల వివరణ ఇచ్చింది. ఇరుదేశాల డీజీఎంఏలు నేరుగా చర్చించి కాల్పుల విరమణకు నిర్ణయించినట్టు- ఎంఈఏ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ చెప్పారు. ఆపరేషన్ సిందూర్ ప్రారంభించిన మే 7 నుంచి.. కాల్పుల విరమణ జరిగిన మే 10 వరకూ కేవలం మిలటరీ పరిస్థితిపైనే భారత్, అమెరికా మధ్య సంభాషణలు జరిగాయే కానీ, సుంకాల అశం ఎక్కడా ప్రస్తావనకు రాలేదన్నారు.

# ఎపిలో యోగాంధ్ర కార్యక్రమాలు భేష్

## ఎక్స్‌లో పోస్ట్ చేసిన ప్రధాని మోడీ



న్యూఢిల్లీ,జూన్ 3(సమయజ్యోతి): అంతర్జాతీయయోగా దినోత్సవాన్నిపురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్‌లో యోగా కార్యక్రమాలు జరుగుతున్న తీరుపట్టల ప్రధాని మోడీ ఆనందం వ్యక్తం చేశారు. నెలరోజులపాటు చేపడతున్న కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయని అన్నారు. యోగాంధ్ర దినోత్సవం పట్ల ప్రజల్లో ఉత్సాహాన్ని చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీఅన్నారు. యోగాంధ్ర 2025 పేరిట యోగాకు మరింత ప్రాచుర్యం కల్పించేందుకు ఆంధప్రదేశ్ ప్రజలు చేస్తున్న కృషి ప్రశంసనీయమని కొనియాడారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. జూన్ 21న ఏపీలో యోగా దినోత్సవం జరుపుకొనేందుకు ఎంతో ఆసక్తితో ఎదురుచూస్తున్నట్లు- పేర్కొన్నారు. జూన్ 21న విశాఖలో 5 లక్షల మందితో ఆర్కే బీచ్ నుంచి భోగాపురం వరకు ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. విశాఖలో జరిగే యోగా ఈవెంట్‌లో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొననున్నారు.అందరూ యోగా దినోత్సవంలో పాల్గొనాలని, యోగాను నిత్య జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.యోగాంధ్రలో భాగంగా చిత్తూరు సమీపంలోని పులిగుండు ట్విన్‌హిల్స్‌లో దాదాపు 2వేల మందికి పైగా ఔత్సాహికులు యోగాసనాలు వేస్తున్న ఫొటోలను కేంద్ర ఆయుష్ శాఖ సహాయ మంత్రి ప్రతాప్‌రావ్ జాదవ్ 'ఎక్స్'లో షేర్ చేయగా.. ఆ ట్వీట్‌ను ప్రధాని రీట్వీట్ చేశారు. జీవన శైలిలో భాగమయ్యేలా యోగాను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఏపీ ప్రభుత్వం యోగాంధ్ర-2025 కార్యక్రమాన్ని ప్రతిష్మాత్మకంగా చేపట్టిన విషయం తెలిసిందే. మే 21 నుంచి జూన్ 21 వరకు కూటమి ప్రభుత్వం గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో యోగాపై అవగాహన కల్పిస్తోంది. కనీసం 2 కోట్ల మందికి తక్కువ కాకుండా పాల్గొనాలన్నది సంకల్పంగా పెట్టుకోగా.. 10 లక్షల మందికిపైగా యోగా సర్టిఫికెట్లు- ఇవ్వాలనేది లక్ష్యంగా పెట్టుకుంది.

### వర్షాకాల సన్నద్ధతపై

# సిఎం రేవంత్ సమీక్ష

## 24 గంటలు అందుబాటులో మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్

## వాతావరణ శాఖ సూచనలకు అనుగుణంగా ముందస్తు చర్యలు



హైదరాబాద్,జూన 3(సమయజ్యోతి): అనుకున్న సమయానికంటే మందే నైరుతి రుతు పవనాలు తెలంగాణ రాష్ట్రంలోకి ప్రవేశించాయి. ఈ నేపథ్యంలో భారీ వర్షాలు కురవనున్నాయంటూ ఇప్పటికే వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో వర్షాకాల సన్నద్ధతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మంగళవారం హైదరాబాద్‌లో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్ 24 గంటలు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే గుర్తించిన 141 వాటర్ లాగింగ్ పాయింట్స్‌లో వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ పనుల్లో పురోగతిపై ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీశారు. హార్వెస్టింగ్ వెల్స్‌లోకి చేరే వర్షపు నీటిని ఆటోమేటిక్ పంపుల ద్వారా బయటకు పంపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వాతావరణ శాఖ సూచనలకు అనుగుణంగా ముందస్తు చర్యలు చేపట్టాలంటూ ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. వర్షాలు, వరదలకు సంబంధించి కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి మానిటరింగ్ చేసేందుకు ఒక వ్యవస్థను ఏర్పాటు- చేసుకోవాలని అధికారులకు సూచించారు. వర్షాలు పడినప్పుడు హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్, ఇతర సమస్యలు తలెత్తకుండా పోలీస్, ట్రాఫిక్, హైడ్రా, జీహెచ్ఎంసీ విభాగాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ నాలుగు విభాగాల అధికారులు సమన్వయంతో పని చేసి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అసంపూర్తిగా ఉన్న నాలాల పూడికతీత పనులు వీలైనంతగా త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆయన కోరారు. ఇక సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపలనున్న కోర్ అర్బన్ రీజియన్‌లో సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. డీసిల్టింగ్ పనులను వేగవంతం చేయాలని సూచించారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని చెరువులు, నాలాలు, రోడ్ల విస్తరణ, అభివృద్ధికి సంబంధించి ప్రత్యేక పాలసీని తయారు చేసే అంశాన్ని పరిశీలించాలని ఉన్నతాధికారులకు సీఎం సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంఓ అధికారులు శేషాద్రి, మాణిక్ రాజ్, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, హెచ్ఎండీఏ అధికారులతో పాటు ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# బనకచర్ల ప్రాజెక్ట్ మాకు సమ్మతంకాదు

## దీనిపై ఇప్పటికే కేంద్రానికి ఫిర్యాదు చేశాం-తెలంగాణ ప్రయోజనాలకు ఇది వ్యతిరేకం

## నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్,జూన్ 3(సమయజ్యోతి):



గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్ట్‌ను వ్యతిరేకిస్తున్నామని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. అందులోభాగంగా ఈ ప్రాజెక్ట్‌ను అడ్డుకునేందుకు తాము ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. దీనిని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని అన్నారు. తెలంగాణ ప్రయోజనాలకు ఇది భంగం కలిగిస్తుందన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ అంశాన్ని ఇప్పటికే కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ దృష్టికి తీసుకు వెళ్లి.. మాట్లాడామన్నారు. ఈ ప్రాజెక్ట్ నిర్మించ కుండా అడ్డుకోవాలని ఆయన్ని కోరామని చెప్పారు. అలాగే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అభ్యంతరాలపై ఇప్పటికే కేంద్రానికి తెలియజేశామన్నారు. ఆ క్రమంలో గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు, కేంద్ర జల్‌శక్తి మంత్రికి లేఖలు రాసినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అడ్డుకోవడానికి ఇంకా ఎలాంటి ప్రయత్నాలు చేయాలో అవన్నీ చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గోదావరి నదికి వరద పోటెత్తే క్రమంలో నీరు సముద్రం పాలవుతుంది. ఈ నేపథ్యంలో ఆ నీటిని ప్రజా ప్రయోజనాల కోసం మళ్లించాలని ఏపీలోని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. అందులోభాగంగా బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణం ద్వారా ఆ వరద నీటిని రాయలసీమతోపాటు ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు మళ్లించాలని భావించింది. తద్వారా తాగు, సాగు నీటి అవసరాలు తీర్చవచ్చని చెప్పింది. ఆ క్రమంలో ఈ ప్రాజెక్ట్ నిర్మాణంపై కేంద్రంతో ఇప్పటికే సీఎం చంద్రబాబు నాయుడు చర్చించారు. అలాగే ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల కలిగే లాభాలను సైతం కేంద్రానికి లేఖ ద్వారా సీఎం చంద్రబాబు వివరించారు. ఈ నేపథ్యంలో జూన్ 2వ తేదీన న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శితోపాటు- ఆ శాఖ ఉన్నతాధికారులతో ఏపీ జలవనరులు శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్, ఏపీ ప్రభుత్వ నీటి సలహదారు వెంకటేశ్వరరావు సమావేశమయ్యారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణం గురించి కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శికి ఏపీ అధికారులు సోదాహరణగా వివరించారు. ఈ సందర్భంగా ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల తెలంగాణకు ఏమైనా నష్టం జరిగే అవకాశముందా అనే విషయాన్ని కేంద్ర ఆర్థిక శాఖ అధికారులు.. ఏపీ అధికారులను ప్రశ్నించగా.. వాటికి సైతం రాష్ట్ర అధికారులు స్పష్టమైన వివరణ ఇచ్చినట్లు- తెలుస్తుంది. ఈ బనకచర్ల ప్రాజెక్ట్‌ను ఏపీ ప్రభుత్వం రూ. 81 వేల కోట్లతో నిర్మించ తలపెట్టిన సంగతి తెలిసిందే. మరోవైపు బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణంపై ఇప్పటికే బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కె. కవిత అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్ట్‌ను ఏపీ నిర్మిస్తుందని ఆమె ఇటీవల మీడియాలో మాట్లాడుతూ గుర్తు చేశారు. ఈ అంశంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించడం లేదన్నారు.

# అధికారంలో లేకుంటే ఆవిర్భావంలో పాల్గొనరా

## బిజెపి-బిఆర్ఎస్ కుట్ర రాజకీయాలపై జవాబివ్వండి

## బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

హైదరాబాద్,జూన్3(సమయజ్యోతి):

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా పెద్ద పండగలా నిర్వహించినట్లు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. జూన్ 2న భారాస మాత్రమే ఈ వేడుకలను నిర్వహించలేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం గుర్తుంటుందా అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. జూన్ 2న కేసీఆర్ బయటికి రాలేదు. కనీసం అమరవీరులకు నివాళులర్పించలేదు. కేటీఆర్ అమెరికాకు వెళ్లారు.. ఆయనా రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో పాల్గొనలేదు. అధికారం లేకపోతే ఈ వేడుకల్లో పాల్గొనరా,అధికారం ఇవ్వకుంటే ప్రజల్లోకి వచ్చేది లేదని భారాస నేతలు ఒక సంకేతం ఇచ్చారు. రాష్ట్రంలో 25.35 లక్షల మంది రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం రుణ మాఫీ చేసింది. గతంలో భారాస ప్రభుత్వం రుణమాఫీని సక్రమంగా ఎప్పుడూ పూర్తి చేయలేదని ఆది శ్రీనివాస్ విమర్శించారు. బీఆర్ఎస్ బీజేపీలో విలీనం అవుతుందని ఎమ్మెల్సీ కవిత లేఖలో పేర్కొందని ఆది శ్రీనివాస్ తెలిపారు. పొత్తు పెట్టుకోకుండా ఉండటానికి బీఆర్ఎస్ ఉండాలి కదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ కేడర్‌ను మభ్య పెట్టేందుకే మాజీ మంత్రి హరీష్‌రావు మాట్లాడుతున్నారని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ నేతలు కలిసి కాంగ్రెస్‌ని దొంగదెబ్బ తీయాలని చూస్తున్నారని ఆరోపించారు. కవిత చెప్పిన దెయ్యాలు ఎవరో హరీష్‌రావు సమాధానం చెప్పాలని అన్నారు. పార్టీ ఇంటర్నల్ విషయాలు బయటకి చెప్పిన కవితపై చర్యలు తీసుకుంటారా అని నిలదీశారు. మాజీ సీఎం కేసీఆర్‌కి అధికారం లేకపోతే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం కూడా చేయరా అని ఆది శ్రీనివాస్ ప్రశ్నల వర్షం కురిపించారు. ఇకపోతే వేములవాడ రాజన్న ఆలయంలో ఇటీ-వల కోడెలు మృతిచెందాయి. ఈ సంఘటన తెలంగాణలో చర్చనీయాంశంగా మారింది. భక్తులు ఇచ్చిన కోడెలు మృతిచెందడంపై పలు అనుమానాలు వ్యక్తం అయ్యాయి. అయితే ఈ సంఘటనపై వెంటనే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడారు. కోడెల రక్షణకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అయితే కోడెలు మృతిచెందిన సంఘటనపై తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పందించారు. రాజన్న ఆలయంలో కోడెల మృతిపై సమీక్ష చేశామని ఆది శ్రీనివాస్ తెలిపారు. వర్షాకాలం వ్యాధుల వల్ల కోడెలు చనిపోవడం బాధాకరమని తెలిపారు. కొందరు భక్తులు పాలు కూడా మరువని కోడెలను తీసుకువస్తున్నారని చెప్పారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటామని చెప్పారు. వేములవాడ రాజన్న ఆలయాన్ని విస్తరణ చేస్తున్నామని వెల్లడించారు. పాత ఆలయం, పాత మండపాలు యధావిధిగా ఉంటాయని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.



# అమెరికా చట్టాలకు అనుగుణంగా నడుచుకోవాల్సిందే

## అమెరికాలో ఇబ్బంది పడితే చెప్పండి

## వారికి బిఆర్ఎస్ అండగా నిలుస్తుంది


## అవసరమైన పక్షంలో న్యాయసహాయం కూడా అందిస్తాం

## మంచి మార్పు దివఘా విద్యార్థులు కృషి చేయాలి

## డాలస్ పర్యటనలో విద్యార్థులతో కెటిఆర్

హైదరాబాద్,జూన్3(సమయజ్యోతి):

అమెరికాలో వివిధ కారణాలతో ఇబ్బందులు పడే భారతీయ విద్యార్థులకు అండగా నిలబడతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎన్నో ఆశలతో ఉన్నత విద్య కోసం వచ్చిన విద్యార్థులు, అవగాహన లేక ఏమైనా తప్పు చేస్తే వారికి అవసరమైన న్యాయసహాయం అందించేందుకు బీఆర్ఎస్ అమెరికా విభాగం తరపున ప్రయత్నం చేస్తామని తెలిపారు. అమెరికా వచ్చిన విద్యార్థులు ఏదైనా కారణంతో తిరిగి వస్తే అతనితోపాటు వారి కుటుంబం ఎంతో ఆవేదనకు గురవుతుంద న్నారు చెప్పారు. అందుకే విద్యార్థులకు అండగా నిలబడేందుకు నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. అయితే విద్యార్థులు కూడా అమెరికా చట్టాలను, అక్కడి సమాజంలో వస్తున్న మార్పులను అర్థం చేసుకొని మసులుకోవాలని సూచించారు. స్థానిక చట్టాలతో పాటు- ఇక్కడి పరిస్థితులను ప్రతీ ఒక్క విద్యార్థి అవగాహన చేసుకోవాలన్నారు. అమెరికాలోని డాలస్ పర్యటనలో ఉన్న కేటీఆర్.. యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్ డల్లాస్‌లో చదువుకుంటున్న విద్యార్థులతో మాట్లాడారు. వర్సిటీ విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. కేవలం ఉద్యోగాల కోసం మాత్రమే కాకుండా సమాజంలో, ప్రపంచంలో మంచి మార్పు తీసుకువచ్చే దిశగా ప్రయత్నం చేయాలని విద్యార్థులకు సూచించారు. ప్రపంచవ్యాప్తంగా గొప్ప ఆవిష్కరణలు వస్తున్నాయన్న కేటీఆర్, ఇన్నోవేషన్ రంగంలో ప్రపంచ దేశాలతో భారత్ పోటీపడి రాణించాల్సిన అవసరం ఉందన్నారు. అమెరికాలోని ఉన్నత విద్యా సంస్థల్లో చదువుతున్న భారతీయ విద్యార్థులు నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలన్నారు. రిస్కు తీసుకున్నప్పుడు మాత్రమే కలలు సాకారం అవుతాయి అనడానికి కేసీఆర్ జీవితమే సాక్ష్యమని చెప్పారు. అమెరికా పోవాలన్నా, చదువు కోవాలన్నా ఎన్నో వ్యయ ప్రయాసలకు గురయ్యే వాళ్లమన్న కేటీఆర్.. ప్రపంచం వేగంగా మారిపోయి ఇప్పుడు అనేక సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. దాంతోపాటే అమెరికా విద్య కూడా అనేక మందికి అందుబాటులోకి వచ్చిందన్నారు. కేవలం ర్యాంకుల కోసమో, గ్రేడ్ల కోసమో కాకుండా జీవితంలో సాధించాల్సిన ప్రధాన లక్ష్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు. చూస్తుండగానే మనిషి జీవితంలో 50 ఏండ్లు పూర్తవుతాయని ఇంత స్వల్ప కాలంలోనే తమ కలలు, ఆకాంక్షలను అందిపుచ్చుకోవాలన్నారు. లక్ష్యం వైపు సాగే క్రమంలో అవరోధాలు ఎదురైనా, మనతోనే ఉన్న వ్యక్తులు వెనక్కి లాగినా నిబద్ధతతో ముందుకు పోవాలని చెప్పారు. రాజకీయాల్లో చిన్న వయసుగా పరిగణించే నాలుగు పదుల వయసులో పదవులను త్యాగం చేశారని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- కోసం ఉద్యమం మొదలుపెట్టిన రోజు అనేకమంది ఆయనను అవహేళన చేశారని తెలిపారు. కానీ 14 సంవత్సరాల నిరంతర పోరాటం తర్వాత ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నప్పుడు సమాజంలోని ప్రతి ఒక్కరు కేసీఆర్‌పై ప్రశంసల కురిపించారని చెప్పారు. అమెరికాలో చదువుకుని ఇండియాకి తిరిగి వచ్చి కంపెనీలు




ప్రారంభించాలని విద్యార్థులను కోరారు. మనదేశంలో ఎన్నో సవాళ్లు ఉన్నప్పటికీ అనేక అవకాశాలు కూడా ఉన్న విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. మేథోవలస (ఇసశ ఉసశ) మన దేశానికి పెను సవాలుగా మారిందని చెప్పారు. దేశాభివృద్ధిలో, తెలంగాణ అభివృద్ధిలో విదేశాల్లో చదువుకుంటున్న యువత భాగం కావాలని పిలుపునిచ్చారు. ఇకపోతే అక్కడ తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. దీనిలో భాగంగా డాలస్‌లో అమెరికాలోనే అతి పెద్దదైన మహాత్మాగాంధీ విగ్రహాన్ని సందర్శించారు. అక్కడ పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ అహింస, సత్యాగ్రహమే ఆయుధాలుగా భారతీయులందరినీ గాంధీ సమాయత్తం చేశారన్నారు. బ్రిటిష్ బానిస సంకెళ్ల నుంచి దేశాన్ని విడిపించి స్వాతంత్ర్యం తీసుకొచ్చేందుకు కృషి చేశారని కొనియాడారు. అందుకే ప్రపంచ వ్యాప్తంగా నేటికీ గాంధీని ప్రశంసిస్తూనే ఉంటారని చెప్పారు. అలాంటి విశ్వనాయకుడి విగ్రహాన్ని ఇంత పెద్ద ఎత్తున డాలస్‌లో నెలకొల్పడంలో మహాత్మాగాంధీ మెమోరియల్ ఆఫ్ నార్త్ టెక్సాస్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.ప్రసాద్ తోటకూర, కార్యవర్గ సభ్యుల కృషిని కేటీఆర్ అభినందించారు. అనంతరం ఆ సంఘం వ్యవస్థాపక కార్యదర్శి రావు కల్వాల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకు, దశాబ్దకాలం పాటు రాష్ట్ర అభివృద్ధికి మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్, వారి కుటుంబసభ్యులు చేసిన కృషి, త్యాగాలను రాష్ట్ర ప్రజలు ఎన్నటికీ మరువలేరని చెప్పారు. గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం కేసీఆర్ మార్గనిర్దేశరలో కేటీఆర్ ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. కేసీఆర్ విజన్ తెలంగాణకు ఒక గళాన్ని ఇచ్చిందన్నారు. డా.ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ అమెరికాలో అతి పెద్దదైన గాంధీ స్మారకస్థలిని నిర్మించి 10 సంవత్సరాలు పూర్తయిందన్నారు. ఈ నిర్మాణం ప్రవాస భారతీయుల సమష్టి కృషి, ఐకమత్యానికి నిదర్శనమని చెప్పారు. దీన్ని సాకారం చేసేందుకు అనుమతులు ఇచ్చిన నగర అధికారులు, దాతలు, కార్యవర్గ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రాంతాలు, పార్టీలకు అతీతంగా డాలస్ సందర్శనకు వచ్చినవారు ఈ గాంధీ స్మారకస్థలిని సందర్శిస్తూనే ఉన్నారని చెప్పారు. అనంతరం కేటీ-ఆర్‌ను బోర్డు సభ్యులు రావు కల్వాల, బీఎన్ రావు, తైయాబ్ కుండావాలా, మురళి వెన్నం, రాజేంద్ర వంకావాలా, అనంత్ మల్లవరపు, వినోద్ ఉప్పు, షబ్నం మాడ్గిల్‌తో కలిసి డా.ప్రసాద్ తోటకూర ఘనంగా సన్మానించారు. వందలాది ప్రవాస భారతీయులు హాజరయ్యారు.



# రైతులకు రక్షణగా భూభారతి చట్టం

## రైతులను దగా చేసిన ధరణి పోర్టల్

## అత్యతం పారదర్శకంగా భూభారతి

## కొత్త చట్టాలపై అవగాహన సదస్సులో భట్టి

ఖమ్మం,జూన్3(సమయజ్యోతి):

రైతులకు ఎంతో ఉపయోగపడేలా 'భూభారతి' చట్టాన్ని జాగ్రత్తగా రూపకల్పన చేశామని తెలంగాణ డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ రైతులకు మేలు చేసేలా చట్టాలురూపొందించిందని, గత బిఆర్ఎస్ మాత్రం రైతులను దగ చేసే చట్టాలను తెచ్చిందన్నారు. అందుకు ధరణి పోర్టలే నిదర్శనమన్నారు. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమాడులో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో సహచర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ అత్యంత పారదర్శకంగా భూభారతి చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. కొత్త చట్టాలపై రైతులకు అవగాహన కల్పిస్తూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ ఆవిర్భావం జూన్ 2 రోజున భూ భారతి చట్టం అమల్లోకి వచ్చింది. భూ సమస్యలను లేకుండా చేసేందుకు రేవంత్ సర్కార్ చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా నేటి నుంచి ఈ నెల 20 వరకు అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. భూ భారతి చట్టం చరిత్రాత్మకం అని అన్నారు. భూ సంస్కరణలు తెచ్చింది మొదట కాంగ్రెస్ పార్టీనే అని గుర్తు చేశారు. మొదటి చట్టం కాంగ్రెస్ దే.. రెండో చట్టం కూడా కాంగ్రెస్ పార్టీ చేసిందేనని స్పష్టం చేశారు. భూ సంస్కరణల చట్టం కూడా కాంగ్రెస్ తీసుకుని వచ్చిందని తెలిపారు. 2020 లో బీఆర్ఎస్ ధరణి చట్టాన్ని తీసుకొచ్చింది. ధరణి చట్టంతోనే సమస్యలు వచ్చాయన్నారు. కాంగ్రెస్ చట్టాలు రైతులకు మేలు చేస్తే.. బీఆర్ఎస్ చట్టాలు ప్రజలకు ఇక్కట్లను తెచ్చాయన్నారు. ధరణిలో కరెక్షన్ చేయడానికి కూడా అవకాశం లేకుండా చట్టం చేశారన్నారు. ధరణికి తాళం వేసుకుని కూర్చున్నారు..భూములు కబ్జా చేసి అక్రమాలకు పాల్పడి వాటిని మార్చకుండా చేసేందుకు ధరణికి తాళం వేసేశారు ఆనాటి పెద్దలు అని మండిపడ్డారు. అనాడు బూర్గుల రామకృష్ణ రావు గురించి ఎలా చెబుతామో నేడు పొంగులేటి గురించి కూడా అలా చెప్పుకోవాల్సి ఉంటుంది. గతంలో భూమికి పన్ను కట్టేవాళ్ళము. నేడు అది లేకుండా పోయింది. గతంలో జమాబంది వుండడం ద్వారా వివాదాలకు ఆస్కారం లేకుండా పోయింది. అసైన్ మెంట్ కమిటీలు లేకపోవడం వల్ల నష్టం కూడా జరిగిందని వెల్లడించారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి వల్ల భూసమస్యలు పరిష్కారం కాలేదని కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతిని తీసుకొచ్చింది. భూ సమస్యలు లేని తెలంగాణ కోస ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రైతుల భూ సమస్యలు తీర్చాలని భావిస్తోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి ఆర్వోఆర్ యాక్ట్ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి వచ్చింది. నేటి నుంచి ఈ నెల 20 వరకు అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించదని భట్టి అన్నారు. భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించాలని ఆదేశాలు జారీ చేసింది. మానవీయ కోణంలో భూసమస్యలను పరిష్కరించాలని కోరింది. ప్రజల వద్దకే రెవెన్యూ అనే నినాదంతో అన్నీ రెవెన్యూ గ్రామాలకు తహశీల్దార్ తో కూడిన బృందం వెళ్లనుంది. ఆయా గ్రామాల్లో భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి పరిష్కరించ నున్నారు. మండలాల వారిగా రెవెన్యూ సదస్సుల షెడ్యూల్ ని ప్రకటించి ఏ రోజున ఏ గ్రామంలో సదస్సు జరుగుతుందనేది ప్రజలకు తెలిసేలా ప్రచారం చేస్తున్నారు. భూ భారతి చట్టం ద్వారా ధరణిలో పరిష్కారం కాని సాదా బైనామా, మిస్సింగ్ సర్వే నంబర్, రైతు వివరాలల్లో తప్పులు, డిజిటల్ సిగ్నిచర్ పెండింగ్, అసైన్డ్ టు పట్టా క్లాసిఫికేషన్, ప్రొహిబిటెడ్ జాబితా మార్పు, సక్సెషన్, పెండింగ్ మ్యుటేషన్, భూసేకరణ సమస్యలు, ఫారెస్ట్, ఇరిగేషన్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ల మధ్య డిస్ప్యూట్ ఉన్న భూముల మార్పు, తదితర అంశాల కోసం భూ భారతి ఆర్వోఆర్ చట్టాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందని వివరించారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని గుర్తు చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మనుషులకు ఆధార్ లాగే భూములకు త్వరలో భూధార్‌ను తీసుకొస్తామని చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భూభారతి చట్టం తెచ్చామన్నారు. లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమించి భూములను సర్వే చేయిస్తామని తెలిపారు. గ్రామాల్లో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి 3,500 మంది రెవెన్యూ అధికారులను నియమిస్తున్నామని పొంగులేటి చెప్పారు. మరో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే విప్లవాత్మక చట్టాన్ని తమ ప్రభుత్వం తెచ్చిందన్నారు. దశాబ్దాలుగా ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెచ్చినా.. భూముల సమస్యలు పరిష్కారం కాలేదని చెప్పారు. భూభారతితో రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. దేశంలోనే తెలంగాణను అగ్రభాగంలో నిలపాలన్నదే తమ లక్ష్యమని, ప్రజలు ఇచ్చిన శక్తి, ధైర్యంతో ముందుకు వెళు తున్నామని మంత్రి వ్యాఖ్యానించారు. రెవెన్యూ శాఖలో ఉన్న ఇబ్బందులు కష్టాలు ఈ భూ భారతి చట్టంతో పరిష్కారం అవుతాయని ఆయన అన్నారు. భూ సమస్యలన్నింటికి భూ భారతి శాశ్వత పరిష్కారమని అన్నారు. అసాధ్యమైన వ్యవస్థలను సరిదిద్దుకుంటూనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. గత పాలకుల హాయాంలో ఆర్థిక విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని చక్కదిద్దుకుంటూనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు.

# కెసిఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు

## నిరసనగా నేడు జాగృతి మహాధర్నా

హైదరాబాద్,జూన్ 3(సమయజ్యోతి):

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కమిషన్ నోటీసులు ఇచ్చినందుకు నిరసనగా తెలంగాణ జాగృతి భారీ ధర్నాకు పిలుపునిచ్చింది. జూన్ 4న బుధవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ మహాధర్నా ఇందిరా పార్క్ వద్ద జరగనుంది. ఈ ధర్నాను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్వయంగా నేతృత్వం వహించనున్నారు. కేంద్ర సంస్థలు కేసీఆర్‌పై టార్గెట్ చేసినట్లు ఆరోపిస్తూ, ఇది రాజకీయ కుట్రగా అభివర్ణిస్తూ జాగృతి నిరసన కార్యక్రమాన్ని చేపట్టనుంది. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు సంబంధించి కేసీఆర్‌కు నోటీసులు రావడం, దానిపై తెలంగాణ భవనుల నుండి కార్యకర్తల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఈ మహాధర్నా ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రభుత్వ వ్యవస్థలను దుర్వినియోగం చేస్తూ మాజీ సీఎం ప్రతిష్టను దెబ్బతీయాలని జరుగుతున్న చర్యలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జాగృతి ఈ నిరసన చేపడుతోందని కవిత పేర్కొన్నారు. ఈ మహాధర్నాలో జాగృతి కార్యకర్తలు, తెలంగాణ సంస్కృతి సంఘాల ప్రతినిధులు, నాయకులు భారీగా పాల్గొనే అవకాశం ఉంది. అధికార సంస్థల నిర్ణయాలను ప్రశ్నించే స్థాయిలో ఇది కీలక కార్యక్రమంగా మారనుంది.



# భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

## -కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి

నిజామాబాద్ బ్యూరో

భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. డిచ్పల్లి మండలం సుద్దులం, దర్పల్లి మండలం గోవింద్ పల్లి గ్రామాలలో మంగళవారం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంలోని అంశాలను వివరిస్తూ, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకే ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇప్పటికే మెండోరా మండలంలో పైలెట్ ప్రాతిపదికన రెవెన్యూ సదస్సులు జరిపి, క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేశామని అన్నారు. ప్రస్తుతం జిల్లాలోని మిగతా 32 మండలాల్లో గల అన్ని రెవెన్యూ గ్రామాలలో ఈ నెల 20వ తేదీ వరకు సదస్సులు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించామని తెలిపారు. తహసీల్దార్, నాయబ్ తహసీల్దార్ల నేతృత్వంలో రెండు బృందాలను నెలకొల్పి, ప్రతి రోజు ప్రతి మండలంలో రెండు గ్రామాలలో రెవెన్యూ సదస్సులు జరిపేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. భూ రికార్డులలో పేరు తప్పులు,విస్తీర్ణం హెచ్చు తగ్గులు,వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్-బి లో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సదస్సులలో స్వీకరించి భూభారతి కొత్త చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువు లోపు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఆగస్టు 14వ తేదీ లోపు భుభారతి కింద వచ్చిన అన్ని అర్జీలను పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని అన్నారు. నిర్ణీత షెడ్యూల్ ను అనుసరిస్తూ ఆయా గ్రామాలలో అధికారులు ఉదయం నుండి సాయంత్రం వరకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రభుత్వపరంగా నిర్ణీత ప్రొఫార్మాలో ప్రింట్ చేసిన దరఖాస్తులను అందజేయడం



జరుగుతుందని అన్నారు. దరఖాస్తుల స్వీకరణ పూర్తయిన అనంతరం క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ కోసం వచ్చే రెవెన్యూ బృందాలకు సహకరించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును కలెక్టర్ పరిశీలన జరిపి, అధికారులకు పలు సూచనలు చేశారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో సరైన విధంగా దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. కలెక్టర్ వెంట నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, తహశీల్దార్లు సతీష్ రెడ్డి, శాంత, రెవెన్యూ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# పరిసరాలను శుభ్రంగా ఉంచు కోవాలి

సమయజ్యోతి ప్రతినిధి హన్మకొండ

పరిసరాల పరిశుభ్రత తోనే వివిధ రకాల వ్యాధుల నుండి రక్షణ కలుగుతుందని వరంగల్ మహా నగర పాలక సంస్థ ప్రజా ఆరోగ్య అధికారి రాజా రెడ్డి అన్నారు వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా గోపాల్ పూర్ 55 డివిజన్ లోని అరుణోదయ కాలనీ లో అధ్యక్షులు డా బొట్ల ఆంజనేయులు ఇంటి వద్ద నుండి ప్రధాన రహదారి వరకు ర్యాలీ నిర్వహించారు అనంతరం తడి చెత్త పొడి చెత్త మీద జరిగిన అవగాహన కార్యక్రమము లో వారుమాట్లాడుతూ రాబోయే వర్షా కాల సీజన్ లో వివిధ రోగాలు ప్రబలే అవకాశం ఉందని పరిసరాలను శుభ్రం గా ఉంచుకొని 55 డివిజన్ సుందరీకరణ ఉండేలా అందరూ కృషి చేయాలని అన్నారు ప్రతి ఇంటిలో తడి పొడి చెత్తను వేరు చేసి ఇంటి ముందుకు వచ్చే స్వచ్ఛ ఆటో కి ఇచ్చి స్వచ్ఛ వరంగల్ స్వచ్ఛ తెలంగాణ వైపు అడుగులు వేయాలని అన్నారు స్వచ్ఛ సర్వేక్షణ్ లో ముందు ఉంచాలని అన్నారు 55 డివిజన్ కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ పరిసరాల్లో చెత్త చెదారం లేకుండా చూసుకోవాలని చెత్తను రోడ్ల మీద ఖాళీ ప్లాట్స్ లో వేయకుండా ఇంటికి వచ్చే చెత్త బండి లో వేయాలని అన్నారు స్వచ్ఛ సర్వేక్షణ్ ప్రతిజ్ఞ చేయించారు కార్యక్రమం లో 56 డివిజన్ కార్పొరేటర్ సిరంగి సునీల్ కుమార్ నగర పాలక సంస్థ అధికారులు నరేందర్ బాషా అనిల్ కుమార్ జవానులు కాలనీ కార్యవర్గం ప్రజలు సిబ్బంది పాల్గొన్నారు



# సీజనల్ వ్యాధుల నియంత్రణే లక్ష్యంగా పనిచేయాలి

## అధికారులతో సమన్వయ సమావేశం-అదనపు కలెక్టర్ అంకిత్

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్ బ్యూరో

సీజనల్ వ్యాధుల నియంత్రణే లక్ష్యంగా అంకితభావంతో కృషి చేయాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన ఛాంబర్లో సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ మంగళవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఎక్కడ కూడా డెంగీ, చికున్ గున్యా, మలేరియా, టైఫాయిడ్, విషజ్వరాలు వంటి వ్యాధులు ప్రబలకుండా క్షేత్రస్థాయిలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా డెంగీ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. పారిశుధ్య పనులు పక్కాగా జరిగేలా నిరంతరం పర్యవేక్షణ చేయాలని, దోమల నివారణకు అన్ని నివాస ప్రాంతాలలో ఫాగింగ్ చేయించాలని, నిలువ నీరు ఉన్న చోట, మురుగు కాలువలలో ఆయిల్ బాల్స్ వేయాలన్నారు. రోజువారీగా పీ.హెచ్.సీ ల నుండి సీజనల్ వ్యాధులకు సంబంధించిన కేసుల నమోదు వివరాలను తెప్పించుకుని, ఎక్కడైనా డెంగీ కేసులు నమోదైతే చుట్టుపక్కల అన్ని నివాస గృహాల వద్ద నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దోమల నివారణ మందులను గ్రామపంచాయితీలలో అందుబాటులో ఉంచుకోవాలని, వారానికి కనీసం రెండు పర్యాయాలు తప్పనిసరిగా పిచికారీ చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న దృష్ట్యా అన్ని పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ బడులలో దోమల నివారణ చర్యలు చేపట్టాలని, పారిశుధ్య సమస్యలు లేకుండా చూడాలన్నారు.

రానున్న రోజులలో సీజనల్ వ్యాధులు మరింతగా ప్రబలేందుకు ఆస్కారం ఉన్నందున అప్రమత్తతో కూడిన చర్యలు చేపట్టాలని హితవు పలికారు. ఎక్కడ కూడా తాగునీరు కలుషితం కాకుండా నీటి సరఫరాను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. అన్ని నివాస గృహాలు, సంస్థలలో వారంలో రెండు రోజులు డ్రై డే నిర్వహించేలా చూడాలని, నిలువ నీటిని ఖాళీ చేయించి,




దోమలు వ్యాప్తి చెందకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నివాస గృహాలు, పరిసరాలలో చెత్తా చెదారం పేరుకుపోకుండా రోజువారీగా శుభ్రం చేయించాలని, పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. సీజనల్ వ్యాధుల నిర్ధారణ కోసం ప్రజలు రాపిడ్ టెస్టులు చేయించుకునేందుకు వీలుగా టోల్ ఫ్రీ నెంబర్ 9390653962 ను సంప్రదించవచ్చని తెలిపారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా కట్టుదిట్టంగా వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిన్నారంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ ప్రారంభం

## -ఎమ్మెల్యే జీఎంఆర్

సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం

నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ళ పథకాన్ని లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు జిన్నారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఐదు లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన మోడల్ హౌస్ ను మంగళవారం ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సొంతింటిని నిర్మించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకున్నప్పుడే ఇందిరమ్మ ఇళ్ల పథకం విజయవంతం అవుతుందని అన్నారు పూర్తి పారదర్శకతతో రాజకీయాలకు అతీతంగా లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు మొదటి విడతలో నియోజకవర్గానికి 3500 ఇళ్లు మంజూరయినాయని తెలిపారు రాబోయే రోజుల్లో మరిన్ని ఇళ్లు మంజూరు అవుతాయని తెలిపారు నూతన టెక్నాలజీతో అత్యంత తక్కువ ఖర్చుతో అన్ని సదుపాయాలతో ఇంటిని నిర్మించడం పట్ల నిర్వాహకులను అభినందించారు ఈ కార్యక్రమంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్ మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ ఎంపీడీవో అరుణ రెడ్డి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# డివిజన్ల అభివృద్ధికి నిధులకు కేటాయించండి ఎమ్మెల్యే జిఎంఆర్

సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం

బల్దియా పరిధిలోని భారతి నగర్ పటాన్చెరు రామచంద్రపురం డివిజన్ల పరిధిలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీలలో మౌలిక వసతులు అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధులు కేటాయించాలని నూతన పారిశుద్ధ్య వాహనాలు పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు సహకారం అందించాలని శేరి లింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ ను పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు మంగళవారం శేరిలింగంపల్లి జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ హేమంత్ తో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశం అయ్యారు ఈ సందర్భంగా మూడు డివిజన్ల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులు సంక్షేమ కార్యక్రమాలు పెండింగ్ పనులపై చర్చించారు పారిశుద్ధ్య విభాగంలో దీర్ఘకాలంగా సెలవులో ఉన్న ఉద్యోగులు చనిపోయిన వారి స్థానాల్లో నూతన ఉద్యోగులను నియమించాలని కోరారు పటాన్చెరు డివిజన్ పరిధిలో నిర్మిస్తున్న ఆడిటోరియం కమ్యూనిటీ హాల్స్ వార్డ్ ఆఫీస్ నిర్మాణ పనులు చాలా రోజులుగా నిలిచిపోయాయని వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు ఆడిటోరియం కమ్యూనిటీ హాల్స్ నిర్మాణ పూర్తయితే ప్రభుత్వ ప్రైవేటు కార్యక్రమాలకు ఆధునిక వసతులతో కూడిన భవనం అందుబాటులోకి వస్తుందని తెలిపారు పారిశుద్ధ్య విభాగంలో వాహనాల కొరత మూలంగా చెత్త సేకరణ ఇబ్బందిగా మారుతోందని వెంటనే నూతన వాహనాలతో పాటు మినీ టిప్పర్లు నిచ్చెనలతో కూడిన వాహనాలను కేటాయించాలని కోరారు ఇందుకు సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ హేమంత్ అతి త్వరలో సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ సురేష్ ఎస్ ఈ శంకర్ నాయక్ డి ఈ నరేందర్ దేవేందర్ ఏఈ శివ తదితరులు పాల్గొన్నారు



# ప్రతీ ఒక్కరు సైకిల్ తొక్కాలి

సమయజ్యోతి ప్రతినిధి హన్మకొండ



బరువు తగ్గాలనుకునేవారికి సైక్లింగ్ ఒక మంచి మార్గం అని హన్మకొండ జిల్లా గోపాలపూర్ అరుణోదయా కాలనీ అధ్యక్షులు డా బొట్ల ఆంజనేయులు అన్నారు ప్రపంచ సైకిల్ దినం సందర్భంగా కాలనీ లో సైకిల్ తొక్కుతూ మాట్లాడుతూ సైకిలింగ్ జీవక్రియ రేటును మెరుగుపరుస్తుందని కండరాలను పెంచుతుందని శరీరంలో కొవ్వును కరిగిస్తుంది. బరువు తగ్గాలనుకుంటే.. మీ రొటీన్‌లో సైక్లింగ్‌ను కచ్చితంగా చేర్చుకోవాలని అన్నారు వ్యాయామం ద్వారా వారానికి కనీసం 2,000 కేలరీలు బర్న్ చేయాలని పరిశోధనలు సూచిస్తున్నాయని స్థిరమైన సైక్లింగ్ గంటకు సుమారు 300 కేలరీలు బర్న్ చేస్తుంది. సైక్లింగ్ బరువును కంట్రోల్‌లో ఉంచుతుందని బ్రిటీష్ పరిశోధన ప్రకారం, ప్రతిరోజూ అరగంట సైకిల్ తొక్కితే.. ఒక ఏడాదిలో దాదాపు ఐదు కిలోల కొవ్వును కరిగిస్తుందని ప్రతీ ఒక్కరు సైకిల్ కొనుగోలు చేసి కాలుష్యాన్ని తగ్గించాలని కోరారు కార్యక్రమం లో గోపాల్ పూర్ రెడ్డి సంఘం అధ్య క్షులు చందుపట్ల రాజా రెడ్డి ముది రెడ్డి అశోక్ రెడ్డి పోరిక రాజారాం నాయక్ ఉప్పుల తిరుపతి రెడ్డి కామిడి సతీష్ రెడ్డి గూడూరి వీరా రెడ్డి పాల్గొన్నారు

# అమ్మవారి విగ్రహా ప్రతిష్ఠ.. కేకే మహేందర్ రెడ్డి పూజలు

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లారాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం సముద్ర లింగాపూర్ గ్రామంలో నూతన పోచమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్టా ఉత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చర్జి కేకే మహేందర్ రెడ్డి క్షేత్రస్థాయిలో అమ్మవారి దేవతా విగ్రహాన్ని సందర్శించి పూజలు జరిపారు. ఆయనతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పరిశోధన ఫలితాల స్ఫూర్తితో.. రైతులు అధిక దిగుబడులను సాధించాలి:కోటపాటి

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆర్మూర్ టౌన్

పరిశోధన ఫలితాల స్ఫూర్తితో.. రైతులు అధిక దిగుబడులను సాధించాలని కోటపాటి నరసింహారాయుడు పేర్కొన్నారు. ఆయన మంగళవారము జక్రాన్ పల్లి రైతు వేదికలో నాణ్యమైన విత్తనం - రైతన్నకు నేస్తం కార్యక్రమంలో రైతులకు ఆర్డిఆర్-1200 రకము వరి విత్తనాలు, పెసలు విత్తనాలు పంపిణీ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి గ్రామంలో ఐదుగురి ఆదర్శ రైతులకు 10 కిలోల వంతున విత్తనాలను అందజేస్తున్నట్లుగా, సాగు క్షేత్రంలో సుమారు 35 క్వింటాళ్ల నాణమైన దాన్యం దిగుబడి అవుతుందని అన్నారు. జిల్లాలోని రుద్రూర్ పరిశోధన కేంద్రం, రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయాలను సందర్శించి కొత్త కొత్త పరిశోధన ఫలితాలను తెలుసుకొని తమ వ్యవసాయ క్షేత్రాలలో పండించి, అధిక దిగుబడిని సాధించాలని రైతులకు కోరారు. కార్యక్రమంలోరుద్రూర్ వ్యవసాయ విజ్ఞాన కేంద్రం అధిపతి డా.అంజయ్య, మండల వ్యవసాయ అధికారిణి దేవకి, వ్యవసాయ శాస్త్రవేత్త రాకేష్, అర్గుల్ సొసైటీ అధ్యక్షులు గంగారెడ్డి, ఏఈఓలు ప్రసంగించి సూచనలు చేశారు.



సమయజ్యోతి
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# వృధానీటి వినియోగం చేపట్టాల్సిందే !

అభివృద్ధి అంటే ఆర్థికాభివృద్ధి మాత్రమే అని ప్రభుత్వాలు భావిస్తున్నాయి. ఁరాష్ట్ర సమగ్ర అభివృద్ధికి జలవనరులు దోహదపడతాయి. వృధాగా పోతున్న నీటిని వాడుకోవాల్సిందే. బీళ్లకుమళ్లించాల్సిందే. అందుకు నదుల అనుసంధానం ముఖ్యం. ఎక్కడో ఒకచోట దీనికి అడుగు పడాలి. గోదావరి నదీ జలాలతో తెలుగు రాష్ట్రాలను సమగ్రంగా అభివృద్ధి చేయవచ్చు. అయితే ఇప్పటి వరకు కట్టిన ప్రాజెక్టులు ఏవీ గోదావరి జలాల వినియోగంలో పెద్దగా ఉపయోగపడడం లేదు. కాళేశ్వరం కేవలం ఎత్తిపోతలుకావడంతో దానివల్ల నీటిని నిల్వ చేయలేము. కేవలం పోలవరం మాత్రమే నీటిని నిల్వ చేయగలదు. విభజన చట్టంలో జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో గత ప్రభుత్వం హడావిడి చేసింది. రూ.33 వేల కోట్లతో చేయవలసిన పునరావాస పనులకు ప్రాధాన్యత ఇవ్వలేదు. నూతన ప్రభుత్వం వాస్తవాలను ప్రజలకు వివరించి, పునరావాసంతో సహా ప్రాజెక్టును పూర్తి చేయాలి. గోదావరి నదీ జలాలను కృష్ణానదికి తరలింపుపై నిపుణులతో, అఖిలపక్షాలతో చర్చించిన తరువాత నిర్ణయాలు చేయాలి. బనకచర్లపై అనుమానాలు తొలగించాలి. కేంద్రానికి నివేదిక సమర్పించిన ఎపి ప్రభుత్వం తెలంగాణతో కూడా చర్చించి అనుమానాలు నివృత్తిచేసుకోవాలి. నీటిని ఉపయోగించడం వల్ల కలిగే ప్రయోజనాలు చర్చించాలి. ఇకపోతే ఉత్తరాంధ్రాలో వంశధార, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టుల ను పూర్తి చేయాలి. ప్రకాశం జిల్లాకు ప్రాణప్రదమైన వెలిగొండ ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి. కానీ ఆ దిశగా కార్యాచరణ సాగలేదు. 1956లో ఏర్పడిన ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధిని హైదరాబాద్ చుట్టూ కేంద్రీకృతం చేశారు. ప్రభుత్వరంగంలో భారీ పరిశ్రమలు, ఫార్మాస్యూటికల్ కంపెనీలు, ఐ.టి పరిశ్రమలు, కేంద్ర కార్యాలయాలన్నీ హైదరాబాదు లోనే అభివృద్ధి చేశారు. రాష్ట్ర విభజన తరువాత చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రాజధాని అమరావతి పేరుతో కేంద్రీకరణకు పూనుకున్నది. రాజధాని నిర్మాణానికి 33 వేల ఎకరాల భూసమీకరణ, నవ నగరాల నిర్మాణ ఆలోచనలు, సింగ్‌పూర్ కంపెనీలతో స్టార్టప్ ఒప్పందం, స్విస్ ఛాలెంజ్ పద్ధతి, ప్రైవేటు సంస్థలకు భూముల కేటాయింపు మొదలైన చర్యలన్నీ చేపట్టింది. ఉత్తరాంధ్రలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, రాయలసీమలో కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాలను వెనుకబడిన జిల్లాలుగా ప్రకటించి, ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని విభజన చట్టంపేర్కొన్నది. ఇతర జిల్లాలలో కూడా అనేక ప్రాంతాలు వెనుకబడి వున్నాయి. ప్రకాశం, గుంటూరు జిల్లాలో పల్నాడు ప్రాంతం, తూర్పు గోదావరి జిల్లాలో ఏజెన్సీ ప్రాంతం, పశ్చిమ గోదావరి జిల్లాలో గిరిజన ప్రాంతం, కృష్ణా జిల్లాలో ఎ. కొండూరు, గంపల గూడెం వంటి ప్రాంతాలు వెనుకబడి వున్నాయి. విభజన చట్టంలో చెప్పిన విధంగా కడప ఉక్కు కర్మాగారం, దుగ్గరాజపట్నం/ రామాయపట్నం ఓడరేవు ప్రభుత్వ రంగంలో నిర్మాణం జరగాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలు నెలకొల్పాలి. నీటి వనరుల ఆధారంగా వ్యవసాయం, వెనుకబాటు తనం ఆధారంగా పరిశ్రమలు స్థాపించి నప్పుడే సమగ్ర అభివృద్ధి జరుగుతుంది. అందుకు చంద్రబాబు ప్రభుత్వం కంకణం కట్టుకోవాలి. ఇకపోతే కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత మళ్లీ రాజధాని అమరావతికి ప్రాణప్రతిష్ట జరగడంతో పాటు..టెండర్లు ఖరారు కావడంతో పనులు వేగంగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం నడుం బిగించింది. రాజధాని అన్నది రాష్ట్రానికి, దేశానికి వెన్నముక లాంటిది. అదే లేకుంటే ఏం జరిగిందో గత ఐదేళ్ల జగన్ పాలనలో చూశాం. రాజధాని నిర్మిణం పూర్తయివుంటే ఆర్థిక లావాదేవీలు సాగుతాయి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగు తాయి. ఇవేవీ పట్టని జగన్ ఐదేళ్ల పాటు రాజధాని పేరుతో డ్రామాలు ఆడారు. రాష్ట్ర విభజన జరిగి దశాబ్దం దాటింది.రెండు రాష్ట్రాల్లో పనితీరులో భేదం స్పష్టంగా కనిపిస్తోంది. ఉమ్మడి రాజధానికి కాలం చెల్లడంతో ఎపికి అమరావతిని చంద్రబాబు ప్రతిపాదించారు.ఆయన ఏది చూసినా ముందుచూపుతో చేస్తారు. భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా చేస్తారు. అందుకు హైదరాబాద్‌లో ఐటి విస్తరణకు వేసిన పునాది చూడవచ్చు. ఇవాళ హైదరాబాద్ ఇంతగా అభివృద్ధిలో దూసుకుపోవడానికి చంద్రబాబు వేసిన తొలి అడుగే అని చెప్పక తప్పదు. ఐదేళ్ల జగన్ పాలనలో రాజధాని లేని రాష్ట్రంగా మిగిలిపోయింది. ఉమ్మడి ఎపితో పోలిస్తే తెలంగాణలో కొన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కళ్లకు కట్టాయి. ఉమ్మడి హైదరాబాద్‌లో పదేళ్లు ఉండే వీలున్నా..అమరావతి కోసం ఆనాటి సిఎం చంద్రబాబు మకాం మార్చారు. అమరావతి కోసం నానా కష్టాలు పడ్డారు. అద్భుత నగరంగా.. హైదరాబాద్‌ను తలదన్నేలా నిర్మించాలన్న సంకల్పాన్ని ప్రకటించారు. కానీ ఆయన కలలు కల్లలు అయ్యాయి. అధికారం కోల్పోవడంతో అమరావతని కాలదన్నారు. హైదరాబాద్ లో జరిగిన అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని మరో విశ్వనగరం నిర్మించాలన్న చంద్రబాబు కలలు సాకారం కాలేదు. ఇప్పుడు తిరిగి కూటమి అధికారంలోకి రావడంతో రానున్నమూడేళ్ల కాలంలో అమరావతి పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం అయ్యాయి. అమరావతితో పాటు, పోలవరం పూర్తి చేస్తే ఎపికి మహర్దశ పట్టనుంది. ఇదే సందర్భంలో గత జగన్ ప్రభుత్వంలో కాకుండా..అభివృద్ధి పేరుతో డబ్బుల పందేరానికి ఇక చెల్లుచీటి పలకాలి. లేకుంటే ఖజానా గుల్ల కాగలదు. ఎపిలో దశాబ్ద కాలంగా రాజధాని లేకుండా నెట్టుకు వచ్చారు.. రాజధాని ఏదంటే చెప్పలేని దైన్యంలో ప్రజలు ఉన్నారు. అమరావతి ఆగిపోయింది. పోలవరం నిలిచి పోయింది. భోగాపురం వరుసగా శంకుస్థాపనలకే పరిమితం అయ్యింది. ఈ క్రమంలో మళ్లీ అన్నీ పనులు వేగంగా పుంజుకుంటున్నాయి. రానున్న ఐదేళ్లలో ఎపి రూపురేఖలు మారుతాయనడంల సందేహం లేదు. మచిలీపట్టణం తదితర పోర్టులకు కూడా ఇప్పుడే అడుగులు పడ్డాయి. పదేళ్లలో ఎక్కడా గుర్తించదగ్గ అభివృద్ధి కానరాలేదు. ఓ రకంగా తెలంగాణతో పోలిస్తే అన్నింటా వెనకబాటే కనిపిస్తోందన్న విమర్శలు వెల్లువెత్తాయి. అందుకే ప్రజలు తిరిగి తెలుగుదేశం కూటమికి అధికారం కట్టబెట్టారు. తెలంగాణలో 24 గంటల కరెంట్ అందుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సిఎం రేవంత్ కూడా అభివృద్ధిపై స్పష్టమైన విజన్‌తో ముందుకు సాగుతున్నారు. గతంలో టిడిపి అధికారంలో ఉండగా చేపట్టిన అమరావతిలో అసలు నిర్మాణాలు జరగలేదని, డబ్బు వృధా చేశారని అన్న వాదనలను తరవాత వచ్చిన జగన్ ప్రభుత్వం ముమ్మరం చేసింది. అలాగే విశాఖకు రాజధాని తరలింపు ప్రక్రియను ముమ్మరం చేసింది. మూడు రాజధానులంటూ కనీసం ఒక్క రాజధానిని కూడా ప్రకటించలేక పోయారు. దీనికితోడు రైతులు ఆందోళనలు కొనసాగుతున్నా పట్టించుకోలేదు. భూములిచ్చిన రైతులు మోసపోయారు. ఆ భూముల్లో పేదలకు పట్టాలు ఇవ్వడంతో ఇప్పుడు రైతులు పరిస్థితి కక్కలేక మింగలేక అన్న చందంగా మారింది. తమ భూములను తమకిమ్మని అడిగే ధైర్యం కూడా లేకుండా పోయింది. నవ్యాంధ్ర మొదటి ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఎన్నికైన తర్వాత రాజధాని అమరావతి నిర్మాణం కోసం రైతుల నుండి వేలఎకరాలు సమీకరించారు. నిర్మాణాలు చేపట్టినా, పూర్తి చేయడంలో తీవ్ర అలసత్వం చూపించారు. దీంతో ఎక్కడి వక్కడే ఆగిపోయాయి. ఈలోపు జగన్ ముఖ్యమంత్రి అయ్యారు. అమరావతిని పక్కన పడేశారు. కేవలం డైరెక్ట్ మనీ ట్రాన్స్‌ఫర్ అన్నదే అబివృద్ధి అన్నచందంగా సాగింది.

## పల్లె,పట్టణం తేడా లేకుండా జోరుగా

# నాటు కోళ్ల విక్రయాలు.

సమయజ్యోతి ప్రత్యేకం తెలుగు దినపత్రిక

" కొక్కొరొకొ ఈ పిలుపు అందరికి తెలిసిందే.ఉదయం అలారం కి ముందే కోడి కూత తో లేచి మన నిత్య జీవిత కార్యక్రమాలు ప్రారంభ మవుతాయి.పాత కాలపు సినిమాలలో నాటు కోడి గురించి వివరించిన సంధర్భములు వున్నాయి.పాటలూ కూడా వున్నాయి. నాటుకోడి కూర అన్న ,వాని గుడ్లు అన్నా ఇష్ట పడని వారు ఉండరు.అందరికి అందుబాటులో అన్ని సమయాల్లో చవకగ దొరికేది బాయిలర్ కోడి చికెన్.కాని నేడు ప్రతి చికెన్ సెంటర్లలో దర్శన మిస్తూ వున్నాయి నాటు కోళ్ళు. ధర కాస్త ఎక్కవ అయిన లొట్టలు వేసుకుని తినే ఆహారం నాటు కోడి.పెళ్లిళ్ల లో కూడా ఇటీవల నాటుకోడి పులుసు,వేపుడు ప్రత్యేక వంటకం గా నిలుస్తుంది.నాటు కోడి గుడ్లు చిన్నగా వున్న రుచి మాత్రం చెప్పలేనిధి.పల్లెలు, పట్టణాల్లో కూడా నాటుకోడి అంటే ఇష్టపడే వారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతోంది. ఆదివారాలు, పండుగలు, సెలవుదినాలు, బర్త్‌డేలు, ఇయర్ ఎండింగ్ పార్టీలు ఏవైనా సరే అందరికీ ఇప్పుడు ముందుగా నాటుకోడే గుర్తుకు వస్తోంది. నాటు కోడి పులుసు కోసం జనాలు లొట్టలు వేస్తున్నారు. డిమాండ్‌కు తగ్గట్టుగా మార్కెట్‌లోనూ నాటుకోళ్ల సరఫరా పెరుగుతోంది. గ్రామీణ ప్రాంతాల నుంచి చాలా మంది పట్టణాలకు తీసుకొచ్చి అమ్ముతున్నారు. కొన్ని చోట్ల హైవేలపై ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ఫోన్ చేస్తే చాలు ఆర్డర్ తీసుకుని తెచ్చి ఇస్తున్నారు. కాస్త ధర ఎక్కువైనా సరే నాటుకోళ్లను తినేందుకు జనాలు ఇష్టపడుతున్నారు. దీంతో నాటు కోళ్ల పెంపకంపై యువత, రైతులు ఆసక్తి చూపిస్తున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలు,మండలాలు,గ్రామాలలో రోడ్ల వెంబడి నాటు కోళ్ల విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేసి జోరుగా అమ్మకాలు జరుపుతున్నారు. కోళ్ల ఫారాల వద్దనే.. కాంటాలు ఏర్పాటు చేసి తూకం వేసి వీలైతే అక్కడే వండుకునేందుకు సిద్ధంగా చికెన్ కొట్టి ఇస్తున్నారు. నాటు కోడి కిలోకు రూ. 350 నుంచి రూ. 500 వరకు విక్రయిస్తున్నారు. కొన్ని బ్రాండ్‌ల పేరుతో ఖడక్నాథ్ కోడి నల్లగా వుండి మంచి పోషక విలువలు గలిగి వుండడం వల్ల 600 నుండి ఏకంగా రూ. 700కిలో వరకు విక్రయిస్తున్నారు. ప్రత్యేక పార్టీలు, విందులకు అక్కడే వండి మరి డెలివరీ చేస్తూ మరికొందరు ఉపాధి పొందుతున్నారు. నాటుకోడి పులుసు, బొంగు చికెన్, కుండ చికెన్, కల్లు చికెన్ పేరుతో రకరకాల వంటకాలను రుచి చూపిస్తూ నాటు కోళ్లను జోరుగా




విక్రయిస్తున్నారు.కొన్ని హొటల్లో ప్రత్యేకంగా నాటు కోడి పులుసు,ఫ్రై ని అందిస్తూ వున్నారు.ఆదివారం వచ్చిందంటే చాలు పట్టణాలు,నగరాలు,పల్లెల్లో వీని కొనుగోలు కోసం మాంసం ప్రియులు బారులు తీరుతు వున్నారు.కరొన నేపథ్యం లో శరీరం లో రోగ నిరోధక శక్తి ఎక్కువగా పెంచడానికి కోడి మాంసం తినడం వల్ల పోషకాలు విరివిగా అందుతాయని ప్రచారం జరగడం తో పల్లె,పట్టణంఅనే తేడా లేకుండా ఖర్చు కి వెనకాడ కుండా వీనిని యిష్టం గా ఆరగిస్థూవున్నారు.ఉన్నత చదువులు చదివినా వారే వీనిని పెంచుతూ ఉపాధి పొందుతూ వున్నారు.కరోనా వైరస్ విజృంభన త్వరాత నాటు కోళ్ల విక్రయిలు మరింత జోరందుకున్నాయి. నాటు కోడి తింటే కరోనా వైరస్ దరిచేరదనే నమ్మకం వైరస్‌కంటే వేగంగా వ్యాప్తి చెందింది. లాక్‌డౌన్‌లో అనేక మంది యువత ఉపాధి కోల్పోయి హైదరాబాద్ వంటి పట్టణాలనుంచి ఊళ్లకు తిరిగి వచ్చే శారు. ఈ క్రమంలో వారు ఉపాధి మార్గంగానూ నాటు కోళ్ల పెంపకాన్ని ఎంచుకుని మంచిలాభాలు గడిస్తున్నారు. అన్ని ప్రాంతాల లోబ్రాంచీలు ఏర్పాటు చేసి విక్రయిస్తున్నారు. వాటిని తీసుకొచ్చి వ్యవసాయ బావుల వద్ద షెడ్డులు ఏర్పాటు చేసి కోడి పిల్లలను పెంచుతున్నారు. ఒక్కో కోడి పిల్ల ధర సుమారుగా రూ. 30 నుంచి రూ. 45 మధ్య ఉంటుంది. సీడ్ ను బట్టి ధరలో మార్పు ఉంటుంది. ఒకకోడి పిల్లలు సుమారు మూడు నెలల వరకు 2 నుంచి 3కిలోల బరువు వస్తుంది . కోడి మార్కెట్‌లో విక్రయించే వరకు తగిన జాగ్రత్తలు పాటించాలి. కోడి బరువు పెరిగే కొద్ది దానా ఎక్కువ వేయాల్సి ఉంటుంది. ఎక్కువగా మొక్కజొన్న దానాను రైతులు వినియోగిస్తున్నారు.నాటు కోడి పరిశ్రమ ని అభివృద్ధి చెయడానికి మన వంతుగా కృషి చేయాలి.నాటు కోడి ని ఆహారం గా తప్పక తీసు కోవాలి.ప్రతి గ్రామములో యువత,మహిళలు,రైతులు వీనిని పెంచడానికి ముందుకు రావాలి.వీని ప్రయోజనాలు అందరికి తెలియ జెప్పి ఆదాయాన్ని పొంధుధాం.

కామిడి సతీష్ రెడ్డి,జడలపేట,
జయశ%శీ%కర్ భూపాలపల్లి
జిల్లా.9848445134.
తెలంగాణ సామాజిక రచయితల సంఘం

## సైదాపూర్-కడేచూరు పరిశ్రమల పై తక్షణమే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

### బిఆర్ఎస్ మండల యువ నాయకుడు శివరాజ్ పాటిల్

**సమయజ్యోతి న్యూస్ కృష్ణ....**
**నారాయణపేట జిల్లా**

యాదగిరి జిల్లా, కడేచూరు- బాడియాల్ పరిశ్రమల కాలుష్యంపై గుర్మిత్కల్ ఎమ్మెల్యే మరియు మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తక్షణమే ఇక్కడ నెలకొన్న పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని మండల బిఆర్ఎస్ యువ నాయకులు శివరాజ్ పాటిల్ కోరారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కడేచూరు-బాడిహాళ్ పరిశ్రమల ప్రాంతంలోని రసాయనిక కర్మాగారాలు విడుదల చేస్తున్న విషపూరిత వ్యర్థాలు సమీపంలోని చిన్న వాగుల్లో కలుస్తున్నాయి. వర్షాకాలంలో ఈ నీరు పొలాల మీదుగా ప్రవహించి, విశాలమైన ప్రాంతంలో పర్యావరణాన్ని కలుషితం చేస్తోంది. అంతేకాకుండా కాలుష్య ప్రభావాలుజలచరాల మరణం: కాలుష్యంతో కూడిన నీటి కారణంగా చేపలు భారీగా మృతిచెందుతున్నాయి.మరియు మానవ ఆరోగ్య నష్టం స్థానిక ప్రజలు శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారు. అదేవిధంగా సారవంతమైన భూములు కలుషితంగా మారి వ్యవసాయ భూముల విలువ గణనీయంగా తగ్గిపోతోంది. భవిష్యత్తులో ఈ ప్రదేశం నివాసయోగ్యంగ ఉండబోతుంది అని అన్నారు.తెలంగాణ సరిహద్దు అయిన కడేచూరులోని కాలుష్యం కలిగిన నీరు మక్తల్ తాలూకాలోని కృష్ణ మండలంలోని గ్రామాలకు చేరుతోంది. తద్వారా అది భీమా నదిలో కలుస్తోంది.ఇప్పుడే చర్యలు తీసుకోకపోతే, మరో ఐదేళ్లలోత్రాగునీరు పూర్తిగా కలుషితమవుతుంది.వ్యవసాయానికి ఉపయోగించే నీరు మలినమవుతుంది.భూములు అభివృద్ధికి అనర్హంగా మారతాయి.భూముల విలువ పడిపోతుంది.ప్రజలు శ్వాస, చర్మ సంబంధిత మరియు దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు గురవుతారు.కాబట్టి ఈ రసాయనక పరిశ్రమలను తక్షణమే మూసివేయాలి. పరిశ్రమలకు ఇచ్చిన పర్యావరణ అనుమతులను రద్దు చేయాలి.తక్షణ కాలుష్య నియంత్రణ చర్యలు చేపట్టాలి
కృష్ణ మండలంలోని అన్ని గ్రామాల అఖిలపక్ష నాయకులు, విద్యార్థి సంఘాలు, రైతు సంఘాలు, కుల సంఘాలు ఈ ఉద్యమానికి పూర్తి మద్దతు ఇస్తున్నామని వారు అన్నారు.ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.ఈ సమస్యపై ప్రస్తుత మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి స్పందించి, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారితో చర్చించి తక్షణ పరిష్కారం తీసుకోవాలని అఖిలపక్ష నాయకులు కోరుతున్నాము అని అన్నారు.



# తెలంగాణ నేతన్నకు భరోసా పథకం

## రూ. 48.00 కోట్లు కేటాయింపు-మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి

**హైదరాబాద్,జూన్ 3(సమయజ్యోతి):**

నేత కార్మికుల సంక్షేమానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందులోభాగంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన తెలంగాణ చేనేత అభయహస్తంలో భాగంగా తెలంగాణ నేతన్నకు భరోసా పథకానికి సంబంధించిన మార్గదర్శకాలను జారీ చేయడం జరిగిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఇందుకోసం బడ్జెట్ రూ. 48.00 కోట్లు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. ఈ పథకం ద్వారా జియో ట్యాగ్ చేయబడిన మగ్గాలపై పనిచేస్తున్న కార్మికులకు మరియు అనుబంధ కార్మికులకు వేతన ప్రోత్సాహకం కింద గరిష్టంగా సంవత్సరానికి నేత కార్మికులకు రూ. 18,000 , అనుబంధ కార్మికులకు రూ. 6,000 అందించడం జరుగుతుందన్నారు. దీంతో దాదాపు 40,000 మంది చేనేత మరియు అనుబంధ కార్మికులు లబ్ది పొందుతారని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. అంతేకాకుండా చేనేత కార్మికులు తయారుచేసిన వస్త్రాలకు ప్రత్యేకంగా తయారుచేయబడిన యూనిక్ లోగోను జతచేయడం జరుగుతుందని, తద్వారా చేనేత ఉత్పత్తుల నాణ్యత ప్రమాణాలను మరియు నేత కార్మికుని వివరాలను వినియోగదారులు తెలుసుకోవచ్చు. దీంతో తెలంగాణ చేనేత ఉత్పత్తులకు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో డిమాండ్ పెరిగే అవకాశాలు ఏర్పడతాయని మంత్రిగారు తెలియజేశారు. ఈ పథకం నేత మరియు అనుబంధ కార్మికులందరికీ వర్తిస్తుంది. 18 సంవత్సరాలు నిండి జియో ట్యాగ్ చేయబడిన మరమగ్గాలపై పనిచేసే కార్మికులు మరియు ప్రీలూమ్, ప్రిపరేటరి పనులైన డైయింగ్, -టైయింగ్, డిజైనింగ్, వార్పింగ్, వైండింగ్, సైజింగ్ మొదలైన అనుబంధ పనులు చేసే కార్మికులు, చేనేత వృత్తి ద్వారా వారి వార్షిక ఆదాయంలో కనీసం 50 శాతం పొందుతున్నవారు అర్హులు. ఈ పథకం కింద జియో ట్యాగ్ చేయబడిన మగ్గాల ద్వారా వార్పులలో కనీసం 50 శాతం కంటే ఎక్కువ పూర్తి చేసిన నేత మరియు అనుబంధ కార్మికులకు నేరుగా లబ్ధిదారుని బ్యాంకు ఖాతాలోకి వేతన ప్రోత్సాహకం కింద సంవత్సరానికి రెండు విడతలుగా ఏప్రిల్ నుండి సెప్టెంబర్ మరియు అక్టోబర్ నుండి మార్చి నేత కార్మికునికి రూ. 9,000, అనుబంధ కార్మికునికి రూ. 3,000 జమ చేయడం జరుగుతుంది. అయితే మొదటి విడతలో 50 శాతం వార్పులు పూర్తి చేయని వారు, రెండో



విడతలో పూర్తి చేసినట్లతే మొత్తం ప్రోత్సాహకం సంవత్సరాంతంలో చేనేత మరియు అనుబంధ కార్మికులకు అందించబడుతుందని మంత్రి తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్ బ్యూరో**

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం జక్రాన్ పల్లెలో మంగళవారం పంచాయతీ కార్యదర్శి గంగాధర్, స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మార్కౌట్, భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు కాటిపల్లి నర్సారెడ్డి, సోప్పరీ వినోద్ వసంతరావు, బుస శ్రీధర్, నట్ట తిరుపతి, నాయకులు మాడవేరి శంకర్, సుధీర్, గన్న లక్ష్మణ్, బొంబాయి రాజు పాల్గొన్నారు.



# హత్య కేసును చేదించిన పోలీసులు నిందితుడికి రిమాండ్

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

గత నెల 26న ఐలాపూర్ రహదారిలో షాపూర్ గ్రామానికి చెందిన సాదా సుమలత( 42) హత్య కేసును ఆర్మూర్ రూరల్ సీఐ కే శ్రీధర్ రెడ్డి నేతృత్వంలో నందిపేట ఎస్సై ఎం.చిరంజీవి, హెడ్ కానిస్టేబుల్ నరేందర్ కలిసి చేదించారు. పోలీసులు చాకచక్యంగా దర్యాప్తు జరిపి, నిందితుడు ఆలూరు గ్రామానికి చెందినగొల్ల పెద్ద గంగాధర్ (46) పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. గంగాధర్, సుమలత మధ్య గొడవ జరగగా చివరికి హత్యోదంతానికి దారి చేసిందని పోలీసులు వివరించారు. సుదర్శన్, కానిస్టేబుల్స్ అనిల్, అంబర్ సింగ్, పిఎస్ సిబ్బందిని ఆర్మూర్ ఏసిపి వెంకటేశ్వర్ రెడ్డి అభినందించారు.



# పారిశుధ్య నిర్వహణను విజయవంతం చేయాలి

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆర్మూర్ టౌన్**

ఆర్మూర్ మున్సిపల్ పరిధి యోగేశ్వర కాలనీలో మంగళవారము మున్సిపల్ కమిషనర్ రాజు ఆధ్వర్యంలో 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక, పారిశుధ్య కార్యక్రమం, వ్యర్థ పదార్థాల నిర్వహణపై వార్డు ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యమయి విజయవంతం చేయాలని, పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత కూడా పాటించాలని కాంగ్రెస్ నాయకులు గుపాల భుపేందర్ పేర్కొన్నారు.
కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్, పర్యావరణ ఇంజనీర్ పూర్ణమౌళి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# రైతులకు విత్తనాలు పంపిణీ చేసిన బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోడ్డు గంగా రెడ్డి

**సమయజ్యోతి న్యూస్ జూన్ 3 బజార్ హత్నూర్ బోథ్**

బోథ్ మండల కేంద్రము లోని మార్కెట్ కమిటీ కార్యలయం లో రైతులకు కంది విత్తనాలను పంపిణీ కార్య క్రమం ఏర్పాటు చేసి బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగా రెడ్డి పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతు ఈ ప్రజ ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని ఉదేశ్యం తో రైతులకు మేలు రకం విత్తనాలను పంపిణీ చేసే కార్య క్రమం ఏర్పాటు చేయడం జరిగింది అని పేర్కొన్నారు ఈ కార్య క్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గొర్ల రాజు యాదవ్ నాయకులు రైతులు పాల్గొన్నారు



# భూభారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారానికి కృషి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు. మంగళవారం ఆయన ఇల్లంతకుంట మండలంలో ముస్కానీపేట్ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో రెవెన్యూ భూ సదస్సులో మాట్లాడుతూ ప్రజలకు రైతులకు అవగాహన కలిగించారు. భూ హక్కుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం వినియోగించుకొని జూన్ 3 నుంచి జూన్ 20 వరకు ప్రతి మండలంలో నిర్వహించే రెవెన్యూ సదస్సుల్లో ప్రజల భూ సమస్యలపై దరఖాస్తుల స్వీకరణ జరుగుతుందని అన్నారు. భూమికి భూదార్ నెంబర్ వివరాలతో అందుతుందని అన్నారు. రాష్ట్రంలో ఇక నుంచి భూముల క్రయ విక్రయాలకు తప్పనిసరిగా మ్యాప్ జత చేయాలని, దీని కోసం తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా 7 వేల లైసెన్సెడ్ ప్రైవేటు సర్వేయర్లకు శిక్షణా ప్రారంభించామని తెలిపారు.సాదా బైనమా దరఖాస్తులకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రస్తుతం భూమి ఎవరి కబ్జాలో ఉంటే పంచనామా, విచారణ చేసి వారికి పట్టాలు అందించేందుకు చర్యలు చేపట్టి భూ సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. భూముల మ్యూటేషన్ సమయంలో కుటుంబ సభ్యులందరికీ తప్పనిసరిగా నోటీసులు జారీ చేయాలని, 30 రోజుల లోపు ఈ ప్రక్రియ పూర్తి చేసేలా చట్టంలో మార్పులు తీసుకొని వచ్చామని అన్నారు. భూ యాజమాన్య వివాదాలను గతంలో సివిల్ కోర్టులో మాత్రమే పరిష్కారం ఉండేదని, ప్రభుత్వం తహసిల్దార్ నుంచి సిసిఎల్ఏ వరకు రెవెన్యూ కోర్టులను మళ్లీ ప్రవేశ పెట్టిందని అన్నారు. కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డిఓ వెంకటేశ్వర్లు ఇల్లంతకుంట తహసిల్దార్ ఫారూఖ్ , సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారుల వేగవంతంగా నిర్మించుకోవాలి కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, ఎమ్మెల్యే కవ్వంపల్లి

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారుల వేగంగా నిర్మించుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ లబ్ధిదారులకు సూచించారు. మంగళవారం ఆయన ఇల్లంతకుంట మండలం లోని శ్రీమాతా అన్నపూర్ణేశ్వరి ఫంక్షన్ హాల్ లో రెండో విడత క్రింద 760 ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వులు మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి పంపిణీ చేశారు. ఇల్లంతకుంట మండలంలో మొదటి విడతలో 45 ఇండ్లు, రెండో విడత కింద 760 ఇండ్లను పూర్తి పారదర్శకంగా అర్హులను ఎంపిక చేసి నేడు ఉత్తర్వులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని అన్నారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయల, గోడలు నిర్మిస్తే 1లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తర్వాత 2 లక్షల రూపాయలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం అందించే సహాయం గురించి ఏ అధికారి లేదా దళారి నుంచి పైరవి వంటి చేయాల్సిన అవసరం లేదని, ఇంటి నిర్మాణం పురోగతి ప్రకారం పారదర్శకంగా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని, ఎవరికి ఒక రూపాయి ఇవ్వడానికి వీలు లేదని అన్నారు.
మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ.. పేదలకు ఇచ్చిన మాట ప్రకారం సొంత స్థలం ఉన్న నిరు పేదలను గుర్తించి ఇల్లంతకుంట మండలంలో 805 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయడం సంతోషంగా ఉందని అన్నారు. తల్లి పేరు మీద ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించి ఇంట్లో ఉన్న మహిళ లబ్ధిదారు పేరు మీద నేడు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు కూడా త్రాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరా, రోడ్లు వంటి మౌలిక సదుపాయాలను ప్రజా ప్రభుత్వం కల్పిస్తుందని, త్వరలోనే ఆ పనులు పూర్తి చేసి లబ్ధిదారులను ఎంపిక చేసి పారదర్శకంగా ఆ ఇండ్లను కూడా అందిస్తామని అన్నారు. ఆర్థికంగా రాష్ట్రం ఇబ్బందులు పడుతున్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన మాట మేరకు ఒక్కొక్క హామీ అమలు చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారానికి వచ్చాక అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.



గత పాలకులు ఎప్పుడైనా పంట నష్ట పరిహారం ఇచ్చిందో రైతులు గుర్తు చేసుకోవాలని, ప్రజా ప్రభుత్వం అకాల వర్షాలు వల్ల నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేలు అందించారని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వం ముందుగా భూమి ఉన్న నిరుపేదలకు పెట్టుబడి 5 లక్షల రూపాయలు అందించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని, రెండవ విడతలో భూమి లేని పేదలకు ఎంపిక చేసి ఇంటి పట్టాలు అందించి ఇండ్లు నిర్మిస్తామని అన్నారు. కార్యక్రమంలో పిడి హౌసింగ్ శంకర్, మండల ప్రత్యేక అధికారి డిసిఓ రామకృష్ణ, ఎంపీడీవో, తాసిల్దార్ అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మేము స్వతంత్రులం ఏ ప్రెస్ క్లబ్ లో లేము

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆర్మూర్ టౌన్**

ఆర్మూర్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ లోను తాము సభ్యత్వం తీసుకోలేదని సీనియర్ జర్నలిస్టులుసయ్యద్ జాఫర్ అలీ, చుక్కయ్య చిరంజీవి, మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ వేరే ప్రెస్ క్లబ్ లో చేరినట్లుగా జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు.





# రాజన్న కోడల సంరక్షణకు పకడ్బందీ చర్యలు కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలన

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన తిప్పాపూర్ లోని గోశాలలో అకాల వర్షాలు, అనారోగ్య కారణాలు, పరిమితికి మించి ఉండడంతో పలు కోడెలు మృతి చెందగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెంటనే స్పందించారు. వేములవాడ తిప్పాపూర్ గోశాలను ఆకస్మికంగా ఇప్పటికే పలుమార్లు తనిఖీ చేశారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి కోడెల సంరక్షణకు పకడ్బందీగా అన్ని చర్యలు కలెక్టర్ తీసుకుంటున్నారు. పక్కా ప్రణాళిక ప్రకారం అన్ని పనులు చేయిస్తున్నారు. గోశాల ఆవరణలో గుంతలు పడిన చోట, బురద, మిగతా స్థలాల్లో మొరం పోయించి, చదును చేయించారు. పారిశుధ్య పనులు చేయించి, పనులను స్వయంగా పరిశీలించి గోశాల ఆవరణను శుభ్రం చేయించారు. కోడెలకు మెరుగైన దాణా, పచ్చి గడ్డి అందించేలా ప్రణాళికలు సిద్ధం చేసి, త్వరగా అందేలా ఏర్పాట్లు చేశారు. 5 వెటర్నరీ వైద్యుల బృందం గోశాలలో ఉండి సేవలు అందిస్తున్నారు. పచ్చి గడ్డి సరఫరా కాంట్రాక్టర్ తో చర్చలు జరిపి రోజు సరఫరా చేసే ఒక ట్రాక్టర్ గడ్డికి బదులు, రోజు 10 టన్నుల (5 ట్రాక్టర్) గడ్డి వచ్చేలా ఏర్పాట్లు చేశారు.



# తిప్పాపూర్ లోని గోశాలలో కోడెల హెల్త్ బుల్లెట్ విడుదల

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

తిప్పాపూర్ లోనే గోశాలలో నిన్న (సోమవారం) క్రిటికల్ గా ఉన్న 6 పశువులు మంగళవారం మరణించాయని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అకాల వర్షాలు అనారోగ్య పరిస్థితుల కారణంగా తిప్పాపూర్ లోని గోశాలలో మొదటి రోజు 8 కోడెలు
రెండవ రోజు 5 కోడెలు , మూడవ రోజు 4 కోడెలు, సోమవారం మరో 3 పశువులు, మంగళవారం 6 పశువులు మరణించడం జరిగిందని, మొత్తం గోశాలలో ఇప్పటి వరకు 26 పశువులు చనిపోయినట్లు తెలిపారు. గోశాలలో ఉన్న 1300 పశువులలో నేడు మరో 4 పశువులు అనారోగ్యం పాలయ్యాయని, ప్రస్తుతం మొత్తం 14 పశువులు అనారోగ్యంతో బాధపడుతున్నాయని, వీటికి వెటర్నరీ డాక్టర్లు వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ నుంచి నిపుణుల వైద్య బృందం తిప్పాపూర్ లోని గోశాలను పరిశీలించి కోడెలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని, చిన్న వయసు గల పశువులు, పెద్ద వయసు గల పశువులు ఒకేచోట ఉండటం వల్ల మరణాలు సంభవిస్తున్నట్లు నిపుణులు తెలిపారని వెల్లడించారు. వేములవాడ రాజన్న ఆలయ భక్తులు దేవాలయానికి కోడెలు సమర్పించే సమయంలో తప్పనిసరిగా 1.1/2 సంవత్సరం కంటే ఎక్కువ వయసున్న కోడెలు మాత్రమే సమర్పించాలని ఆయన సూచించారు. కోడెల ఆరోగ్య సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.



# మేలు రకము వరి విత్తనాల పంపిణీ

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

ముస్తాబాద్ మండల కేంద్రం రైతు వేదికలో మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ రూపొందించిన, అధిక దిగుబడిని ఇచ్చే మేలురకము దొడ్డు వరి విత్తనాలను వ్యవసాయ శాఖ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్రెడ్డి, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ఏఎంసి చైర్మన్ తలారి రాణి నర్సింహులు, వైస్ చైర్మన్ వెల్ముల రామ్ రెడ్డి, పార్టీ శ్రేణులు కొండం రాజిరెడ్డి, గజ్జల రాజు చేతుల మీదుగా అందజేశారు. నాయకులు గుండెల్లి శ్రీనివాస్ గౌడ్, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.



# భూభారతి చట్టంతో భూ సమస్యల పరిష్కారం

## -జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**సమయజ్యోతి న్యూస్, నిర్మల్ బ్యూరో, జూన్ 03.**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భూభారతి చట్టం వల్ల ప్రజల భూ సమస్యలు త్వరగా పరిష్కారం పొందుతున్నాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. మంగళవారం లక్ష్మణచందా మండలం కనకాపూర్, నిర్మల్ గ్రామీణ మండలం అక్కపూర్‌లో నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సుల్లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల భూ సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం. ఇందుకోసమే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చారని తెలిపారు. ఇప్పటికే తొలి విడత సదస్సులు విజయవంతంగా ముగిశాయని, నేటి నుండి 20వ తేదీ వరకు రెండో విడత రెవెన్యూ సదస్సులు జరుగుతాయని వెల్లడించారు. సదస్సుల్లో పాల్గొన్న ప్రజల భూములకు సంబంధించిన సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ అధికారులు ప్రజల దరఖాస్తులను స్వీకరించి, వెంటనే రసీదులు ఇవ్వాలని ఆదేశించారు. సకాలంలో సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం అక్కపూర్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో హెల్ప్‌డెస్క్, రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించి, రైతుల భూసమస్యల దరఖాస్తులపై అధికారులకు పలు సూచనలు చేసారు. అనంతరం పాఠశాలలో తరగతిగదులు, ఇంకుడు గుంత, లైటింగ్ వంటి వసతులను కలెక్టర్ పరిశీలించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, పిచ్చి మొక్కలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, తహసీల్దార్లు సరిత, సంతోష్, ఎంపీడీవో గజానన్, గిర్దావర్ సంతోష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# తహశీల్దార్ ను సన్మానించిన మాజీ సర్పంచ్

**సమయజ్యోతి న్యూస్ జూన్ 3 బజార్ హత్నూర్ బోథ్**

సోనాల మండలానికి కొత్తగా బదిలీపై వచ్చిన తాసిల్దార్ ఇమ్రాన్ ఖాన్ ని సోనాల మాజీ సర్పంచ్ చెట్లపల్లి సదానందం ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ సోనాల గ్రామంలో ఉన్న భూమి సమస్యలను పట్టాదారు పాసుబుక్కుల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు దానికి ఎమ్మార్వో సానుకూలంగా స్పందించి అందరి సహకారంతో భూ సమస్యలను పరిష్కరిస్తారని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ జీవన్ కుమార్ మరియు రామాయి శంకర్ శ్రీధర్ రెడ్డి సంతోష్ కిష్టయ్య పాల్గొన్నారు



# భూ భారతి రెవెన్యూ గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

జిల్లా ఆదిలాబాద్ లోని నేరడిగొండ మండలం అరెపల్లి,ఇచ్చోడ మండలం ఆడేగాం (కే) లలో మంగళవారం రోజు భూ భారతి రెవెన్యు సదస్సులలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా,అదనపు కలెక్టర్ శ్యామలాదేవి తో కలసి దరఖాస్తులను పరిశీలించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన భూ భారతి రెవెన్యూ చట్టం - 2025,రెవెన్యూ గ్రామసభలు ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 3వ తేదీ నుండి జూన్ 20 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని రెవెన్యూ గ్రామాలలో సదస్సులు నిర్వహించి భూ సమస్యలు ఉన్న రైతుల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించడం కోసం ఈ సదస్సులను ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ గ్రామస్తులకు వివరించారు.రాష్ట్రవ్యాప్తంగా పైలెట్ ప్రాజెక్టులో భాగంగా జిల్లాలో భోరజ్ మండలంలో ఇప్పటికే రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని అన్నారు.ఈ సారి రెండు బృందాలుగా రెవెన్యూ సిబ్బందిని నియమించి ఉదయం 9 నుండి 4 వరకు రెవెన్యూసదస్సులు నిర్వహిస్తున్నామని,ఇప్పటికే స్థానిక తహసీల్దారులు పూర్తిస్థాయిలో సంబంధిత రెవెన్యూ గ్రామాలలో ప్రచారం నిర్వహించి టామ్ టామ్ ద్వారా ప్రజలకు సమాచారం అందించడం జరిగిందన్నారు.ప్రభుత్వం సూచించిన ప్రకారం రెవెన్యూ గ్రామ సభలను పక్కాగా నిర్వహించాలని దరఖాస్తుదారులకు ముందస్తు ఫారాలను ఇవ్వాలని వారి యొక్క దరఖాస్తులను పరిశీలించి స్వీకరించాలన్నారు.సదస్సులలో ప్రత్యేక హెల్ప్ డేస్కులను ఏర్పాటు చేయడం జరిగిందని వాటి ద్వారా దరఖాస్తు దారులకు తగు సూచనలు చేస్తూ దరఖాస్తులనుపూరించుటకు సహకరించాలన్నారు.జిల్లా వ్యాప్తంగా ప్రతీ రోజు వచ్చిన దరఖాస్తుల స్థితిగతులను పరిశీలించి ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు.ప్రజలకు అనువైన ప్రదేశాలు గ్రామపంచాయతీ,రైతు వేదికలు,తదితర ప్రదేశాలలో ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలతో




రెవెన్యూ సదస్సుల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు పక్కా ప్రణాళికతో సదస్సులు నిర్వహిస్తూ పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండేవిధంగా అన్ని చర్యలు చేపట్టాలని అన్నారు.ఈ సదస్సులో భూమికి సంబంధించిన సమస్యలను ఏమైన ఉంటే పరిష్కరించుకోవాలని,అధికారులు మీ గ్రామాలకు వచ్చి సమస్యలను పరిష్కరిస్తారని,గ్రామ ప్రజలు వెంటనే అక్కడికక్కడే తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చనని,అధికారులు గ్రామాల్లో ఉదయం 9.00 నుండి సాయంత్రం 4.00 గంటల వరకు మీ గ్రామాల్లోనే ఉంటారు గనుక ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ సదస్సులో నేరడిగొండ,ఇచ్చోడ మండలాల హసీల్దార్లు,కలిమ్,సత్యనారాయణ,పంచాయితి సెక్రటరి,ఆపరేటర్లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# బంగారిగూడలో నీటి ట్యాంకు నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే పాయల్ శంకర్

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

ఆదిలాబాద్ పట్టణంలో నీటి ఎద్దడి లేకుండా ఇప్పటికే 8 నీటి ట్యాంకులను అమృత్ పథకం కింద మంజూరు చేసుకోవడం జరిగిందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు.దాదాపు 5 ట్యాంకు నిర్మాణ పనులు వివిధ దశలో జరుగుతున్నాయని పేర్కొన్నారు.ఇందులో భాగంగా మంగళవారం బంగారి గూడలో ఆరు లక్షల నీటి సామర్థ్యంతో వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు భూమి పూజ చేసి ఎమ్మెల్యే పనులను ప్రారంభించారు.దీంతో బంగారి గూడలో నెలకొన్న నీటి సమస్య పరిష్కారం అవుతుందన్నారు.అదేవిధంగా పైప్ లైన్ నిర్మాణ పనుల సైతం పూర్తి చేస్తామన్నారు.అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టం చేపడతామన్నారు.కోట్ల నిధుల వ్యయంతో ఆదిలాబాద్ పట్టణాభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు.ఆదిలాబాద్ కు అమృత్ పథకం మంజూరు చేసిన ప్రధాని నరేంద్ర మోడీ కి సహకారం అందించిన రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.అధికారులు సైతం పనులు త్వరగా పనులు పూర్తి చేయాలని సూచించారు.కార్యక్రమంలో బిజెపి నాయకులు శ్రీనివాస్ యాదవ్,లోగిటి శ్రీనివాస్,కృష్ణ,అజయ్,జోగు రవి,మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# అర్హులకు ఇళ్లు ఇవ్వాలన్నదే సర్కార్ సంకల్పం

### లబ్ధిదారుల ఎంపికలో పైరవీలకు తావు లేదు

### 610 మందికి ఇళ్ల మంజూరు పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి

**మానకొండూర్ సమయజ్యోతి**

అర్హులైన పేదలకు ఇళ్లు మంజూరు చేయాలన్న సంకల్పంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు.

మానకొండూర్ మండల కేంద్రంలోని కేఎస్సార్ ఫంక్షన్ హాల్ లో వివిధ గ్రామాలకు చెందిన 610 మంది లబ్ధిదారులకు ఆయన ఇళ్ల మంజూరు పత్రాలు అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగానే లబ్ధిదారుల ఎంపిక జరిగిందని, ఈ విషయంలో ఎలాంటి పైరవీలకు తావు లేదని చెప్పారు. ఇళ్ల మంజూరు ప్రక్రియ ఏటేటా జరుగుతుందని, ఈ దఫా రాని వాళ్లు ఆందోళన చెందాల్సిన అవసరం



లేదని, అర్హులకు మరో దఫాలో తప్పకుండా న్యాయం జరుగుతుందన్నారు. పేదలకు గూడు కల్పించడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విమర్శించారు. పేదలపట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే పదేళ్ల పాలనలో ఒక్క ఇల్లు ఎందుకు కట్టించి ఇవ్వలేకపోయారని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్ పాలనలో చేయలేని పనిని కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపిస్తున్నదని ఆయన చెప్పారు. ఇది జీర్ణించుకోలేకనే బీఆర్ఎస్ నాయకులు ఇందిరమ్మ ఇళ్ల పథకంపై తప్పుడు ప్రచారం సాగిస్తూ నిరుపేదల్లో గందరగోళం సృష్టిస్తున్నారని ఆయన విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు



పత్రాలు పొందిన లబ్ధిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణాలకు పూనుకోవాలని, మూడు నెలల్లోగా నిర్మాణాలు చేపట్టని వారి ఇళ్లను రద్దు చేసి మిగితా వారికి ఇస్తామని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి వరలక్ష్మి, తహసిల్దార్ విజయ్ కుమార్, హౌసింగ్ ఏఈ దుర్గం మహేశ్, మానకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, దూలం దేవేంద్ర, కోండ్ర సురేశ్,కోండ్ర అశోక్, ఇర్ఫాన్, కొత్తకొండ శంకర్, మడుపు ప్రేమ్ కుమార్, వాల అంజిత్ రావు, గొల్లెన కొమురయ్య, సాయిరి దేవయ్య, సుధగోని తిరుపతి, బోళ్ల మురళీధర్, నరేశ్, మహమూద్, అజహర్, కవిత, వందన, లక్ష్మారెడ్డి, చిరంజీవి, ఎన్.బాపురావు, కనకం కుమార్, మహేందర్, మీస సత్యనారాయణ, ముక్కెర సతీష్, బుర్ర శ్రీధర్, సహదేవ్, అంజయ్య, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మారెడ్డి, రామగిరి సంతోష్, నాగిశెట్టి రాజయ్య, తోట శ్రీనివాస్, బాకారపు రమేశ్, జీడీ శ్యామ్, వరహాల చారి తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ బ్యూరో సమయజ్యోతి**

బక్రీద్ పండుగకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. ఈనెల 7న బక్రీద్ పండుగ నేపథ్యంలో జిల్లా సమన్వయ కమిటీ సమావేశం మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంతో కలిసి కలెక్టర్ పమేలా సత్పతి ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా పండుగ నిర్వహణ ఏర్పాట్లకు సంబంధించి ముస్లిం మత పెద్దలు పలు సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ బక్రీద్ పండగ నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఈద్గాల వద్ద అన్ని వసతులు కల్పించాలని, తాగునీరు ఏర్పాటు చేయాలని అన్నారు. నమాజ్ వేళల్లో విద్యుత్ అంతరాయం లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మసీదుల వద్ద పారిశుధ్య చర్యలు చేపట్టాలని, చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా వేస్టేజ్ కవర్లను పంపిణీ చేయాలన్నారు. ఇండ్లకు తాగునీటి సరఫరాలో ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. ప్రశాంత వాతావరణంలో పండగ నిర్వహించుకోవాలన్నారు.

సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ బక్రీద్ పండుగ సందర్భంగా పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూస్తామని తెలిపారు. పండగను సామరస్యంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పవన్ కుమార్, ముస్లిం మైనారిటీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# జాతీయ బీచ్ కబడ్డీ రెఫరీ గా ఎంపికైన - కొంపెల్లి వీరస్వామి

**సమయజ్యోతి గరిడేపల్లి మండల ప్రతినిధి జూన్ 3:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మచిలీపట్నం బీచ్ లో జూన్ 5 నుండి 8 వ తేదీవరకు జరగబోతున్న 12వ జాతీయ స్థాయి బీచ్ కబడ్డీ పోటీలకు గాను టెక్నికల్ ఆఫీసియల్ (అంపైర్) గా సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం రంగాపురం గ్రామానికి చెందిన కొంపెల్లి వీరస్వామి ఎన్నికైనట్టు తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని వీరేశం ముదిరాజ్ మరియు తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలపడం జరిగినది.ఈ జాతీయ స్థాయి పోటీలకు భారతదేశం నలుమూలల నుండి అన్ని రాష్ట్రాల క్రీడాకారులు పాల్గొంటారు గతంలో 49వ జూనియర్ జాతీయ స్థాయి కబడ్డీ పోటీలలో కూడా రెఫరీ గా, మరియు వివిధ రాష్ట్రస్థాయి కబడ్డీ రెఫరీ గా వ్యవహరించడం జరిగినది ప్రస్తుతం హైదరాబాద్ జాన్సన్ గ్రామర్ స్కూల్ సిబిఎస్సి నాచారం స్కూల్ లో కబడ్డీ కోచ్ గా ఉద్యోగం చేస్తున్నారు ఈ ఎన్నికపై స్కూల్ ప్రిన్సిపల్, యాజమాన్యం మరియు తెలంగాణ కబడ్డీ క్రీడాకారులు క్రీడాభిమానులు మరియు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# నటుడు కమలహాసన్‌పై హైకోర్టు ఆగ్రహం

మీరేమైనా చరిత్రకారులు అనుకుంటున్నారా?

ప్రజల మనోభావాలు దెబ్బతీసే హక్కు మీకెక్కడిది

క్షమాపణలు చెప్పలేని వారు.. చిత్రం ఆపొద్దని అగడమేంటి?

**బెంగళూరు,జూన్3(సమయజ్యోతి):**

క్షమాపణలు చెబితే సమస్య సమసిపోయే దానికి ఎందుకీ పట్టుదల అంటూ నటుడు కమలహాసన్‌పై కర్నాటక హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. క్షమాపణలు చెప్పనప్పుడు వ్యాఖ్యలు ఎందుకు చేయాలని కూడా ప్రశ్నించింది. ఇలాంటి వ్యాఖ్యలు చేయడానికి మీరేమైనా చరిత్రకారులా అని నిలదీసింది. 'థగ్ లైఫ్' విడుదలను నిషేధించాలని కోరుతూ కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కేఎఫ్‌సీసీ కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, మంగళవారం దీన్ని విచారించిన హైకోర్టు కమల్ హాసన్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎంత పెద్ద నటుడైనప్పటికీ ప్రజల మనోభావాలను దెబ్బతీసే హక్కు ఆయనకు లేదని హెచ్చరించింది. ఈ అంశంపై తీవ్రంగా స్పందించింది. అతడి వ్యాఖ్యలకు ఆధారాలను అడిగింది. 'ఒక్క క్షమాపణ చెబితే అన్నీ పరిష్కారమయ్యేవని' వ్యాఖ్యానించింది. మీరు కమల్‌హాసన్ కావచ్చు లేదా మరెవరైనా కావచ్చు. ప్రజల మనోభావాలను దెబ్బతీయలేరు. ఒక ప్రజాప్రతినిధిగా అలాంటి ప్రకటన చేయకూడదు. మీ కామెంట్స్ వల్ల అశాంతి ఏర్పడింది. కన్నడ ప్రజలు మిమ్మల్ని క్షమాపణలు మాత్రమే అడిగారు. మీరు ఏ ప్రాతిపదికన ఆ ప్రకటన చేశారు? మీరు ఏమైనా చరిత్రకారులా? లేక భాషావేత్తనా? ఎందుకు అలాంటి వ్యాఖ్యలు చేశారని కమల్‌హాసన్‌ను హైకోర్టు ప్రశ్నించింది. క్షమాపణ చెప్పే ఉద్దేశం లేకపోతే, కర్ణాటకలో సినిమా విడుదల ఎందుకని ప్రశ్నించింది. క్షమాపణ చెప్పని పక్షంలో కర్ణాటకలో సినిమాను ఎందుకు ప్రదర్శించాలనుకుంటున్నారు? వదిలేసేయండి. భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ హద్దులు దాటి, ప్రజల మనోభావాలను దెబ్బతీయకూడదు కదా. మీరు క్షమాపణ చెబితే ఏ సమస్యా ఉండదు. మీ సినిమాను ప్రదర్శించటం ద్వారా కర్ణాటక నుంచి కూడా మీరు రూ.కోట్లలో ఆదాయాన్ని పొందవచ్చని కోర్టు పేర్కొంది. కమల్‌హాసన్ ఉద్దేశ పూర్వకంగా ఆ వ్యాఖ్యలు చేయలేదని ఆయన తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకురాగా, 'పరిస్థితుల కారణంగా బాధితుడయ్యే వ్యక్తికీ, వాటిని సృష్టించే వ్యక్తికీ మధ్య చాలా తేడా ఉంది. ఇప్పటికే కమల్‌హాసన్ బాహాటంగా తన అభిప్రాయాన్ని ప్రకటించారు. దాన్ని మీరు ఇప్పుడు కప్పిపుచ్చలేరు. మిగిలింది క్షమాపణలు చెప్పడమే' అని కోర్టు వ్యాఖ్యానించగా, కమల్‌హాసన్ పరిస్థితిని చక్కబరిచేందుకే ప్రయత్నించినా, అది పక్కదారి పట్టిందని ఆయన తరఫు న్యాయవాది అన్నారు. దీనిపై న్యాయమూర్తి స్పందిస్తూ 'కావచ్చు. కానీ, కారణం ఎవరు? మీరే పరిస్థితి చేయిదాటిపోయేలా చేశారు. ఇప్పుడు మీ సినిమాను రక్షించాలని కోరుతున్నారని కోర్టు వ్యాఖ్యానించింది. ఇటీ–వల జరిగిన 'థగ్ లైఫ్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో తమిళం నుంచి కన్నడ పుట్టిందంటూ కమల్ హాసన్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారానికి కారణమయ్యాయి. దీంతో ఆయన వ్యాఖ్యలపై అధికార, విపక్ష పార్టీలతో పాటు– కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కూడా తీవ్రంగా స్పందించాయి. ఈ క్రమంలోనే 'థగ్‌లైఫ్'ని కర్ణాటకలో నిషేధించాలని కోరుతూ కేఫ్‌సీసీ హైకోర్టును ఆశ్రయించింది.



# రాగల రెండురోజులు తేలికపాటి వర్షాలు

హైదరాబాద్

వాతావరణ కేంద్రం వెల్లడి

**హైదరాబాద్,జూన్ 3(సమయజ్యోతి):**

తెలంగాణలో రాగల రెండురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం ఉందని.. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. బుధవారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కొనసాగే అవకాశాలున్నాయని చెప్పింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో జనగామ, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట, వికారాబాద్‌తో పాటు– పలు జిల్లాల్లో తేలికపాలి వర్షాలు కురిశాయి. అత్యధికంగా జనగామ జిల్లా వడ్లకొండలో 1.7 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.

# రామేశ్వరంనకు ప్రత్యేక రైలు

**హైదరాబాద్,జూన్ 3(సమయజ్యోతి):**

తమిళనాడులో ప్రముఖ పుణ్యక్షేత్రమైన రామేశ్వరం వెళ్లే ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే శుభవార్త చెప్పింది. చర్లపల్లి - రామనాథపురం మధ్య ప్రత్యేక రైళ్లను నడిపించనున్నట్లు– పేర్కొంది. చర్లపల్లి–రామనాథపురం (07695) రైలు ఈ నెల 11 నుంచి 25 వరకు ప్రతి బుధవారం రాకపోకలు సాగిస్తుందని చెప్పింది. అలాగే, రామనాథపురం నుంచి చర్లపల్లి (07696) రైలు ఈ నెల 13 నుంచి 27 వరకు ప్రతి శుక్రవారం రైలు అందుబాటులో ఉంటుందని పేర్కొంది. రైలు నల్గొండ, మిర్యాలగూడ, సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, చెన్నై ఎగ్మోర్, చెంగల్పట్టు–, విల్లుపురం, చిదంబరం, సిర్కాజీ, మయిలదుతురై, తిరువూర్, తిరుతురైపూండి, అదిరంపట్టణం, పుదుకొట్టై అర్ణతాంగి, కారైకుడి, శివగంగ, మానమాదురై స్టేషన్లలో రైలు ఆగుతుందని పేర్కొంది. రైలులో ఫస్ట్ ఏసీ, సెకండ్ ఏసీ, థర్డ్ ఏసీ, స్లీపర్ క్లాస్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు ఉన్నాయని వివరించింది.

# మైనర్ బాలికపై అత్యాచారం కేసు

తాపీమేస్త్రీ నాగరాజుకు 20 ఏళ్ల జైలు

**హైదరాబాద్,జూన్ 3(సమయజ్యోతి):**

సరూర్‌నగర్ పీఎస్‌లో నమోదైన మైనర్ బాలికపై అత్యాచారం కేసులో రంగారెడ్డి కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. నిందితుడికి రంగారెడ్డి జిల్లా కోర్టు 20 ఏళ్ల జైలు శిక్ష విధించింది. సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం రామచంద్రాపురానికి చెందిన దర్శనం నాగరాజు.. అబ్దుల్లాపూర్‌మెట్‌లో ఉంటూ తాపీమేస్త్రిగ్రా పనిచేసేవాడు. సరూర్‌నగర్ పరిధిలో ఉండే మైనర్ బాలికను 2024లో పెళ్లి పేరుతో తీసుకెళ్లి పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. పోక్సో యాక్ట్‌తో పాటు చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసిన సరూర్‌నగర్ పోలీసులు నాగరాజును అరెస్టు చేసి జైలుకు తరలించారు. దర్యాప్తు త్వరితగతిన పూర్తిచేసిన విచారణాధికారి సైదిరెడ్డి... కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన రంగారెడ్డి జిల్లా ఫాస్ట్ ట్రాక్ కోర్టు.. నాగరాజుకు 20 ఏళ్ల జైలుశిక్ష, రూ.20వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. బాధితురాలికి రూ.6 లక్షల పరిహారం ప్రకటించింది. కేసు నమోదైన అనతి కాలంలోనే నిందితుడికి శిక్షపడేలా కృషి చేసిన విచారణాధికారి, న్యాయవాదులు, కోర్టుకు.. బాధిత కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# లష్కరే ముసుగుకు చైనా రక్షణ

చైనా అండతోనే టిఆర్‌ఎఫ్ పేరు తప్పింపు

అఖిలపక్ష దౌత్య బృందం సభ్యుడు శశిథరూర్

**న్యూఢిల్లీ,జూన్ 3(సమయజ్యోతి):**

జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి వెనుక ఉన్న లష్కరే తొయిబా ముసుగు సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ను చైనా కాపాడుతోందని అఖిలపక్ష దౌత్య బృందం సభ్యుడు శశిథరూర్ మండిపడ్డారు. పాకిస్థాన్ ప్రభుత్వం చైనా అండతో ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి లోనూ, ప్రెస్‌నోట్‌లోను టీఆర్‌ఎఫ్ పేరును తప్పించిందని అన్నారు. బ్రెజిల్ దౌత్యవేత్త, బ్రెజిల్ అధ్యక్షుడు ప్రధాన సలహాదారులు సెల్సో అమోరిమ్‌తో జరిపిన సమావేశంలో థరూర్ ఈ వ్యాఖ్యలు చేశారు. యూఎన్ ఆంక్షల కమిటీ–కి టీ–ఆర్‌ఎఫ్‌కు సంబంధించిన సాక్ష్యాలను పలుమార్లు సమర్పించామని, ప్రతి సందర్భంలోనూ తన మిత్రదేశం పాకిస్థాన్‌కు అండగా నిలుస్తూ టీ–ఆర్‌ఎఫ్‌పై ఎలాంటి చర్యలు తీసుకోకుండా అడ్డుకుంటోందని శశిథరూర్ వివరించారు. లష్కరే తొయిబా ఏర్పాటు– చేసిన టీఆర్‌ఎఫ్ పహల్గాం ఉగ్రదాడి జరిగిన మరుసటి రోజే దాడికి తామే బాధ్యులమని ప్రకటించిందని, అయితే ఇందువల్ల తలెత్తే పరిణామాల గుర్తించి పాక్‌లోని సోషల్ మీడియా హ్యాండిలర్స్ దానిని డిలీట్ చేశారని చెప్పారు. యూఎన్‌ఎస్‌సీ ప్రెస్‌మీట్‌లోనూ టీ–ఆర్‌ఎఫ్ ప్రస్తావన చేర్చాలని ఇండియా పదేపదే కోరినప్పటికీ పాకిస్థాన్ ప్రభుత్వం చైనాలోని తమ మిత్రుల అండతో ఆ పేరును తప్పించిందని, కనీసం దాని ప్రస్తావన కూడా లేదని వివరించారు. ఈ పద్ధతి మారాలంటే భద్రతా మండలిలో భారత్, బ్రెజిల్ ఉండాలన్నారు.

# జగన్ పహల్గాం తీవ్రవాదులకంటే ప్రమాదకరం

వైసిపి ప్రభుత్వాన్ని జూన్ 4 న ప్రజలు సమాధి చేశారు

టీడీపీ ఎమ్మెల్యే కూన రవికుమార్ విమర్శ

**విజయవాడ,జూన్ 3(సమయజ్యోతి):**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో రాష్ట్రంలో అనేక మార్పులు వచ్చాయని టీడీపీ ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. గత ఐదేళ్లు ఫ్యాక్షన్ మెంటాలిటీ– కలిగిన వ్యక్తి రాష్ట్రాన్ని పాలించారని.. వైసీపీ హయాంలో రాష్ట్రంలో అరరాచక,విధ్వంస పూరిత పాలన సాగిందన్నారు. జగన్ ప్రభుత్వానికి జూన్ 4 న రాష్ట్ర ప్రజలు సమాధి చేశారని చెప్పారు. వైసీపీ వెన్నుపోటు దినం చేయటం కన్నా సంవత్సరీకం చేసుకోవాలని.. జగన్ లాంటి దౌర్భాగ్య పాలనను చూసి ప్రజలు గత యేడాది జూన్ 4 న పిండం పెట్టారన్నారు. జగన్ వెన్నుపోటుకు ప్రతిరూపం.. సీఎంగా ఉంటూ పులివెందులకు త్రాగునీరు ఇవ్వలేని వెన్నుపోటుదారుడు జగన్ అని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎత్తుకుని పెంచిన బాబాయిన హత్య చేయించిన వ్యక్తి జగన్ అని ఆరోపించారు. బాబాయి వివేకా కుటుంబానికి వెన్నుపోటు పొడిచినవాడు జగన్ అని వ్యాఖ్యానించారు. ఆస్తి కోసం తల్లికి చెల్లికి వెన్నుపోటు పొడిచారన్నారు. జగన్ పహల్గాం తీవ్రవాదులకంటే ప్రమాదకరమైన వ్యక్తి.. డబ్బుకోసం అధికారం కోసం ఎంతటి దారుణాని–కై–నా ఒడుగడతాడు. అరకు ఏజెన్సీలో కాఫీ తోటలు నరికి గంజాయి పండించిన ఘనత జగన్ ది. తెనాలిలో గంజాయి ముఠాలను పోలీసులు కట్టడి చేస్తే అదికూడా జగన్ రాజకీయం చేయాలని చూస్తున్నాడు. గంజాయి ముఠా సభ్యులను,రౌడీ షీటర్ల ను పరామర్శించటానికి జగన్ వెళ్తున్నాడు అంటే ప్రజలు ఆయన మనస్తత్వం అర్థం చేసుకోవచ్చు. జగన్ అసలు రాజకీయ నాయకుడేనా? ప్రజాస్వామ్యంలో జగన్ లాంటి వ్యక్తి రాజకీయాలు చేయటానికి అర్హుడా అని అడుగుతున్నా... రేపు వైసీపీ ప్రథమ వర్ధంతి.. రాష్ట్ర ప్రజలకి జగన్ ధరిద్రం వదిలిన రోజు.. అన్ని స్కాం లకు తాడేపల్లి ప్యాలస్ అడ్డాగా కనిపిస్తుంది.. త్వరలో జగన్ అరెస్టు అవ్వటం ఖాయం. అని ఎమ్మెల్యే కూన రవికుమార్ వ్యాఖ్యానించారు.

# భారత్‌తో సంబంధాలు పునరుద్ధరించాలి

వేర్పాటువాదులకు మద్దతు ఇవ్వరాదు

కెనడా మాజీ ప్రధాని స్టీఫెన్ హార్పర్

**న్యూఢిల్లీ,జూన్3(సమయజ్యోతి):**

గతంలో ట్రుడో ప్రభుత్వ హయంలో భారత్‌తో సంబంధాలు దెబ్బతిన్న నేపథ్యంలో వాటిని చక్కదిద్దుకునే ప్రయత్నాలు కనిపిస్తున్నాయి. భారత్‌ను టార్గెట్ చేస్తున్న వేర్పాటువాద శక్తులతో సంబంధాలు తెంచుకోవాలని కెనడా మాజీ ప్రధాని స్టీఫెన్ హార్పర్ ఆ దేశంలోని రాజకీయ పార్టీలకు సూచించారు. భారత్‌ను విభజించాలని చూసే అరాచక శక్తులకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని రాజకీయ పార్టీలకు సూచించారు. కెనడాలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ.. ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దేశంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలనుకునే ఏ పార్టీ అయినా భారత్‌తో సమస్యలు సృష్టించిన వేర్పాటువాదులతో సంబంధాలు తెంచుకోకపోతే న్యూఢిల్లీతో.. కెనడా ఎప్పటికీ స్నేహపూర్వక మైన, బలమైన సంబంధాలను కొనసాగించలే దన్నారు. వేర్పాటువాదులతో సంబంధాలు తెంచుకోవడానికి ఇప్పటివరకు వివిధ రాజకీయ పార్టీలు ఎందుకు ఆలస్యం చేశాయో తనకు తెలియదని హార్పర్ అన్నారు. తన పదవీకాలంలో ఇటువంటి విషయాలకు దూరంగా ఉన్నామని.. ప్రస్తుత రాజకీయ పార్టీలు కూడా అదే విధానాన్ని పాటిస్తాయని తాను భావిస్తున్నానని తెలిపారు. ఎన్నోఏళ్లుగా కెనడాకు మిత్ర దేశంగా ఉన్న భారత్‌తో తిరిగి బలమైన సంబంధాలు ఏర్పరుచుకోవాలంటే ఇప్పటివరకు కెనడాకు, భారత్‌కు ఉన్న సమస్యలను పరిష్కరించుకోవాలని, జిహాదీలు, యాంటీ–సెమిట్‌లు, ఖలిస్థానీలు వంటి విభజన సమూహాలను ప్రోత్సహించడం ఆపాలన్నారు. ఇవి మాత్రమే ఇరుదేశాల మధ్య ఉన్న సమస్యలకు పరిష్కారమని పేర్కొన్నారు. కన్జర్వేటివ్ పార్టీ నాయకుడు హార్పర్ 2006 నుంచి 2015 వరకు కెనడా ప్రధానమంత్రిగా ఉన్నారు. 1985 జూన్ 23న ఖలిస్థానీ ఉగ్రవాదులు ఎయిర్ ఇండియా విమానం కనిష్కపై బాంబు దాడి చేసిన ఘటనపై ఆయన ప్రధానిగా ఉన్న సమయంలో ఒక విచారణ కమిషన్‌ను ఏర్పాటుచేశారు. రి–టైర్డ్ జస్టిస్ జాన్ మేజర్ నేతృత్వంలోని ఆ కమిషన్ జులై 16, 2010న తన నివేదికను సమర్పించింది. ఈ దాడికి దారితీసిన వైఫల్యాలకు తమ ప్రభుత్వం తరఫున అప్పట్లోనే భారత్‌కు క్షమాపణలు తెలిపారు. దశాబ్దాలతరబడి మిత్ర దేశాలుగా ఉన్న భారత్, కెనడాల మధ్య గత కొంతకాలంగా సంబంధాలు దెబ్బతిన్నాయి. ట్రూడో అధికారంలో ఉన్న సమయంలో ఖలిస్థానీ ఉగ్రవాది హర్‌దీప్‌సింగ్ నిజ్జర్ హత్యలో భారత్ హస్తం ఉందంటూ ఆయన ఆరోపించడంతో.. భారత్, కెనడాల మధ్య ఉద్రిక్తతలు చెలరేగాయి. అనంతరం కెనడా ఎన్నికల్లో జోక్యం చేసుకోవడానికి భారత్ యత్నిస్తోందంటూ కెనడియన్ సెక్యూరిటీ–ఇంటెలిజెన్స్ సర్వీసు డిప్యూటీ డైరెక్టర్ సంచలన ప్రకటన చేశారు. దీంతో ఇరుదేశాల మధ్య దూరం మరింత పెరిగింది. కెనడా ప్రధానిగా ఉన్న మార్క్ కార్నీ ఎన్నికయిన తర్వాత ఆయన మాట్లాడుతూ.. భారత్‌తో సంబంధాలు పునరుద్ధరించుకోవడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పుడు మాజీ ప్రధాని వ్యాఖ్యలు కూడా తోడవ్వంతో సంబంధాల పునరుద్దరణలో అడుగు పడ్డట్లుగానే భావిస్తున్నారు.



# దళిత విద్యార్థుల పేరుతో లూటీ

- ఆఎస్ ప్రవీణ్ కుమార్‌పై కాగ్ నివేదిక

- ఈ వ్యవహారంపై విజిలెన్స్ విచారణ చేయాలి

- పీసీసీ అధికార ప్రతినిధి సామా రామ్మోహన్ రెడ్డి

**హైదరాబాద్,జూన్ 3(సమయజ్యోతి):**

తెలంగాణలో రాజకీయ వాతావరణం మరోసారి వేడెక్కింది. పీసీసీ అధికార ప్రతినిధి సామా రామ్మోహన్ రెడ్డి చేసిన తాజా వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. మాజీ ఐపీఎస్ అధికారి ఆర్‌ఎస్ ప్రవీణ్‌పై ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఆర్‌ఎస్ ప్రవీణ్ ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. దళిత విద్యార్థుల సంక్షేమ పథకాల పేరుతో నిధులను పక్కదారి మళ్లించారని ఆరోపించారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. తమ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. దళిత పిల్లల పేర్ల మీద వారికి అందాల్సిన సంక్షేమ పథకాలను ఈ ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ లూటీ చేశారని ఆరోపించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరు చెప్పి...ఆయన రాసిన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 240 మంది విద్యార్థులకు కోడింగ్ నేర్పించడానికి ఏకంగా నాలుగు కోట్లు– ఖర్చు చేశారని చెబుతున్నారని, ఇది నమ్మదగిన విషయం కాదన్నా సామా రామ్మోహన్ రెడ్డి. మూడు సంస్థల పేరుతో కోడింగ్ శిక్షణ చేపడతామన్నా, కేవలం రెండు సంస్థలకే అనుమతులు తీసుకున్నారు అంటూ మండిపడ్డారు. ఈ––టెండర్ ప్రక్రియ చేపట్టకుండా కోర్సులకు ఖర్చులు చేసినట్టు రామ్మోహన్ ఆరోపించారు. ఐఐటీ–, జేఈఈ ఆన్‌లైన్ కోర్సుల పేరుతో రూ. 20 కోట్లు ఖర్చు చేశారు. ఆర్థిక శాఖ అనుమతి లేకుండా నిధులు విడుదలయ్యాయని పేర్కొన్నారు. ప్రస్తుతం కూడా లక్షా ఇరవై వేల మందికి ఉచితంగా కోడింగ్ శిక్షణ ఇస్తున్నామని, ఇది ప్రభుత్వం చేపట్టిన పారదర్శక కార్యక్రమమని వివరించారు. ఈ ఆరోపణలన్నీ కేంద్రం కాగ్ నివేదికలో పేర్కొన్న విషయాలేనని తెలిపారు. దళిత విద్యార్థుల పేరుతో భారీగా నిధులు మళ్లించారని, అంబేద్కర్ పేరు చెప్పుకుంటూ, ఆయన రాసిన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కారని ఆయన ధ్వజమెత్తారు. ప్రభుత్వమే విజిలెన్స్ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఇతర అంశాలపై కూడా ఆయన స్పందించారు. గత పదకొండు ఏళ్లలో ఎస్సీ గురుకులాల్లో 100 శాతం ఆక్యుపెన్సీ సాధించలేకపోయారని, ప్రస్తుతం మాత్రం అన్ని సీట్లు భర్తీ అవుతున్నాయని తెలిపారు. యూనిఫాం, దుప్పట్ల వంటి అవసరమైన సదుపాయాలనూ మరవకుండా ప్రవీణ్ వదిలి పెట్టలేదని విమర్శించారు. కంఎ÷–ట్రోల్రర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదికలో కేంద్రం పొందు పరిచిన అంశాలనే తాము బయట పెడుతున్నామన్నారు. కోడింగ్ విధానంపై ఏడాదికి రూ. 4 కోట్లు– ఖర్చు చేశారని వివరించారు. 240 మంది పిల్లలకు కోడింగ్ చేస్తే రూ. 4 కోట్లు అవుతాయా..? అని ఆయన సందేహం వ్యక్తం చేశారు. మూడు సంస్థల పేరుతో కోడింగ్ నేర్పిస్తానంటూ రెండు సంస్థల నుంచే అనుమతి తీసుకున్నారని గుర్తు చేశారు. దీనికి ఆర్థిక శాఖ అనుమతి కూడా లేదన్నారు. దీనిపై విజిలెన్స్ విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ఐఐటీ–.. జేఈఈ ఆన్‌లైన్ కోర్స్‌కి రూ.20 కోట్లు– ఖర్చు పెట్టారని.. దీనికి –టెండర్ లేదు.. ఆర్థిక శాఖ అనుమతి సైతం లేదని వివరించారు.
ఇప్పుడు కూడా లక్ష 20 వేల మందికి కోడింగ్‌కి తమ ప్రభుత్వం శిక్షణ ఇస్తుందని చెప్పారు. అదీ కూడా తమ ప్రభుత్వం నేర్పిస్తుందని చెప్పారు. ఆర్ ఎస్ ప్రవీణ్ ఫ్రాడ్‌పై ప్రభుతాన్ని కాగ్ నివేదిక కోరిందన్నారు. అదే విధంగా సమ్మర్ క్యాంప్‌ల పేరు మీద కూడా నిధులు పక్కదారి పట్టించారని పేర్కొన్నారు.చివరకు యూనిఫాం..దుప్పట్లు– కూడా ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ వదిలి పెట్ట లేదని చెప్పారు.



# జైషే టాప్ కమాండర్ మౌలానా ఇసార్ మృతి

## అనుమానాస్పద స్థితిలో మృతదేహం గుర్తింపు

**ఇస్లామాబాద్,జూన 3(సమయజ్యోతి):**

జైషే మహమ్మద్ టాప్ కమాండర్ మౌలానా అబ్దుల్ అజీజ్ ఇసార్ హతమయ్యాడు. పాకిస్థాన్‌లోని పంజాబ్ జిల్లాలో అనుమానాస్పద స్థితిలో అతను మరణించినట్టు– పలు మీడియా సంస్థలు వెల్లడించాయి. ఇండియాలో పలు ఉగ్రదాడుల ప్రధాన సూత్రధారిగా ఇసార్ ఉన్నాడు. జైషే వర్గాల సమాచారం ప్రకారం, జూన్ 2న ఇసార్ మరణించాడని, అతని మృతదేహాన్ని మంగళవారం తెల్లవారుజామున గుర్తించారని తెలుస్తోంది. గుండెపోటుతో ఆయన మరణించి ఉండచ్చని చెబుతున్నారు. అయితే నిర్దిష్టమైన కారణం ఏమిటనేది ఇంకా తెలియలేదు. పంజాబ్‌లోని బహవాల్‌పూర్‌లో ఉన్న జైషే ప్రధాన కార్యాలయం వద్ద అంత్యక్రియలు జరగనున్నాయి. ఇండియాలో పలు భారత్ వ్యతిరేక కార్యకలాపాలు, ఉగ్రదాడుల వ్యూహరచనలో ఇసార్ ప్రమేయం ఉంది. అతని మరణం వెనక అనుమానించదగిన కారణాలు ఉండొచ్చని పలువురు భద్రతా విశ్లేషకులు చెబుతున్నారు. జైషే అత్యున్నత వ్యూహకర్తలలో ఒకరైన ఇసార్ 2016 నగ్రోటా దాడితో సహా ఇండియాలో పలు ఉగ్ర కుట్రల వెనుక ఉన్నాడు. భారత వ్యతిరేక భావాలను రెచ్చగొట్టడమే లక్ష్యంగా ఆయన ప్రసంగాలు ఉంటాయని చెబుతారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా ఆపరేషన్ సిందూర్‌తో భారత్ జరిపిన దాడిలో బహవాల్‌పూర్ జైషే ప్రధాన కార్యాలయం కూడా ఉండటం విశేషం.

# సోషల్ మీడియా ప్రొఫైల్ ఉండాల్సిందే

## లాక్ చేసినా అనుమానాస్పద కేసుగా పరిశీలన - వీసా నిబంధనల్లో పేర్కొన్న అమెరికా

**వాషింగ్టన్,జూన 3(సమయజ్యోతి):**

హార్వర్డ్ యూనివర్సిటీలో అడ్మిషన్ కోసం దరఖాస్తు చేసుకునే విదేశీయుల సోషల్ మీడియా ప్రొఫైల్స్‌ను కూడా క్షుణ్ణంగా పరిశీలిస్తామని అమెరికా విదేశాంగ శాఖ మంత్రి మార్కో రూబియో ఇటీవల తెలిపారు. ఈ మేరకు మార్గదర్శకాలను వివిధ దేశాల్లోని అమెరికా ఎంబసీలకు పంపించారు. సోషల్ మీడియాలో లేని వారు, తమ అకౌంట్‌లను బయటి వారు చూడకుండా ఆంక్షలు పెట్టేవారి వీసా దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. అంటే, సోషల్ మీడియాలో లేని దరఖాస్తుదారులను కాన్సులార్ అధికారులు అనుమానాస్పదులుగా, తప్పించుకుని తిరిగే వారిగా భావించే ప్రమాదం ఉందని పరిశీలకులు అంటున్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగులు, కాంట్రాక్టర్‌లు, గెస్ట్ స్పీకర్లు, టూరిస్టులు.. ఇలా హార్వర్డ్‌ను సందర్శించాలనుకునే వారందరికీ తాజా నిబంధన వర్తిస్తుందని మంత్రి రూబియో తెలిపారు. విదేశీయుల విషయంలో అమెరికా నిబంధనలు మరింత కఠినం చేయనుందనే దానికి సంకేతంగా తాజాగా రూల్స్‌ను భావించాలని పరిశీలకులు చెబుతున్నారు. వీసా ఇంటర్వ్యూలకు సంబంధించి భద్రతా ప్రమాణాల పునఃపరిశీలన కోసం ఉద్దేశించిన పైలట్ ప్రోగ్రామ్‌లో భాగంగా ఈ నిబంధనలను అమెరికా రూపొందించింది. ఈ నిబంధనలపై న్యాయ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొత్త విధానంతో ఎవరికీ ప్రయోజనం ఉండదని చెబుతున్నారు. ప్రభుత్వ వ్యతిరేక కం-టె-ంట్ పోస్టు చేయడంతో పాటు- ఆన్‌లైన్‌లో యాక్టివ్‌గా లేకపోయినా అభ్యర్థులు మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. వ్యక్తిగత గోప్యత, భావప్రకటనా స్వేచ్ఛ హద్దులను అతిక్రమించేలా తాజా నిబంధనలు ఉన్నాయని విమర్శిస్తున్నారు.

# యువజంట హనీమూన్ విషాదం

## వధువు ఆచూకీ మిస్టరీ..వరుడి మృతదేహం లభ్యం - ఘటనపై సిబిఐ విచారణకు డిమాండ్

**న్యూఢిల్లీ,జూన 3(సమయజ్యోతి):**

గత నెల 20న హనీమూన్ కోసం మేఘాలయ వెళ్లిన ఓ జంట అదృశ్యమైన ఘటనలో విషాదం నెలకొంది. జంటలో కొత్త పెళ్లి కొడుకు మృతదేహం కుళ్లిన స్థితిలో కనుగొన్నారు. అతడి చేతిపై ఉన్న టాటూతో గుర్తించారు. ఈ ఘటనపై సిబిఐ విచారణకు క టుఉంబ సభ్యులు డిమాండ్ చేశారు. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు చెందిన ఈ కొత్త జంట అదృశ్యమైన 11 రోజుల తర్వాత భర్త రాజా రఘువంశీ(29) మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. అతడి భార్య సోనమ్ ఆచూకీ కోసం గాలిస్తున్నారు. మే 23న సోహ్రా చిరపుంజిలోని ఈస్ట్ కాశీ హిల్స్ జిల్లాలో ఈ జంట అదృశ్యమైన ఘటన కలకలం రేపిన విషయం తెలిసిందే. నోంగ్రియాట్ గ్రామంలోని ఓ అతిథిగృహం నుంచి బయటకు వెళ్లిన కొద్ది గంటల్లోనే వీరు అదృశ్యమైనట్లు అధికారులు తెలిపారు. అయితే, సోహ్రాలోని ఓ జలపాతం సమీపంలో లోతైన లోయలో సోమవారం రఘువంశీ మృతదేహాన్ని గుర్తించినట్లు వెల్లడించారు. నోంగ్రియాట్ గ్రామం నుంచి 20కి.మీల దూరంలో అతడి మృతదేహాన్ని గుర్తించి హత్య కేసుగా కేసు నమోదు చేసినట్లు- పోలీసులు తెలిపారు. దీనిపై ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశారు. ట్రాన్స్‌పోర్టు వ్యాపారి రాజా రఘువంశీ మృతిపై అతడి సోదరుడు సచిన్ రఘువంశీ ఇందౌర్‌లో స్పందించాడు. నా సోదరుడి హత్య కేసు మిస్టరీని ఛేదించేందుకు సీబీఐతో దర్యాప్తు చేయించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. నా సోదరుడిని కోల్పోయా.. కానీ, నా మరదలు సోనమ్‌ని పోగొట్టుకొనేందుకు సిద్ధంగా లేము. ఆమె ఎక్కడ ఉందో ప్రభుత్వం గుర్తించాలి. సెర్చ్ ఆపరేషన్‌లో సైన్యం సహాయం తీసుకోవాలని నేను మొదటి నుంచీ డిమాండ్ చేస్తున్నా. నా సోదరుడి మృతదేహం కుళ్లిన స్థితిలో ఉండటంతో గుర్తించడం కష్టమైంది. కానీ, అతడి పేరును 'రాజా' అని చేతిపై టాటూ వేయించుకున్నాడు. మేఘాలయలో భారీ వర్షాలు కురుస్తుండటంతో నా వాటర్ ప్రూఫ్ స్మార్ట్‌వాచ్ పెట్టుకొని వెళ్లాడు. ఆ వాచ్ చేతికి ఉండటంతో అతడేనని గుర్తించడం సులువైందని చెప్పుకొచ్చాడు. నా సోదరుడి హత్య, అతడి భార్య అదృశ్యం కేసులో మేఘాలయలోని స్థానిక హోటల్- రెస్టరంట్ సిబ్బంది, గైడ్‌లు, ద్విచక్రవాహనాలు అద్దెకు ఇచ్చే వ్యక్తులపై అనుమానం ఉంది. వారిని పోలీసులు గట్టిగా విచారించాలని కోరారు. రాజా రఘువంశీ కుటుంబం మధ్యప్రదేశ్‌లోని ఇందౌర్‌లో ట్రాన్స్‌పోర్టు వ్యాపారం చేస్తోంది. మే 11న అతడికి సోనమ్‌తో వివాహం జరగ్గా.. 20న హనీమూన్ కోసం ఈ నవ దంపతులు మేఘాలయకు వెళ్లారు. అయితే, ఈ జంట మే 22న ఓ ద్విచక్రవాహనాన్ని అద్దెకు తీసుకొని మౌలాకియాత్ అనే గ్రామానికి చేరుకున్నట్లు- మేఘాలయ అధికారులు తెలిపారు. ద్విచక్రవాహనాన్ని అక్కడ పార్క్ చేసి అక్కడే ఉన్న ప్రసిద్ధిగాంచిన 'లివింగ్ రూట్ వంతెన'ను చూసేందుకు వెళ్లారని తెలిపారు. రాత్రి అక్కడ బస చేసి.. మర్నాడు ఉదయం బయటకు వెళ్లారని వివరించారు. ఈ జంట ప్రయాణించిన ద్విచక్రవాహనాన్ని మే 24న షిల్లాంగ్ - సోహ్రా రోడ్డులో ఓ కేఫ్ వద్ద గుర్తించినట్లు- పోలీసులు వెల్లడించారు. అనంతరం గ్రామస్థుల సహకారంతో గాలింపు చర్యలు కొనసాగించినట్లు చెప్పారు.

## మెట్ల మార్గంలో టోకెన్ సెంటర్ మార్పు

### అలిపిరి భూదేవి సెంటర్‌కు మార్చిన టిటిడి

**తిరుమల,జూన్3(సమయజ్యోతి):**

కలియుగ ప్రత్యక్షదైవమైన తిరుమల శ్రీవారిని దర్శించుకోవడానికి నిత్యం వేలాదిమంది భక్తులు తరలివస్తుంటారు. కొంతమంది భక్తులు నడకమార్గం ద్వారా తిరుమలకు చేరుకుని శ్రీవారి దర్శనం చేసుకుంటూ ఉంటారు. అలిపిరి నడక మార్గం నుంచే కాకుండా శ్రీవారి మెట్టు నుంచి కూడా తిరుమలకు చేరుకునే అవకాశం ఉంది. అలిపిరి నడకమార్గంతో పోలిస్తే శ్రీవారిమెట్టు- మార్గం మెట్లు- తక్కువగా ఉండటంతో కొంతమంది భక్తులు అక్కడి నుంచి తిరుమలకు వెళ్లడానికి ప్రాధాన్యం ఇస్తుంటారు. ఇక తిరుమలకు కాలినడకన వెళ్లేవారికి టీటీడీ దివ్య దర్శనం టోకెన్లు జారీ చేస్తుంది. అలిపిరి, శ్రీవారి మెట్టు- మార్గాల వద్ద శ్రీవారి దివ్య దర్శనం టైమ్ స్లాట్ టోకెన్లు జారీ చేస్తోంది. అయితే.. శ్రీవారి మెట్ల వద్ద నడక మార్గంలో జారి చేసే టోకెన్ల కౌంటర్‌ని తాత్కాలికంగా మార్పు చేసినట్లు టీటీడీ పేర్కొంది. శుక్రవారం నుంచి అలిపిరి వద్ద ఉన్న భూదేవి కాంప్లెక్స్ వద్ద దర్శన టోకెన్లు జారీ చేయాలని నిర్ణయించింది. ఈ మార్పు తాత్కాలికమే అని టీటీడీ ప్రకటించింది.

# ఈతకు వెళ్లిన ముగ్గురు యువకుల గల్లంతు

**కామారెడ్డి,జూన్ 3(సమయజ్యోతి):**

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలం సోమార్ పేటలో విషాదం చోటుచేసుకుంది. సోమార్ పేట వద్ద నిజాం సాగర్ బ్యాక్ వాటర్ లో ఈతకు వెళ్ళి ముగ్గురు యువకులు గల్లంతయ్యారు. స్నేహితుల తో కలిసి ఈతకు వెళ్ళారు ఎల్లారెడ్డికి చెందిన యువకులు. గల్లంతైన యువకులు మధుకర్ గౌడ్, నవీన్, హర్ష వర్ధన్ గా గుర్తించారు. గల్లంతైన యువకుల కోసం గజ ఈతగాళ్ళత గాలింపు చేపట్టారు. రాత్రి చీకటిగా ఉండటంతో గాలింపుకు అంతరాయం ఏర్పడింది. నేడు ఉదయం మళ్ళీ గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. మృతదేహాల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. యువకులు గల్లంతు కావడంతో కుటు-ంబాల్లో తీవ్ర విషాదం చోటు-చేసుకుంది.

# రాయికల్ తహసిల్దార్ కార్యాలయంలో ఎసిబి దాడులు

**జగిత్యాల,జూన్ 3(సమయజ్యోతి):**

జగిత్యాల జిల్లా రాయికల్ తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం ఎసిబి అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి తహసిల్దార్ గణేష్‌తో పాటు మధ్యవర్తిగా వ్యవహరించిన ప్రవేటు డాక్యుమెంట్ రైటర్ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని సింగరావుపేట గ్రామానికి చెందిన ఓ రైతు తన వ్యవసాయ భూమిని రిజిస్ట్రేషన్ చేయించు కోవడానికి ఇన్‌ఛార్జి తహసిల్దార్ గణేశ్‌ను సంప్రదించాడు. ఇందుకు ఆయన రూ. 15 వేలు లంచం కావాలని డిమాండ్ చేశాడు. రాయికల్ పట్టణానికి చెందిన ప్రవేటు- డాక్యుమెంట్ రైటర్ ముజాఫర్ ఇందులో మధ్యవర్తిగా వ్యవరించి రూ.10 వేలకు ఒప్పందం కుదిర్చాడు. ఈ క్రమంలో బాధిత రైతు ఎసిబిని సంప్రదించాడు. కరీంనగర్ ఎసిబి డిఎస్‌పి విజయ్‌కుమార్ తహసిల్దార్ కార్యాలయంపై మంగళవారం ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. మధ్యవర్తిగా వ్యవహరించిన ముజాఫర్, రూ.10 వేల లంచం తీసుకుంటు-న్న ఇన్‌ఛార్జి తహసిల్దార్ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. కాగా, వారిద్దర్నీ రిమాండ్‌కి తరలించినట్లు- ఎసిబి డిఎస్‌పి విజయ్‌కుమార్ వెల్లడించారు.

## ఆర్మీ జవాన్‌కు లోకేవ్ అండ-భూకబ్జా సమస్య పరిష్కారం

**అమరావతి,జూన్ 3(సమయజ్యోతి):**

దేశం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడే ఆర్మీ జవాన్ కు మంత్రి నారా లోకేష్ అండగా నిలిచారు. సత్యసాయి జిల్లా అమరాపురం మండలం కె.శివరంలో తన భార్య తల్లిదండ్రులకు చెందిన రెండెకరాల భూమిని కబ్జా చేశారంటూ రాష్ట్రానికి చెందిన బీఎస్‌ఎఫ్ జవాన్ డి.నరసింహామూర్తి జమ్మూకశ్మీర్ నుంచి సెల్ఫీ వీడియో విడుదల చేశారు.. అమరాపురం మండలం ఉదుకూరుకు చెందిన నరసింహమూర్తి దేశ సరిహద్దుల్లో జవాన్ గా విధులు నిర్వహిస్తున్నారు.వైసీపీ హయాంలో ఫీల్డ్ అసిస్టెంట్ గా పనిచేసిన నాగరాజు అనే వ్యక్తి తమ భూమిని కబ్జా చేశారని, విచారించి తగిన న్యాయం చేయాలంటూ సెల్ఫీ వీడియో ద్వారా మంత్రి నారా లోకేష్ ను జవాన్ విజ్ఞప్తి చేశారు. సదరు వీడియోపై తక్షణమే స్పందించిన మంత్రి నారా లోకేష్.. భూ సమస్యను పరిష్కరిం చాలంటూ అధికారులను ఆదేశించారు. దీంతో అధికారులు సర్వే జరిపి పోలీసుల సమక్షంలో హద్దులు నిర్ణయించడంతో సదరు భూ సమస్య పరిష్కారమైంది.

## ఖండాంతరాలు దాటుతున్న

# తెలంగాణ ఖ్యాతి

### అందాల పోటీలతో తెలంగాణ రైజింగ్ తెలిసింది
### వీటిని నిర్వహించడంతో ప్రభుత్వానికి పేరు
### చూసి తట్టుకోలేక పోతున్న బిఆర్ఎస్ బ్రదర్స్
### మంత్రులు పొన్నం, జూపల్లిల విమర్శలు

**హైదరాబాద్,జూన్ 3(సమయజ్యోతి):**

తెలంగాణ ఖ్యాతి ఖండాంతరాలు దాటుతుంటే చూసి ఓర్వలేక పోతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మొదటి నెల నుంచే విపక్షాలు పిల్లి శాపనార్థాలు పెడుతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన సెక్రటేరియట్ మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. అంతర్జాతీయ అతిథులు రాష్ట్రానికి వస్తే విమర్శలు చేయడం తగదని అన్నారు. బీఆర్ఎస్ నేతలు కేటీ-ఆర్, హరీష్‌రావులకు సవాల్ చేస్తున్నా.. దీనిపై చర్చకు ఎక్కడకు రావాలి.. తెలంగాణ భవన్‌కు రావాలా అబిడ్స్ చౌరస్తాకు రావాలో చెప్పాలన్నారు. అందాల పోటీలకు రూ. 200 కోట్లు- ఖర్చు ఎక్కడ అయ్యాయో చెప్పాలని.. ఖర్చు అయినట్లు- నిరూపించాలని.. లేదంటే ముక్కు నెలకు రాయాలని మంత్రి సవాల్ చేశారు. కేటీ-ఆర్, హరీష్‌రావు చెప్పిన టైమ్‌కు చర్చకు ఎక్కడికైనా వస్తానని దీనికి వారం రోజులు సమయం ఇస్తున్నానని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ధైర్యం ఉంటే బహిరంగ చర్చకు వారు రావాలని మరోసారి ఆయన సవాల్ చేశారు. మంత్రి జూపల్లి కృష్ణారావు సెక్రటేరియట్ మీడియా పాయింట్ మాట్లాడుతూ.. మిస్ వరల్డ్ పోటీలు విజయవంతం అయ్యాయని, ఇందుకు తోడ్పాటు- అందించిన అందరికి మంత్రి కృతజ్ఞతలు చెప్పారు. మిస్ వరల్డ్ పోటీల ద్వారా తెలంగాణ టూరిజంను ప్రపంచానికి పరిచయం చేశామని, అంతర్జాతీయ పోటీ-లను చిన్న రాష్ట్రం, కొత్త రాష్ట్రం చేయగలదని నిరూపించామన్నారు. మిస్ వరల్డ్ పోటీ-ల నిర్వహణతో ఒలంపిక్స్ జరపగలమని నిరూపించామన్నారు. దీనికి ప్రతిపక్షాలు అభినందించాల్సింది పోయి... విమర్శలు చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. మిస్ వరల్డ్ పోటీ-లకు రూ. 31 కోట్లు- ఖర్చు అయిందని.. స్పాన్సర్ల ద్వారా రూ. 21 కోట్లు- వచ్చాయని, మరో రూ. 12 కోట్లు కమిట్‌మెంట్ ఉన్నాయని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. మిస్ వరల్డ్ పోటీల కోసం రాష్ట్ర ప్రభుత్వానికి అయిన ఖర్చు రూ. 10 కోట్లు- మాత్రమేనని చెప్పారు. విపక్షాల విమర్శలను చూసి నవ్వాలో.. ఏడ్వాలో.. తెలియడం లేదన్నారు. ఒక్కో మిస్ వరల్డ్ కంటెస్టెంట్‌కు 30 తులాలు కాదు కదా.. మూడు గ్రాములు కూడా ఇవ్వలేదని చెప్పారు. హరీష్ రావు చేసిన ఆరోపణలు పచ్చి అబద్ధాలని... ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. తన రాజకీయ జీవితంలో ఏనాడు అబద్ధం చెప్పలేదని అన్నారు. విపక్షాలు ఏం మాట్లాడుతారో చూద్దామని ఇన్ని రోజులు వేచి చూశామన్నారు. చౌమల్లా ప్యాలెస్‌లో విందు ప్లేట్‌కు 1 లక్ష రూపాయల ఖర్చు అనేది అవాస్తవమన్నారు. ఒక్కో ప్లేట్‌కు 8,200 రూపాయలు మాత్రమే ఖర్చు అయిందని మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడించారు.

# వరంగల్‌లో కరోనా కలకలం

**వరంగల్,జూన్ 3(సమయజ్యోతి):**

వరంగల్ జిల్లాలో కరోనా కలకలం సృష్టిస్తోంది. వరంగల్‌లో ఓ ప్రైవేటు- ఆస్పత్రిలో ఆరుగురుకి కరోనా పాజిటివ్ వచ్చినట్లు- తెలుస్తోంది. తీవ్రమైన దగ్గు, జ్వరం, జలుబు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలుగడంతో కరోనా నిర్ధారణ పరీక్ష చేయగా పాజిటివ్ వచ్చినట్లు- తెలుస్తోంది. దీంతో వరంగల్ ప్రజలు తప్పనిసరిగా మాస్కులు ధరించాలని నెటిజన్లు కోరుతున్నారు. వరంగల్‌ను కం-టైన్‌మెంట్ జోన్ ప్రకటిస్తే బాగుంటుందని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది.



# రేపు తెలంగాణ కేబినేట్ భేటీ

### పలు కీలక అంశలపై
### చర్చించే అవకాశం

**హైదరాబాద్,జూన్ 3(సమయజ్యోతి):**

తెలంగాణ ప్రభుత్వం కీలక అభివృద్ధి, పరిపాలనా అంశాలపై చర్చించేందుకు జూన్ 5న కేబినెట్ సమావేశం నిర్వహించనుంది. మధ్యాహ్నం 3 గంటలకు రాష్ట్ర సచివాలయంలో ఈ సమావేశం జరగనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం కీలక నిర్ణయాలకు వేదిక కానుంది. ఈ సమావేశంలో పలు ముఖ్య అంశాలపై చర్చ జరగనుంది. ముఖ్యంగా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ ఇచ్చిన నివేదికపై ఈ సమావేశంలో విశ్లేషణ జరగనుంది. పాత పింఛన్ విధానం, ప్రమోషన్లు, బదిలీలు, ఖాళీల భర్తీ తదితర అంశాలపై తీసుకునే నిర్ణయాల కోసం ఇది కీలకంగా మారింది. వివాదాస్పదంగా మారిన కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇటీవల నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ, విజిలెన్స్ విభాగాలు సమర్పించిన నివేదికలపై కేబినెట్‌లో చర్చించనున్నారు. లోపాల పరిశీలన, బాధ్యుల నిర్ధారణ, తదుపరి చర్యలపై మంత్రివర్గం నిర్ణయాలు తీసుకునే అవకాశముంది. యువత కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'రాజీవ్ యువ వికాసం' పథకం అమలు అంశంపై కూడ కేబినెట్ చర్చించనుంది. ఇందులో భాగంగా యువతకు శిక్షణ, ఉపాధి అవకాశాలు, స్కిల్లింగ్ కేంద్రాల ఏర్పాటు- వంటి అంశాలు చర్చకు రానున్నాయి. ఈ సమావేశం ద్వారా రాష్ట్ర పరిపాలనలో కీలక మలుపులు వచ్చే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా, ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన అంశాల్లో సానుకూల నిర్ణయాలు తీసుకునే సూచనలు కనిపిస్తున్నాయి.

# కాకాణి పోలీస్ కస్టడీపై ముగిసిన వాదనలు

### 5న తీర్పు
### వెలువరించనున్న కోర్టు

**నెల్లూరు,జూన్ 3(సమయజ్యోతి):**

క్వార్జ్ కుంభకోణం కేసులో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పోలీస్ కస్టడీ పిటిషన్‌పై ఇరుపక్షాల వాదనలు ముగిశాయి. కస్టడీ పిటిషన్, అలాగే బెయిల్ పిటిషన్‌పై ఈనెల 5న గురువారం న్యాయస్థానం తీర్పు వెలువరించనుంది. కాకాణిని కస్టడీలోకి తీసుకుంటే కేసులో పూర్తి వివరాలు తెలుస్తాయని డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాస్ తెలిపారు. కేసులో ముద్దాయిలు ఇచ్చిన సమాచారం మేరకు కాకాణిని కస్టడీకి తీసుకుంటే లోతైన సమాచారం సేకరించవచ్చన్నారు. కోర్టులో ఇరుపక్షాల వాదనలు న్యాయమూర్తి విన్నారని... పోలీస్ కస్టడీకి ఇస్తారన్న నమ్మకం ఉందని డీఎస్పీ శ్రీనివాస్ చెప్పారు.క్వార్ట్జ్ స్కాంలో 14 రోజుల పాటు- రిమాండ్ విధించడంతో కాకాణి నెల్లూరు సెంట్రల్ జైలులో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆయన తరపు న్యాయవాదులు బెయిల్ కావాలంటూ ఈరోజు ఐదో అదనపు జిల్లా మెజిస్ట్రేట్ కోర్టులో బెయిల్ పిటిషన్ వేశారు. ఈ కేసును న్యాయస్థానం ఈనెల 5కు వాయిదా వేసింది. అలాగే కాకాణిని కస్టడీలోకి తీసుకుని విచారించాల్సి అవసరం ఉందని, ఈ కేసులో ఇప్పటికే చాలా మంది నిందితులు, సాక్షుల వద్ద నుంచి సమాచారాన్ని సేకరించామని, వీటిన్నింటిపై కాకాణిని విచారించాల్సి ఉందంటూ కస్టడీ కోరారు పోలీసులు. ఆ కస్టడీ పిటిషన్‌పై దాదాపు మూడు గంటల పాటు- ప్రభుత్వ న్యాయవాదులు, కాకాణి తరపు న్యాయవాదుల మధ్య వాదనలు జరిగాయి. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును ఈనెల 5కు వాయిదా వేసింది. కచ్చితంగా కాకాణిని కస్టడీకి ఇచ్చే అవకాశం ఉందని పోలీసుశాఖ అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. కాకాణికి కస్టడీకి తీసుకుంటేనే ఈ కేసులో పూర్తిస్థాయిలో విచారణ చేయగలిగే అవకాశం ఉందని పోలీసులు చెబుతున్నారు. కాగా.. క్వార్జ్ అక్రమ తవ్వకాలు, అక్రమ రవాణా, నిబంధనలకు విరుద్ధంగా పేలుడు పదార్థాల వినియోగం కేసులో మాజీ మంత్రి కాకాణిని గత నెలలో బెంగళూరు సమీపంలో పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో కాకాణి ఏ4గా ఉన్నాయి. ఈ కేసు విచారణకు రావాలంటూ కాకాణికి పలుమార్లు పోలీసులు నోటీ-సులు ఇచ్చినప్పటికీ పట్టించుకోలేదు. కేసు నమోదైన తర్వాత తాను ఎక్కడికి పోనని.. నెల్లూరులోనే ఉంటానని, విచారణకు సహకరిస్తానని చెప్పిన ఆయన.. ఆ తరువాత అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. అంతేకాకుండా ముందస్తు బెయిల్ కోసం హైకోర్టు, సుప్రీం కోర్టులో పిటిషన్లు వేసినప్పటికీ అక్కడ కూడా కాకాణికి ఎదురుదెబ్బే తగిలిలింది. దాదాపు 55 రోజులుగా పరారీలో ఉన్న కాకాణి ఎట్టకేలకు పోలీసులకు చిక్కాడు.

# బుగ్గమఠం భూములపై ప్రభుత్వానికి సుప్రీం నోటీసులు

**న్యూఢిల్లీ,జూన్ 3(సమయజ్యోతి):**

బుగ్గమఠం భూముల వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చింది. బుగ్గమఠం భూముల అంశంపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను సోమవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సంజరు కరోల్, జస్టిస్ సతీష్ చంద్ర శర్మతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వానికి ధర్మాసనం నోటీ-సులు జారీ చేసింది. వారం రోజుల్లోగా పెద్దిరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై సమాధానం చెప్పాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రభుత్వం ఇచ్చిన కౌంటర్ పై వారం రోజుల్లోగా పిటిషనర్ రిజయిండర్ దాఖలు చేయాలని ధర్మాసనం గడువు ఇచ్చింది. అప్పటివరకు భూములపై యధాతథ స్థితి కొనసాగించాలని సుప్రీం ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.

# వైసీపీ నేతలకు తొలి వర్ధంతి శుభాకాంక్షలు

### మంత్రి వాసంశెట్టి
### సుభాష్ ఎద్దేవా

**అమరావతి,జూన 3(సమయజ్యోతి):**

వైసీపీ నేతలకు వైసీపీ పార్టీ మొదటి వర్ధంతి శుభాకాంక్షలు అంటూ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఎద్దేవా చేశారు. జగన్ వ్యాఖ్యలపై మంత్రి స్పందించారు. జగన్ బ్రతుకే వెన్నుపోటుతో ప్రారంభించారన్నారు. కొండా సురేఖను జగన్ పట్టించుకోలేదని.. వెన్నుపోటు-దారుడుగా ప్రత్యేక స్థానం జగన్ కే సొంతం అని విమర్శించారు.. చెల్లిని, తల్లిని అధికారంలోకి రాగానే బయటకు గెంటేయడం వెన్నుపోటు కాదా? అని ప్రశ్నించారు. బుడమేరు ఏంటనేది కూడా తెలీకుండా అపహాస్యం పాలయ్యారని.. వైసీపీ బ్యానర్ వివాదం పై రామచంద్రాపురంలో కం÷-లపైంట్ ఇచ్చామన్నారు. సెక్షన్ 505, 504 ల గురించి తెలీదా... బ్యానర్ వెంటనే తీయకపోతే.. శిక్షకు గురౌతారని చెప్పారు.. ఎస్సీ, ఎస్టీ పథకాలు తీసేసి బడుగు బలహీన వర్గాల వెన్నుపోటు-దారుడు జగన్ కాదా కల్తీ మద్యాన్ని అందించి ప్రజల ప్రాణాలతో ఆడుకోవడం నిజం కాదా అని విమర్శించారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందని.. శవ రాజకీయాలు, డైవర్షన్ పాలిటిక్స్ వైసీపీ కి వెన్నతో పెట్టిన విద్య అంటూ మంత్రి వాసం శెట్టి సుభాష్ ఆరోపించారు. లోకేష్ తో పది నిమిషాలు జగన్ డిబేట్ లో కూర్చోగలరా? డిబేట్ లో జగన్ కు ఉన్న నాలెడ్జ్ ఎంతో తేలిపోతుందన్నారు. విజయసాయి రెడ్డి వైసీపీ నుంచి వచ్చి అప్రూవర్ గా మారరని.. వైసీపీ ఇంఛార్జ్ లు, కార్యకర్తలకు అనవసరపు బ్యానర్లు పెట్టి శిక్షల పాలవ్వద్దని విన్నవించారు. భిక్షగాడి అవతారం ఎత్తి బాబ్బాబు అని అడుక్కుంటు-న్నారని.. జగన్ మానసిక స్థితి బాగోలేదన్నారు.. తుని రైలు ఘటనపై గత ప్రభుత్వ హయాంలో కులాల మధ్య కుంపటి పెట్టారని ఆరోపించారు.

# కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఆకస్మిక తనిఖీలు

## పశువుల అక్రమ రవాణా నివారణ, పోలీస్ స్టేషన్ల పనితీరుపై పరిశీలన

**కరీంనగర్ సమయజ్యోతి**

కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం సోమవారం అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పశువుల అక్రమ రవాణా నివారణకు కమాన్పూర్ వద్దేపల్లి, మొక్కుంపూర్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను ఆయన తనిఖీ చేశారు.

**చెక్ పోస్టుల వద్ద తనిఖీలు:**

చెక్ పోస్టుల వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని పోలీస్ కమీషనర్ ఆరాతీశారు. వారు చేస్తున్న తనిఖీల తీరును పరిశీలించి, తనిఖీలకు సంబంధించిన వాహన వివరాల నమోదు మరియు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా చెక్ పోస్టు విధుల్లో ఉన్న సిబ్బందికి వాహన తనిఖీల గురించి బ్రీఫింగ్ ఇచ్చారు. రాత్రి సమయాల్లో అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత రక్షణ పాటిస్తూ విధులు నిర్వహించాలని సూచించారు. బారికేడింగ్‌ను సరైన క్రమ పద్ధతిలో అమర్చుకోవాలని తెలిపారు. అలాగే, రేడియం రిఫ్లెక్టింగ్ జాకెట్లు ధరించాలని, టార్చ్ లైట్, ఎల్.ఈ.డి. బ్యాటన్ వంటి పరికరాలను రాత్రి సమయాలలో తప్పనిసరిగా వాడాలని ఆదేశించారు. ప్రతి భారీ మరియు అతి భారీ వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని స్పష్టం చేశారు.

**పోలీస్ స్టేషన్ల తనిఖీలు:**

చెక్ పోస్టుల తనిఖీల అనంతరం, పట్టణంలోని కరీంనగర్ ఒకటవ, రెండవ మరియు మూడవ పోలీస్ స్టేషన్లను సైతం కమీషనర్ గౌస్ ఆలం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అర్ధరాత్రి పోలీస్ స్టేషన్లలో హాజరులో ఉన్న సిబ్బందిని ఆరాతీశారు. డయల్ 100 ద్వారా అందిన ఫిర్యాదులు, వాటి నమోదు తీరు, మరియు సిబ్బంది స్పందించిన తీరుపట్ల ఆరా తీశారు. వివిధ నేరాల్లో పట్టుబడి, పోలీస్ స్టేషన్ల ఆవరణలో ఉన్న వాహనాలపై కూడా వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాత్రి సమయాల్లో పోలీస్ స్టేషన్లలో విధుల్లో ఉండే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు.





# కరీంనగర్ రూలర్ సిఐ గా నిరంజన్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ

**కరీంనగర్ సమయజ్యోతి**

ఎమ్మార్పీఎస్ కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో కరీంనగర్ రూరల్ నూతన సిఐ గా నిరంజన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించడం వల్ల ఎమ్మార్పీఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గాలిపెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛని ఇవ్వడం జరిగింది అలాగే కరీంనగర్ మండల్ లో జరుగుతున్న దళితుల సమస్యల పైన మరియు ఎస్సీ ఎస్టీ అట్రాక్సిటీ కేసుల పైన దళితులకు త్వరగా న్యాయం జరగాలని చూడాలని సిఐ ని కోరడం జరిగింది

ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ గోష్కి శంకర్ అంబేద్కర్ యువజన సంఘం మాజీ గ్రామ అధ్యక్షులు గాలి పెల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.




# తుమ్మలపల్లి రెవెన్యూ సదస్సులు పాల్గొన్న ఎమ్మార్వో

**చండూరు జూన్ 3 (సమయజ్యోతి):**

చండూరు మండలంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి కార్యక్రమం తుమ్మలపల్లి, కుమ్మదానిగూడెం రెవిన్యూ గ్రామాలలో తహశీల్దార్ కిరణ్మయి, డిప్యూటీ తాసిల్దార్ నిర్మలా ప్రారంభించారు.ఇట్టి గ్రామసభలను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొరిమి ఓంకారము సందర్శించి భూ సంబంధిత సమస్యలు వున్న రైతులు తమ సమస్యలు వ్రాతపూర్వకంగా తెలియచేయాలని కోరారు. ఇట్టి కార్యక్రమము లో ఏఎంసి వైస్ చైర్మన్ పోలు వెంకట్ రెడ్డి, మాజి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శుజావుద్దీన్, పల్లె వెంకన్న, మార్కెట్ డైరక్టర్ భూతరాజు ఆంజనేయులు, మాజి సర్పంచ్ అబ్బనబోయిన లింగయ్య, మాజి ఎంపీటీసీ ఇరిగి రాజు, ఎఫ్ ఎస్ సి ఎస్ డైరక్టర్ కట్ట బిక్షం,తుమ్మలపల్లి దేవస్థానం చైర్మన్ గునురెడ్డి రామలింగారెడ్డి, మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,ఇద్దయ్య తదితరులు పాల్గొన్నారు.



# వందరోజుల ప్రణాళికలో భాగంగా అవగాహన ర్యాలీ

**చండూరు జూన్ 3(సమయజ్యోతి):**

నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వందరోజుల ప్రణాళికలో భాగంగా సోమవారం పురపాలక కార్యాలయం నుంచి బస్టాండు మీదుగా ర్యాలీ నిర్వహించారు మున్సిపల్ కమిషనర్ పుష్పలత పాల్గొని వారు మాట్లాడుతూ వంద రోజుల ప్రణాళికలో పారిశుద్ధం,పట్టణ అభివృద్ధి, నీటి సమస్యలకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్,ఈఈ, వార్డు ఆఫీసర్స్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# సీఎం ఇంటి ముట్టడించైన రైతుల పంట రుణమాఫీ అమలు సాధించాలి : కాసాల

**చండూరు జూన్ 3 ( సమయజ్యోతి):**



ప్రతి రైతుకు రెండు లక్షల పంట రుణమాఫీ అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం మాట ఇచ్చి రైతులను దగా చేసిందని సీఎం ఇల్లు ముట్టడించైనా రైతు పంట రుణమాఫీ అమలు సాధించాలని భారతీయ జనతా కిసాన్ మోర్చా నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు కాసాల వెంకట్ రెడ్డి అన్నారు. చండూరులో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పిన మాటలు నమ్ముకొని చాలామంది రైతన్నలు తమ యొక్క పంట రుణాలు రెన్యువల్ చేసుకోకుండా ఉండిపోయారని, దీంతో రైతుల యొక్క పంట రుణ భారం బ్యాంకుల్లో పెరిగిపోతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పూర్తిస్థాయిలో రైతు పంట రుణమాఫీ అమలు అయ్యేవరకు రైతులు తమ యొక్క గళం మూగ పోవద్దని రైతులంతా ఏకం కావలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# భూభారతి చట్టం రైతుల చుట్టం

**చండూరు/సంస్థాన్ నారాయణపురం జూన్ 3 (సమయజ్యోతి):**

భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశానుసారం మంగళవారం నుండి 20 తేదీ వరకు 18 రోజులపాటు గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారు. ధరణి పోర్టర్ లో పరిష్కారం కానీ సమస్యలను రెవిన్యూ సదస్సులలో రైతులు దరఖాస్తు పెట్టుకోవాలని సమస్యలను గుర్తించి అధికారులు పరిష్కారము చేసే విధంగా కృషి జరుగుతుందని చెప్పారు. అదేవిధంగా సాదా బైనామా కు పరిష్కారం చూపుతున్నారని భూ యజమానులు వీటిని సద్వినియోగపరుచుకోవాలని కోరనైనది. ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు హక్కుల రికార్డులలో తప్పుల సవరణ అవకాశము తెలంగాణ ప్రభుత్వం కల్పించడం జరిగిందని ఇట్టి కార్యక్రమాన్ని యావత్ తెలంగాణ రైతాంగం సద్వినియోగం చేసుకోవాలని డిసిసి ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం గుడిమల్కాపురం గ్రామం లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కరంటూత్ శ్రీనివాస్ నాయక్, డిసిసి కార్యదర్శి ముద్దంగుల నరసింహ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మన్నె నర్సింహారెడ్డి, మన్నె శ్రీనివాసరెడ్డి,మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి సుగుణమ్మ,మండల సెక్రెటరీ కురుమిద్ద గోపాల్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఉడుగు సందీప్ గౌడ్, సయ్యద్ సాహెబ్,పల్లె నాగరాజు,ఏనుగు రఘుపతి రెడ్డి,చిలువేరు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ట్రబుల్ షూటర్, మాజీ మంత్రి, సిద్ధిపేట మ్మెల్యే తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలు

## - బి ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకులు: ఎం డి. మేరాజ్ ఖాన్ ఆధ్వర్యంలో

**పటాన్చెరు/ సమయజ్యోతి :**

మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలు ను బి ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకులు ఎం.డి మేరజ్ ఖాన్ ఆధ్వర్యంలో పెద్ద కంజర్ల పరిధిలోని అనాధ ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనాధ పిల్లల తో కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మేరాజ్ ఖాన్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ నాయకుడు పోరాటాల వీరుడు రాష్ట్రం కోసం, రాష్ట్ర ప్రజల బాగు కోసం రాత్రింబగళ్ళు కష్టపడే శ్రమజీవి హరీష్ అన్న అని అన్నారు, ప్రతి ఇంటికి పెద్ద కొడుకై వాళ్ళ కష్టాల్లో పాలు పంచుకునే నాయకుడు అని జనం గుండెల్లో జనహృదయ నేతగా పేరు పొందిన నేత హరీష్ అన్న అని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా తెలంగాణ లోని చెరువులు, కుంటలు నింపిన అపార భగీరథుడు అని అన్నారు.. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ వి నాయకులు రామకృష్ణ ముదిరాజ్, సురేష్, నాని, వసీమ్, మొయిజ్, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.





# రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి

## భూభారతి చట్టంతో భూ సమస్యల శాశ్వత పరిష్కారం

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ బ్యూరో సమయజ్యోతి**



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని, భూ సమస్యలు ఉన్న ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు.

మంగళవారం కరీంనగర్ రూరల్ మండలం దుర్శెడు ప్రాథమిక పాఠశాలలో, కొత్తపల్లి మండలం ఆసిఫ్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన భూభారతి గ్రామ రెవెన్యూ అవగాహనా సదస్సుల్లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ఇప్పటికే జిల్లాలోని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన మండలం సైదాపూర్ లో, అన్ని మండల కేంద్రాలలో రెవెన్యూ అవగాహన సదస్సులు విజయవంతంగా నిర్వహించామని, ప్రజల నుండి భూ సమస్యల అర్జీలు స్వీకరించామని అన్నారు. ఆయా సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను రెవిన్యూ అధికారులు పరిష్కరిస్తున్నారని తెలిపారు. ఇదే విధంగా జూన్ 20వ తేదీ వరకు అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నామని, భూ సమస్యలున్న ప్రజలు ఈ రెవెన్యూ సదస్సులకు హాజరై దరఖాస్తు సమర్పించాలని సూచించారు. ఆసిఫ్ నగర్, దుర్శెడు గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో ప్రజలు భూ సమస్యలకు సంబంధించిన అర్జీలను సమర్పించారు. అర్జీదారుల సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు, అధికారులకు కొన్ని సూచనలు, సలహాలు ఇచ్చారు. రెవెన్యూ అధికారులు ప్రజల దరఖాస్తులను స్వీకరించి, వెంటనే రసీదులు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. సకాలంలో సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ సదస్సులో హెల్ప్‌డెస్క్, రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించి, రైతుల భూసమస్యల దరఖాస్తులను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీకిరణ్, తహసీల్దార్లు ఎన్.రాజేష్, ఆర్.వెంకటలక్ష్మి, రెవిన్యూ సిబ్బంది, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.



# రైతులకు పత్తి విత్తనాల పంపిణీ కార్యక్రమం

**చండూరు జూన్ 3 (సమయజ్యోతి):**

నాణ్యమైన విత్తనం రైతన్న నేస్తం కార్యక్రమంలో భాగంగా చండూరు మండల బంగారిగడ్డ గ్రామంలో క్లస్టర్ రైతు వేదికలో మంగళవారం నిర్వహించబడిన రైతు సదస్సు లో మండలంలోని ప్రతి రెవెన్యూ గ్రామానికి ముగ్గురు రైతుల చొప్పున వరి, పెసర మినికిట్స్ పంపిణీ చేశారు ఇందులో భాగంగా 32 మంది రైతులకు వరి 10 కేజీలు 16 మంది రైతులకు, పెసర మూడు కేజీలు చొప్పున విత్తనాల పంపిణీ చేశారు కార్యక్రమంలో చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోలు వెంకట్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూతరాజు ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొరిమి ఓంకారం,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నలపరాజు రామలింగయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కడారి నరసింహ,ఎఫ్ ఏ సి ఎస్ డైరెక్టర్ కట్ట బిక్షం,కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు మహమ్మద్ సజావుద్దీన్, తాజా మాజీ ఎంపిటిసి, పల్లె వెంకన్న, తాస్కానిగూడెం మాజీ సర్పంచ్ అబ్బనబోయిన లింగయ్య యాదవ్, మాజీ ఎంపీటీసీ ఇరిగి రాజు, మాజీ సర్పంచ్ మేకల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు ఇందిరమ్మ గృహ కమిటీ సభ్యులు కురుపాటి గణేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సరికొండ ముత్యాలు,అగ్రికల్చర్ ఏవో, అగ్రికల్చర్ ఏఈఓ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులు,తదితరులు పాల్గొన్నారు...



# అన్ని ప్రాంతాల్లో సమగ్రాభివృద్ధి

## దళిత, గిరిజనుల పురోగతికి ప్రాధాన్యం

### కౌలురైతులకు అండగా నిలవాలి

**విజయవాడ,జూన్3(సమయజ్యోతి):**

సమాజంలో అన్ని తరగతుల ప్రజలు, వివిధ సామాజిక వర్గాలు అభివృద్ధి చెందితే సమ్మిళిత అభివృద్ధి అవుతుంది. అన్నివర్గాల సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలి. ముఖ్యంగా కేవలం పెన్షన్ల పంపిణీ, కిలో రూపాయి బియ్యం వంటివే అభివృద్ధి కావు. ఇవి ఓ రకంగా అభివృద్ధిని దెబ్బతీసేవిగానే చూడాలి. సంక్షేమంతో పాటు అభివృద్ధి జరిగినప్పుడే ఆర్థిక పురోగతి సాధ్యం.ఆంధ్రప్రదేశ్‌లో 17 శాతం దళితులు, 6 శాతం గిరిజనులు, 9 శాతం మైనారిటీలు, 47 శాతం బి.సిలు ఉన్నారు. సబప్లాన్ ఉన్నప్పటికి దళితులు, గిరిజనుల అభివృద్ధి ఆశించిన విధంగా లేదు. డెల్టా ప్రాంతాలలో దళితులకు కనీసం స్మశానాలు కూడా లేని ఎన్నో గ్రామాలు ఉన్నాయి. గిరిజన ప్రాంతాలలో వైద్య సదుపాయాలు అందక కిలోమీటర్ల దూరం నడచి వెళుతున్నారు. ఇవన్నీ పట్టింపులేని అంశాలుగా మారాయని లెఫ్ట్ నేతలు మండిపడుతున్నారు. ÷ూష్ట్రంలో సహజ వనరులను ఉపయోగించుకొని సుస్థిర అభివృద్ధి సాధించాల్సిన అవసరం ఉందని సిపిఐ నేత రామకృష్ణ అన్నారు. సహజ వనరులు దోపిడీ చేయడానికి అభివృద్ధి పేరుతో పర్యావరణ విధ్వంసానికి ప్రయత్నం జరుగుతున్నది. రాష్ట్రంలో కడప జిల్లాతో సహా అనేక ప్రాంతాలలో జరుగుతున్న మట్టి,యేరునియం తవ్వకాలు దీనికి ఒక ఉదాహరణ. ఉత్తరాంధ్రలో బాక్సైట్ గనులను దోపిడీ చేయడానికి కొందరు ప్రయత్నిస్తున్నారు. ఇసుక మాఫియా ప్రకృతిని, నదులను నాశనం చేస్తున్నది. అటవీ ప్రాంతాన్ని విధ్వంసం చేస్తున్నారు. రాష్ట్రంలో అటవీ ప్రాంతం 19 శాతం మాత్రమే ఉన్నది. పర్యావరణ సమతుల్యానికి 33 శాతం అడవులు అవసరం. ప్రకృతి వనరులను కాపాడుకొంటూ భావితరాలకు ఉపయోగపడే విధంగా సుస్థిర అభివృద్ధి కొనసాగించాలి. భూసమస్యలపై నియమించిన కోనేరు రంగారావు కమిటీ సిఫార్సులు అమలు జరగలేదు. భూ కేంద్రీకరణ కొనసాగుతూనే ఉన్నది. భూ పంపిణీ గురించి ప్రభుత్వాలు మాట్లాడడం లేదు. ల్గ÷తు ఆత్మహత్యలు కొనసాగుతున్నాయి. ఆత్మహత్యలు చేసుకున్న వారిలో కౌలు రైతులే ఎక్కువ. 2011లో చేసిన కౌలు రైతుల రక్షణ చట్టం కౌలు రైతుల ప్రయోజనాలను కాపాడలేక పోయింది. భూయజమానులు కౌలు రైతులతో రాత పూర్వక ఒప్పందానికి సిద్ధంగా లేరు. రైతు భరోసా పథకం కూడా కౌలు రైతులకు ఉపయోగకరంగా లేదు. దళితులు, గిరిజనులు మొదలగు సామాజిక వర్గాల అభివృద్ధి భూ సమస్యతో ముడిపడి ఉన్నది. విద్యారంగంలో రెండు సమాంతర వ్యవస్థలు కొనసాగుతున్నాయి. బడికి వెళ్లే 70 లక్షల మంది పిల్లలలో 38 లక్షల మంది ప్రభుత్వ పాఠశాలలో, 32 లక్షల మంది ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలను, ప్రభుత్వ విద్యారంగాన్ని పటిష్ట పరచాలి. 'అమ్మ ఒడి' వంటి పథకాలు విద్యా రంగంలో మౌలిక మార్పులకు దోహదపడవు. ఉన్నత విద్యారంగం, ఇంటర్ విద్యను మార్కెట్ శక్తుల నుంచి విముక్తి చేయాలన్న సూచనలు ఉన్నాయి. వైద్య, ఆరోగ్య రంగంలో రాష్ట్రంలో 1134 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 21 బోధన ఆస్పత్రులు, ఏరియా ఆస్పత్రులు పని చేస్తున్నాయి. ప్రభుత్వ ఆస్పత్రులలో మౌలిక వసతులు, డాక్టర్ల కొరత సమస్యలు వున్నాయి. ఆరోగ్యశ్రీ ఉన్నప్పటికీ ప్రజలకు ఉపశమనం లేదు. ప్రభుత్వం ఆస్పత్రులను పటిష్ట పరచాల్సి ఉంది. ÷ూష్ట్రంలో సమగ్రాభివృద్ధి సాధించాలంటే వివిధ ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేయాలి.

# తొలకరితో సాగుకు రైతుల సన్నద్ధం

### విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలి

**కర్నూలు,జూన్3(సమయజ్యోతి):**

ఖరీఫ్ సీజన్ ఈ నెల నుంచే ప్రారంభం అవుతుంది. తొలకరి వర్షాలు పడడంతో రైతులు ఖరీఫ్ సేద్యాన్ని ప్రారంభించేందుకు రంగంలోకి దిగారు. ఇంకా ధాన్యం అమ్ముడు పని రైతులు అలు అసర్థలు పడుతూనే కొత్త సాగుకు సిద్దపడుతున్నారు. పంటల సాగు నిమిత్తం పెట్టుబడుల కోసం రైతుల వేట ప్రారంభం అవుతుంది.ఖరీఫ్ సీజన్ ఒకే సారి ప్రారంభం కావడంతో రైతులకు ఏటా భారం పడుతుంది. వ్యవసాయానికి సంబంధించి జూన్ నెల రైతులను కలవర పెడుతుంది. ఖరీఫ్ సీజన్ ఈ సమయంలోనే ప్రాంభం అవుతుంది. తొలకరి చినుకుల రాకతో పొలం పనులు ప్రారంభం అవుతాయి. ఇప్పటికే కురిసిన ముందస్తు వర్షాలతో రైతులు వేసవి దుక్కుల పనుల్లో నిమగం అయ్యారు. రాయలసీమలో సబ్సిడీ వేరుశనగ విత్తనకాయలకు సంబంధించి రిజస్ట్రేషన్ పనులు మొదలయ్యాయి. గతేడాది సరిగా పంటలు చేతికందక పెట్టుబడులు కూడా చేతికి రాలేదు. ఉద్యానవన రైతులు కూడా దిగుబడులు రాక నష్టాలను చవిచూశారు. ఈ నేపథ్యంలో రైతుల చేతిలో చిల్లిగవ్వలేకుండానే వ్యవసాయ పనులను ప్రారంభించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. విత్తనాలు, పురుగు మందుల కొనుగోలు, పొలం పనులు, కూలీలు ఇతరత్రా వాటికి ఎకరాకు రూ.30వేల వరకు పెట్టు-బడులు ఖర్చు చేయాల్సి ఉంది. చేతిలో చిల్లిగవ్వ లేక రైతులు పంట సాగుకోసం అప్పులు చేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఇక అన్నదాత సుఖీభవ అమలు కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఇప్పటి వరకు రైతుకు ఎలాంటి సాయం అందలేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఖరీఫ్ పెట్టు-బడి రాయితీ కింద ఎకరాకు రూ.20వేలు సాయం అందించి పంట సాగును ప్రోత్సహించాలని రైతులు కోరుతున్నారు.

# అభివృద్ధిని తట్టుకోలేకే వెన్నుపోటు దినం

### ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు

**భీమవరం,జూన్3(సమయజ్యోతి):**

మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, వైసీపీ నేతలపై ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి ప్రజలకు కనిపించకూడదనే వైసీపీ నేతలు వెన్నుపోటు దినం చేస్తున్నారని మండిపడ్డారు. పశ్చిమగోదావరి జిల్లాలో మంతెన రామరాజు మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. వెన్నుపోటు జగన్మోహన్‌రెడ్డి తాతా రాజారెడ్డి దగ్గర నుంచే ప్రారంభమైందని ఆరోపించారు. బీసీల దగ్గర నుంచి మైన్స్ రాజారెడ్డి లాక్కోవడం, బాబాయిని హత్య చేయడం అనేది వెన్నుపోటు- అనరా అని ప్రశ్నించారు. బాబాయ్, చెల్లి, కుటు-ంబ సభ్యుల విషయంలో జగన్మోహన్‌రెడ్డి వెన్నుపోటు- పొడిచారని ఆరోపించారు. సంవత్సరం క్రితం ఆంధప్రదేశ్‌లో దారుణమైన వాతావరణం ఉందని తెలిపారు. రెండున్నర సంవత్సరాల్లో రాష్ట్రంలో అభివృద్ధి చేసి చూపిస్తామని మంతెన రామరాజు పేర్కొన్నారు.

# సైకోలను సిద్ధం చేస్తున్న జగన్

### మండిపడ్డ ధూళిపాళ్ల నరేంద్ర

**అమరావతి,జూన్3(సమయజ్యోతి):**

జగన్ మరోసారి సైకోలను మానసికంగా సిద్ధం చేస్తున్నారని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పులివెందుల శాసనసభ్యుడు వైఎస్ జగన్ తెనాలి పర్యటనలో పోలీసు వాహనం మీద ఎక్కి వికృత చేష్టలకు పాల్పడిన సైకో అని వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి పైశాచిక సైకోలకు మద్దతు పలకడానికి వెళ్లేందుకు సిగ్గుండాలని ఫైర్ అయ్యారు. ప్రజలు దిక్కరించినా జగన్ వైఖరిలో మార్పు లేదన్నారు. జగన్ లాంటి వ్యక్తులు ప్రజల్లో తిరిగే నైతిక హక్కు, ప్రజాస్వామ్యంలో ఉండే హక్కు లేదన్నారు. జగన్ 2.0 చూపిస్తానంటూ సైకోలను ఉసిగొల్పి అరాచకాలను మళ్ళీ మొదలెట్టే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. పోలీసుల వాహనం మీద హాల్‌చల్ చేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ధూళిపాళ్ల నరేంద్ర డిమాండ్ చేశారు.

# మచిలీపట్నంలో 'భైరవం' టీమ్ సందడి

**మచిలీపట్నం,జూన్3(సమయజ్యోతి):**

మచిలీపట్నంలో 'భైరవం' టీమ్ సందడి చేసింది. నటులు మంచు మనోజ్, నారా రోహిత్, దర్శకుడు విజయ్ కనకమేడల పట్టణానికి వచ్చారు. బీచ్ ఫెస్టివల్ సందర్భంగా మంగళవారం ఉదయం నిర్వహించిన 2కె రన్‌ను మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ బాలశౌరితో కలిసి వారు ప్రారంభించారు. పట్టణంలోని కోనేరు సెంటర్ నుంచి లక్ష్మీ టాకీస్ వరకు రన్ కొనసాగింది. సినీ నటులను చూసేందుకు స్థానికులు ఎగబడ్డారు. ఈ సందర్భంగా మంచు మనోజ్ మాట్లాడుతూ మచిలీపట్నం రావడం ఆనందంగా ఉందన్నారు. ఇక్కడ పోర్టు నిర్మిస్తున్న సీఎం చంద్రబాబుకు సెల్యూట్ అని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధికి పర్యాటకశాఖ కీలకమని నారా రోహిత్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఎస్పీ ఆర్.గంగాధర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ రాక్షస పాలనకు తెరదించి ఏడాది

- ఐదేళ్ల మోసానికి ప్రాయశ్చిత్తం చేసుకోవాలి
- వెన్నుపోటు దినమంటూ కొత్తనాటకాలు వద్దు
- మంత్రి అనగాని సత్యప్రసాద్



**అమరావతి,జూన్3(సమయజ్యోతి):**

వెన్నుపోటు దినమంటూ జగన్ కొత్త నాటకానికి తెరలేపారని మంత్రి అనగాని సత్యప్రసాద్ మండిపడ్డారు. ఐదేళ్లు ప్రజలకు చేసిన మోసానికి జగన్ ప్రాయశ్చిత్తం చేసుకోవాలని సూచించారు. జూన్ 4న వైకాపా నేతలు పశ్చాత్తాప దినంగా నిర్వహించుకోవాలని సూచించారు. కూటమి ప్రభుత్వ పాలన చూసి ఆ పార్టీ నేతలు ఓర్వలేకపోతున్నారు. అలవాటు ప్రకారం అసత్యాల ప్రచారమే పనిగా పెట్టుకున్నారు. తల్లి, చెల్లిని వెన్నుపోటు పొడిచిన జగన్‌ను ప్రజలు నమ్మట్లేదు. ఇదే వైఖరి కొనసాగితే వైకాపా పరిస్థితి గుండుసున్నానేనని అనగాని విమర్శించారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై మంత్రి అనగాని సత్యప్రసాద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసీపీ రాక్షస పాలనకు సరిగ్గా ఏడాది క్రితం ప్రజలు ముగింపు పలికారని మంత్రి అనగాని సత్యప్రసాద్ వ్యాఖ్యానించారు. ప్రజలను వేధించిన సైకో నేతకు చాచి కొట్టినట్లు బుద్ది చెప్పారని అన్నారు. ఐదేళ్ల పాటు- ప్రజలకు చేసిన మోసానికి జగన్మోహన్‌రెడ్డి నిజానికి ప్రాయశ్చిత్తం చేసుకోవాలని.. కానీ వెన్నుపోటు- దినమంటూ డ్రామాలు ఆడుతున్నారని మంత్రి అనగాని సత్యప్రసాద్ ఎద్దేవా చేశారు. మంగళవారం అమరావతిలో మీడియాతో మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడారు. ఈ సందర్భంగా జగన్, వైసీపీ నేతలపై షాకింగ్ కామెంట్స్ చేశారు. ప్రజలు చారిత్రక తీర్పు ఇచ్చిన జూన్ 4వ తేదీని వైసీపీ నేతలు పశ్చాతాప దినంగా జరుపుకోవాలని హితవు పలికారు. కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలకు జరుగుతున్న మేలును చూసి వైసీపీ నేతలు ఓర్వలేకపోతున్నారని.. అందుకే అలవాటు- ప్రకారం అబద్దాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తల్లికి, చెల్లెళ్లకే వెన్నుపోటు- పొడిచిన జగన్‌ను ప్రజలు ఎలా నమ్ముతారని ప్రశ్నించారు. ఆయన ఇదే వైఖరితో కొనసాగితే వైసీపీ పరిస్థితి గుండుసున్నాకు చేరుకుంటుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ విమర్శలు చేశారు. గంజాయి అమ్మే రౌడీ మూకలను పరామర్శించేందుకు తెనాలి వెళ్లిన జగన్ సిగ్గుపడాలి అని మంత్రి అనగాని సత్యప్రసాద్ వ్యాఖ్యలు చేశారు. తొమ్మిది కేసులు ఎదుర్కొంటున్న జాన్ విక్టర్ అమాయకుడైన అడ్వకేట్ అంటూ చెప్పడం జగన్‌కే చెల్లిందన్నారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ రౌడీ మూకలతో దాడులు చేయించడమే రాజకీయంగా నడిపిన వ్యక్తి జగన్ అంటూ విరుచుకు పడ్డారు. గత ఎన్నికల్లో జగన్ రౌడీ రాజకీయానికి చెంప చెళ్లుమనిపించినా.. క్రిమినల్ బుద్ధి అయితే ఇంకా మారలేదన్నారు. డ్రైవర్ సుబ్రమణ్యం కుటు-ంబాన్ని కనీసం పరామర్శించని జగన్.. గంజాయి ముఠా వద్దకు మాత్రం పరిగెత్తుకొని వెళ్లారంటూ ఫైర్ అయ్యారు. జగన్‌కు తెలిసిందల్లా అరాచకం, బెదిరింపులు, అవినీతి, విధ్వంసం మాత్రమే అంటూ మంత్రి అనగాని సత్యప్రసాద్ మండిపడ్డారు.

# చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత లేదు

### చీప్ పాలిటిక్స్‌లో ఆరితేరిన జగన్-జగన్ వ్యాఖ్యలపై మంత్రుల మండిపాటు

**అమరావతి,జూన్3(సమయజ్యోతి):**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని ఉద్దేశించి మాజీ సీఎం వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలపై మంత్రులు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సీఎం చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదంటూ ఫైర్ అయ్యారు. మంత్రి సవిత మాట్లాడుతూ.. జగన్ ఒక రంగుల రెడ్డి అని.. ఆయనవి చీప్ పాలిటిక్స్ అంటూ విరుచుకుపడ్డారు. తల్లిని, చెల్లిని మోసం చేసింది జగన్ అని వ్యాఖ్యలు చేశారు. గతంలో ఏపీని గంజాయి రాష్ట్రంగా మార్చారని.. గత 5 ఏళ్లలో దళితులపై దాడులు ఎలా చేశారో చూశామన్నారు. జగన్ రౌడీ షీటర్‌లను పరామర్శించడం అంటే అరాచకాలను ప్రోత్సహించడమే అని అన్నారు. జగన్ ఖబడ్దార్.. మీకు చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత లేదని హెచ్చరించారు.అన్నమయ్య జిల్లాలో డ్యాం కొట్టుకుపోయి 42 మంది చనిపోతే ఎందుకు పరామర్శించ లేదని ప్రశ్నించారు. తల్లికి, చెల్లికి వెన్నుపోటు- పొడిచింది జగన్ కాదా అని ప్రశ్నించారు. ప్రజలు ఎందుకు బుద్ధి చెప్పారో ఇప్పటికైనా తెలుసుకోవాలని హితవుపలికారు. వైఎస్ వివేకాను చంపితే వాళ్ళకు ఎందుకు న్యాయం చేయలేదని నిలదీశారు. ఎన్నికల హామీలు ఎన్ని అమలు చేశారో చర్చకు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. రైతులను జగన్ ఎలా మోసం చేశారో తెలుసన్నారు. పింఛన్‌ను రూ. 3 వేల నుంచి రూ. 4 వేలకు ఒకేసారి పెంచామని.. దేశంలో ఇంత పెద్ద ఎత్తున పింఛన్ ఇచ్చే ప్రభుత్వం ఎక్కడ ఉందో చూపించు అంటూ జగన్‌కు సవాల్ విసిరారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. జగన్ నీ భూ చట్టాలను రద్దు చేశాం. నీ హయంలో ఎన్ని లక్షల ఎకరాలు అక్రమాలు చేశారో.. ఇప్పుడు బయటికి వస్తున్నాయి' అని తెలిపారు. రాయలసీమను అభివృద్ధి చేసింది చంద్రబాబు నాయుడు అని చెప్పుకొచ్చారు. కడపలో స్టీల్ ఎ÷-లాంట్ నిర్మాణం ప్రారంభం కానుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లు ధ్వంసం చేశారని మండిపడ్డారు. అమ్మ ఒడి పథకం ద్వారా ఎంత మందికి ఇచ్చావు జగన్ అంటూ ప్రశ్నించారు. తాము తల్లికి వందనం కింద ఎంత మంది పిల్లలు ఉన్నా రూ.15 వేలు ఇస్తున్నామని తెలిపారు. ల్యాండ్, వైన్, మైన్‌లో అక్రమాలు చేశారంటూ మంత్రి సవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దళితులను జగన్ దగా చేసిన చరిత్రను ప్రజలు ఎవరూ మర్చిపోలేరని మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి అన్నారు. కుట్ర పూరిత రాజకీయాలను ఇకనైనా మానుకోవాలని హితవు పలికారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదన్నారు.

# తుని కేసును తిరగదోడే ఆలోచన లేదు

### అప్పీల్‌కు వెళ్లే యోచనను విరమించుకున్న ప్రభుత్వం

**అమరావతి,జూన్3(సమయజ్యోతి):**

తుని ఘటనలో నమోదైన కేసును తిరగదోడే ఉద్దేశం లేదని ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది. కేసును కొట్టివేస్తూ రైల్వే కోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై అప్పీల్‌కు వెళ్లే యోచన లేదని తెలిపింది. తుని కేసును హైకోర్టులో అప్పీల్ చేయాలనే ఉత్తర్వులను తక్షణమే రద్దు చేయాలని అధికారులను ఆదేశించింది. విషయం ప్రభుత్వ పెద్దల దృష్టికి రాగానే అప్పీల్ ఆలోచన విరమించు కోవాలనే నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఏ స్థాయిలో ఆమోదంతో ఈ ఫైల్ నడిచిందనే అంశంపై ప్రభుత్వం ఆరా తీస్తోంది. కేసుపై ఆర్పీఎఫ్ సీనియర్ డివిజినల్ సెక్యూరిటీ కమిషనర్ చేసిన ప్రతిపాదనల ఆధారంగా ఉత్తర్వులు వెలువడినట్లు అధికారులు గుర్తించారు. సున్నితమైన ఇలాంటి అంశాలపై అలసత్వాన్ని ఉపేక్షించేది లేదని అధికారులను ప్రభుత్వం హెచ్చరించింది. ప్రభుత్వ ఆదేశాలతో జీవోను రద్దు చేస్తూ ఉత్తర్వులు వెలువడనున్నట్లు సమాచారం. కేసుపై ఆర్పీజీ సీనియర్ డివిజినల్ సెక్యూరిటీ- కమిషనర్ చేసిన ప్రతిపాదనల ఆధారంగా ఉత్తర్వులు వెలువడినట్టు గుర్తించింది. ఇలాంటి చర్యలను ఉపేక్షించేది లేదని ప్రభుత్వం నుంచి అధికారులకు హెచ్చరికలు జారీ అయ్యాయి. దీనికి సంబంధించి ఎవరు బాధ్యులు అనేదానిపై పరిశీలన చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించింది. తుని కేసును కొట్టివేస్తూ రైల్వే కోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై అప్పీల్‌కు వెళ్లే ఆలోచన ప్రభుత్వానికి లేదు అని అధికారికంగా ప్రకటన విడుదల చేశారు. తుని కేసును హైకోర్టులో అప్పీల్ చేయాలనే ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని ఆదేశించారు.

# నేడు ఎపి కేబినేట్ భేటీ

### అమరావతి నిర్మాణంపై ప్రధానంగా చర్చ

### మరో 40 వేల ఎకరాల

### భూ సేకరణపైనా దృష్టి

**అమరావతి,జూన్ 3(సమయజ్యోతి):**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కేబినెట్ భేటీ కానుంది. బుధవారం ఉదయం 11. 00 గంటలకు వెలగపూడిలోని సచివాలయంలో ఈ సమావేశం జరగనుంది. ఈ భేటీలో రాజధాని అమరావతి నిర్మాణంపై చర్చించనున్నారు. అలాగే అమరావతిలో నిర్మించే జీఏడీ టవర్ టెండర్లకు కేబినెట్ అమోదం తెలపనుంది. ఇక హెచ్‌వోడీ నాలుగు టవర్ల టెండర్లకు సైతం కేబినెట్ అమోదించనుందని తెలుస్తుంది. మరోవైపు రాజధాని అమరావతి ప్రాంతంలో రెండో దశలో 44 వేల ఎకరాల భూమి సేకరించే అంశాన్ని సైతం ఈ సమావేశంలో చర్చించి.. ఆమోదించే అవకాశమున్నట్లు సమాచారం. అలాగే అమరావతిలో 5 వేల ఎకరాల్లో అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణానికి కేబినెట్ అమోదం తెలపనుంది. 2,500 ఎకరాల్లో అంతర్జాతీయ స్పోర్ట్స్ కాంపెక్స్, మరో 2,500 ఎకరాల్లో స్మార్ట్ ఇండస్ట్రీ హబ్ నిర్మాణం చేపట్టనున్నట్లు- తెలుస్తోంది. వివిధ సంస్థలకు భూ కేటాయింపులకు సంబంధించి అమోదం తెలపనుంది. ఇక తల్లికి వందనంపై కేబినెట్‌లో చర్చించే అవకాశం ఉంది. అదే విధంగా కూటమి సర్కార్ ఏడాది పాలనపై ప్రత్యేక చర్చ జరగనుంది. జూన్ 21వ తేదీన వైజాగ్‌లో జరిగే అంతర్జాతీయ యోగా డేపై చర్చించనున్నారు. జూన్ 5వ తేదీన జరిగే ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమంపై చర్చించనున్నారు. ఇంకోవైపు 48వ సీఆర్డీఏ సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో రాజధాని అమరావతికి సంబంధించిన పలు కీలక నిర్ణయాలు తీసుకున్న సంగతి తెలిసిందే. అదీకాక రాజధాని అమరావతికి మరికొన్ని వేల ఎకరాల భూమి అవసరమవుతుందని ప్రభుత్వం భావిస్తుంది. ఆ క్రమంలో ఆ సేకరణకు సంబంధించిన అంశాలు ఈ కేబినెట్ భేటీ-లో ఒక కొలిక్కి వచ్చే అవకాశముందని తెలుస్తోంది.

# నేరగాళ్లకు మాజీ సీఎం జగన్ పరామర్శలా

### దిగజారుడు ఓట్ల రాజకీయానికి పరాకాష్ఠ

### ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు

**అమరావతి,జూన్3(సమయజ్యోతి):**

నేరగాళ్లకు మాజీ సీఎం జగన్ పరామర్శ.. దిగజారుడు ఓట్ల రాజకీయానికి పరాకాష్ఠ అని ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు అన్నారు. గంజాయి బ్యాచ్ సానుభూతి పలకడం బాధాకరమని రఘురామకృష్ణంరాజు అన్నారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయాల్లో ఆత్మహత్యలే తప్ప హత్యలుండవు అనే సామెత జగన్‌లాంటి వారిని చూసే వచ్చింది. గంజాయి బ్యాచ్‌ను పరామర్శించి రాజకీయంగా ఆయన ఆత్మహత్యకు పాల్పడ్డారు. పోలీసులపై హత్యాయత్నం చేసిన నిందితులకు జగన్ అండదండలా? నాడు ఎంపీగా ఉన్నప్పుడు అప్పటి అధికారి సునీల్‌కుమార్‌తో నన్ను కస్టడీలో కొట్టించింది జగనే. ఆయన్ను చూసి జాలిపడటం తప్ప ఇంకేమీ చేయలేం అని రఘురామ ఎద్దేవా చేశారు. అరాచకాలు చేసినవారికి జగన్ మద్దతివ్వడం దారుణమని చెప్పారు. డాక్టర్ సుధాకర్‌ను జగన్ ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు. తనకు ఓటేయని ప్రజలపై వైసీపీ వెన్నుపోటు- దినోత్సవం చేస్తోందని ధ్వజమెత్తారు. హెల్త్ కార్డ్ కోసం కొంతమంది నకిలీ ధ్రువపత్రాలు ఇచ్చి మరి తెల్లరేషన్ కార్డు తీసుకుంటున్నారని.. అలా చేయొద్దని రఘురామకృష్ణంరాజు కోరారు. హెల్త్ కార్డ్ ఉన్న ప్రతి పౌరుడికి రూ. 25 లక్షలు కవరయ్యేలా చూడాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోందని రఘురామకృష్ణంరాజు చెప్పారు. ముందు తమ కమిటీ రిపోర్ట్‌ని అసెంబ్లీ స్పీకర్‌కు ఇస్తామని వెల్లడించారు. అవసరం లేకుండా కొంతమంది రేషన్ తీసుకోవడం వల్లే బియ్యం స్మగ్లింగ్ జరుగుతుందని అన్నారు. ఇప్పుడు కోటి 40 లక్షలు మందికి తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయని వివరించారు. ఏపీలో మొత్తం కోటి 70 లక్షల కుటుంబాల్లో.. కోటి 40 లక్షలు బీపీఎల్ కిందే ఉన్నారనే విషయాన్ని నమ్మడం కష్టమని అన్నారు. రేషన్ అవసరం లేని వారు స్వచ్ఛందంగా ముందుకు వస్తే వారికి హెల్త్‌కార్డ్‌లో భాగంగా రూ. 25 లక్షలు కవరయ్యేలా చేస్తామని వివరించారు రఘురామకృష్ణంరాజు.ఏపీ ప్రభుత్వం రేషన్‌కు రూ.5, 100 కోట్లు- ఇస్తోందని.. ఇందులో రూ. 2000 కోట్లు- రేషన్‌లో మిగిలితే ఆ మొత్తం విద్యాశాఖకు ఖర్చు పెడితే నాణ్యమైన విద్యా లభిస్తుందని రఘురామకృష్ణంరాజు వ్యాఖ్యానించారు. హెల్త్ కార్డ్, రేషన్ కార్డు, పెన్షన్ కార్డులను వేర్వేరుగా ఇస్తే ఎలా ఉంటుందనే విషయాన్ని తమ కమిటీ- ఆలోచించిందని చెప్పారు. ఈ విషయాన్ని అసెంబ్లీ స్పీకర్ ద్వారా ఏపీ ప్రభుత్వానికి అందించాలని నిర్ణయించామని తెలిపారు. 15 రోజులకు ఒకసారి తమ కమిటీ సమావేశం అవ్వాలని నిర్ణయించామని చెప్పారు. గత జగన్ ప్రభుత్వంలో పిటీ-షన్ కమిటీ- ఒక్కసారి



కూడా సమావేశం కాలేదని అన్నారు. రేషన్ అవసరం లేకపోతే ఆ మేరకు నగదు బదిలీపై చర్చిస్తున్నామని తెలిపారు. కోటి 46 లక్షల రేషన్ కార్డులకు నగదు ఇస్తే ధాన్యం ఎవరు కొంటారని ప్రశ్నించారు. బియ్యం ఇవ్వకుండా డబ్బులు ఇస్తే ధాన్యం కొనరా అని అడిగారు. రేషన్ షాప్‌లో రేషన్ మాత్రమే కాకుండా అన్ని ప్రొవిజన్‌లు ఉండేలా చూసే ఆలోచన కూడా ఉందని అన్నారు. ఇప్పుడు అవసరం ఉన్న వారికి రేషన్ ఇంటి డెలివరీ అవుతుందని రఘురామకృష్ణంరాజు పేర్కొన్నారు.

# ఇంగ్లాండ్ లో అడుగుపెట్టిన కెఎల్ రాహుల్



ఇంగ్లాండ్‌లో లయన్స్‌తో జరగబోయే రెండో అనధికారిక టెస్ట్ మ్యాచ్ కోసం టీమ్ ఇండియా 'ఏ'తో కలవడానికి కెఎల్ రాహుల్ తాజాగా అక్కడికి చేరుకున్నాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వంటి సీనియర్ ఆటగాళ్లు ప్రస్తుతం టెస్ట్ క్రికెట్‌కు విరామం తీసుకోవడంతో, భారత జట్టు టెస్ట్ సెటప్‌లో ఎంతో అనుభవం కలిగిన మరియు ఆత్మవిశ్వాసాన్ని కలిగించే బ్యాట్స్‌మన్‌గా రాహుల్ ఇప్పుడు మరింత ప్రాధాన్యత కలిగాడు. ఈ క్రమంలో ఇంగ్లాండ్‌కు ముందుగానే చేరుకుని, రెడ్ బాల్ క్రికెట్‌కు తను మళ్లీ సిద్ధంగా ఉన్నట్లు చాటిచెప్పాడు. ఈసారి తాను టీమ్ ఇండియా 'ఏ' తరపున ఆడాలన్నదే రాహుల్ స్పష్టమైన అభిప్రాయం. అందుకే, బీసీసీఐకి స్వయంగా విజ్ఞప్తి చేసి, తనను ఈ మ్యాచ్‌కు ఎంపిక చేయమని కోరాడు. బోర్డు కూడా వెంటనే ఆమోదం తెలిపింది. తెల్లటి క్రికెట్ కిట్‌లో రాహుల్ మళ్లీ ఆంగ్ల గడ్డపై అడుగుపెడుతున్న క్షణాలు అభిమానులను ఉత్సాహంతో నింపాయి. జూన్ 6న నార్తాంప్టన్ కౌంటీ గ్రౌండ్‌లో మొదలయ్యే ఈ నాలుగు రోజుల టెస్టులో రాహుల్ ఇండియా ఎ తరఫున బరిలోకి దిగనున్నాడు. ఇది రాహుల్‌కు ప్రాక్టీస్ మాత్రమే కాదు, ఇకపై రానున్న ఐదు టెస్ట్‌ల సిరీస్‌కు ముందు స్వింగింగ్ ఇంగ్లాండ్ పిచ్‌లపై పట్టు సాధించే అవకాశమూ. ఇంగ్లాండ్ పరిస్థితుల్లో ఎలా ఆడాలో తెలిసిన రాహుల్‌కు ఇది ఒక తెలివైన నిర్ణయం. కోహ్లీ, రోహిత్ వంటి పెద్ద నామాలు లేనప్పుడు, జట్టులో అనుభవం కలిగిన ఒక సమతుల్య శక్తిగా అతని ఉనికి జట్టుకు చాలా అవసరం. ఇక భారత టెస్ట్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ బాధ్యతలు చేపట్టాడు. కొత్త కోచ్‌గా గౌతమ్ గంభీర్ ఉండగా, జూన్ 16న బెకెన్‌హామ్‌లో జరగనున్న ఇంట్రా-స్క్వాడ్ నాలుగు రోజుల మ్యాచ్‌తో గిల్ శకం ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్ టీమ్ ఇండియాకు టెస్టు సిరీస్‌కు ముందుగా వచ్చే ఏకైక ప్రాక్టీస్ గేమ్ అవుతుంది. గిల్, గంభీర్ జట్టు నిష్క్రమణకు ముందు మీడియా సమావేశంలో పాల్గొంటారని భావిస్తున్నారు. గిల్ భారత్‌కి 37వ టెస్ట్ కెప్టెన్‌గా నియమితుడవడమే కాక, జస్‌ప్రీత్ బుమ్రా, రిషభ్ పంత్, రాహుల్ లాంటి అనుభవజ్ఞుల్ని ఈ పదవికి పరిగణనలోకి తీసుకోకపోవడం ఆసక్తికర విషయమైంది. దీంతో భారత క్రికెట్‌లో కొత్త యుగానికి నాంది పలికినట్లైంది. ఈ నేపథ్యంలో %ఖూ% రాహుల్ మరోసారి తన ప్రాముఖ్యతను నిరూపించేందుకు పూనుకున్నాడు. మిడిల్ ఆర్డర్ స్థానం కోసం పోటీదారుల్లో ముందుండాలన్న సంకల్పంతోనే అతను ముందుగానే ఇంగ్లాండ్‌కు వచ్చి ఆటపై దృష్టి పెట్టాడు. మిగతా జట్టు ఇంకా ప్రాక్టీస్ కూడా ప్రారంభించకముందే అతను గేమ్‌లోకి దిగుతూ, తన అభిమానం, నిబద్ధతను స్పష్టంగా చూపించాడు.

# విరాట్ కోహ్లీ 18 ఏళ్ల నిరీక్షణ ఫలిస్తుందా?



ఐపీఎల్ 2025 ఫైనల్ ఆర్సీబీ వర్సెస్ పంజాబ్ కింగ్స్ అహ్మదాబాద్ మోదీ స్టేడియంలో జరగనుంది. క్వాలిఫయర్ 1లో పంజాబ్‌పై విజయంతో ఆర్సీబీ, క్వాలిఫయర్ 2లో ముంబైపై విజయంతో పంజాబ్ ఫైనల్‌కు చేరుకున్నాయి. రెండు జట్లకు ఇదే తొలి టైటిల్ కానుంది. అందుకే సర్వశక్తులు ఒడ్డుతున్నాయి. అయితే ఆర్సీబీ బ్యాటర్ విరాట్ కోహ్లీకు మాత్రం 18 ఏళ్లుగా తీరని కోరిక ఇది. పంజాబ్ కింగ్స్ లెవెన్ వర్సెస్ ఆర్సీబీ రెండు జట్లకు ఇదే తొలి టైటిల్ అవుతుంది. అయినా సరే ఆర్సీబీపైనే అంచనాలు ఎక్కువగా ఉన్నాయి. కారణం ఆ జట్టు మాజీ సారథి, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ. ఆర్సీబీ కప్ గెలిచిందంటే విరాట్ కోహ్లీ విజయం సాధించినట్టే. 18 ఏళ్ల కోహ్లి నిరీక్షణకు తెరపడనుంది. 18 ఏళ్ల కోరిక నెరవేరనుంది. ఐపీఎల్ ఫైనల్స్‌కు చేరడం ఆర్సీబీకు ఇది నాలుగోసారి. ఇంతకుముందు 2009, 2011, 2016లో ఫైనల్‌కు చేరినా టైటిల్ చేజిక్కించుకోలేక రన్నరప్‌గా మిగిలిపోయింది. ఈ సీజన్‌లో విరాట్ కోహ్లీ ఫామ్ కూడా బాగుంది. 14 మ్యాచ్‌లలో 614 పరుగులు చేశాడు. గత సీజన్‌లో కూడా ఆర్సీబీ తరపున అత్యధిక పరుగులు చేసింది కోహ్లీనే. 2009లో ఆర్సీబీ మొదటి సారి ఫైనల్ ఆడినప్పుడు కోహ్లి 7 పరుగులు మాత్రమే చేసి అవుట్ అయ్యాడు. 2011లో ఫైనల్ ఆడినప్పుడు 32 బంతుల్లో 35 పరుగులు చేశాడు. ఇక 2016లో 35 బంతుల్లో 54 పరుగులు చేశాడు. ఆర్సీబీ కప్ సాధించడం అనేది ఆ జట్టుకే కాదు విరాట్ కోహ్లీకు 18 ఏళ్ల సుదీర్ఘ కల. అందుకే ఈసారి కోహ్లీ భారీ ఇన్నింగ్స్ ఆడవచ్చని తెలుస్తోంది. కోహ్లీ ఆడితే మ్యాచ్ వన్ సైడ్ అవుతుందనేది కూడా అందరికీ తెలుసు. అందుకే అందరూ కోహ్లీపై ఆశలు పెట్టుకున్నారు. 18వ నెంబర్ జెర్సీతో 18 ఏళ్లుగా కప్ కోసం కోహ్లీ నిరీక్షణ ఫలిస్తుందా లేదా అనేది ఆసక్తి రేపుతోంది. ఐపీఎల్ ప్రారంభం నుంచి ఇప్పటి వరకు ఒకే జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. జట్టుని ఒక్కసారైనా ఛాంపియన్‌గా నిలపాలని పోరాటం చేస్తున్నాడు. ఐపీఎల్ కెరీర్‌లో 266 మ్యాచ్‌లు ఆడిన కోహ్లీ 8,618 పరుగులు చేశాడు. ఇందులో 8 సెంచరీలు, 63 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 5 సీజన్లలో 600 దాటి పరుగులు చేశాడు. అందుకే ప్రతి ఏటా చెబుతూ వస్తున్న ఈ సాలా కప్ నమ్దే...ఈసారికి సాధ్యం కావచ్చంటున్నారు.

# అంబరాన్ని అంటిన ఐపీఎల్ ముగింపు వేడుకలు



భారతదేశపు దిగ్గజ సంగీతకారుడు శంకర్ మహదేవన్ దేశభక్తి గీతాలు పాడుతూ, భారత సైన్యానికి నీరాజనం పలికారు. నరేంద్ర మోడీ స్టేడియంలో ప్రేక్షకులను ఉర్రూతలూగించారు. శంకర్ మహదేవన్ కుమారులు శివం, సిద్ధార్థ్ మహదేవన్ కూడా ఆయనతో పాటు ఉన్నారు. ప్రొఫెషనల్ నృత్యకారులు 'త్రివర్ణ థీమ్' దుస్తులు ధరించి చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. ఆపరేషన్ సిందూర్ విజయంపై శంకర్ మహదేవన్, అతని బృందం గళమెత్తారు. శంకర్ మహదేవన్, అతని బృందాన్ని హర్ష భోగ్లే స్వాగతించారు. దీంతో ముగింపు వేడుక ప్రారంభమైంది. మహాదేవన్ సహా వేదికపై ఉన్న కళాకారులందరూ జై హింద్, భారత్ మాతా కీ జై నినాదాలు చేశారు. ఆయన భారత జాతీయ గీతం 'వందేమాతరం' పాడినప్పుడు, మైదానంలో ఉన్న వేలాది మంది ఆయనతో పాటు హమ్ చేశారు. దీని కారణంగా నరేంద్ర మోడీ స్టేడియం మొత్తం దేశభక్తిలో మునిగిపోయింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు %జం% పంజాబ్ కింగ్స్ %ఖుా% 2025 ఫైనల్‌కు ముందు ముగింపు వేడుకలో కళాకారులు దేశభక్తి గీతాలపై ప్రదర్శన ఇచ్చారు. కళాకారులు మొదట 'తేరి మిట్టి మే మిల్ జావా' పాటను ప్రదర్శించారు. దీని తర్వాత, వారు 'వతన్ పర్ సర్ కటనే సే నహీ దారేడ్', 'జై హెూ' తరువాత 'కహతే హై హమ్కో ప్యార్ సే ఇండియా వాలే' పాటలను అద్భుతంగా ప్రదర్శించారు. కళాకారులందరూ తెల్లటి దుస్తులు ధరించి, దానిపై త్రివర్ణ దుపట్టా ధరించారు. కళాకారుల అద్భుతమైన ప్రదర్శనను చూసి, స్టేడియంలో కూర్చున్న లక్షలాది మంది ప్రేక్షకులు చప్పట్లు కొట్టారు. ఈ సమయంలో, వేలాది మంది ప్రేక్షకులు తమ చేతుల్లో త్రివర్ణ పతాకాన్ని ఊపుతూ ప్రదర్శన ఇచ్చారు. అత్యుత్తమ రెండు జట్లు, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు పంజాబ్ కింగ్స్ మధ్య ఈ రోజు టైటిల్ పోరు జరుగుతోంది. నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగే ఈ మ్యాచ్‌లో ఒక జట్టు తమ తొలి ట్రోఫీని సొంతం చేసుకుంటుంది, మరో జట్టు నిరాశతో వెనుదిరిగక తప్పదు. శ్రేయస్ అయ్యర్ గత సంవత్సరం %ఖఖ=%ని ఛాంపియన్‌గా నిలిపిన తర్వాత, వరుసగా రెండోసారి ట్రోఫీని గెలుచుకోవాలని ఆశిస్తున్నారు. కీలకమైన మ్యాచ్‌లో శ్రేయస్ అయ్యర్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకున్నారు. పంజాబ్ కింగ్స్ రెండోసారి %ఖుా% ఫైనల్‌లో ఆడుతోంది. %=జదీ%కి ఇది నాలుగో ఫైనల్. రెండు జట్లు ఇప్పటివరకు %ఖుా% ట్రోఫీని గెలవలేదు, కానీ ఈరోజు ఒక జట్టు తమ కలను నెరవేర్చుకుంటుంది. శ్రేయస్ అయ్యర్ క్వాలిఫైయర్-2లోనూ మ్యాచ్ విజేత ఇన్నింగ్స్ ఆడారు, ముంబై ఇండియన్స్‌పై 87 పరుగులు చేశాడు. ఈ సీజన్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్లలో ఆరో స్థానంలో, పంజాబ్ కింగ్స్‌లో అత్యధిక పరుగులు చేసిన మొదటి బ్యాట్స్‌మన్. 16 ఇన్నింగ్స్‌లో 603 పరుగులు చేశారు. ఇందులో 5 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఒక మ్యాచ్‌లో 97 పరుగులతో నాటౌట్‌గా నిలిచారు,

# టైటిల్ పోరుకు బెంగళూరు స్టార్ ప్లేయర్ దూరం!

2025 ఐపీఎల్ ఫైనల్?కు సర్వం సిద్ధమైంది. టైటిల్ పోరులో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు- పంజాబ్ కింగ్స్ అమీతుమీ తేల్చుకోనున్నాయి. ఈ రెండు జట్లు ఇప్పటివరకు కప్పు నెగ్గకపోవడం వల్ల ఈసారి కొత్త ఛాంపియన్?ను చూడనున్నాం. 17ఏళ్ల ట్రోఫీ నిరీక్షణకు ఫుల్? స్టాప్ పెట్టాలని రెండు జట్ల అభిమానులు కోరుకుంటున్నారు. అయితే ఫైనల్?కు ముందు ఆర్సీబీకి పెద్ద షాక్ తగిలే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. ఆ జట్టు స్టార్ ప్లేయర్ ఈ మ్యాచ్?కు అందుబాటులో ఉండడం లేదంటూ ప్రచారం సాగుతోంది. ఆర్సీబీ లీగ్ స్టేజ్ నుంచే నిలడగా ఆడుతూ ఫైనల్?కు దూసుకొచ్చింది. ఈ విజయాల్లో ముఖ్యంగా టాపార్డర్ కీలకంగా వ్యవహరించింది. ఓపెనర్లు ఫిల్ సాల్ట్- విరాట్ కోహ్లీ జట్టుకు అదిరే ఆరంభాలు అందించారు. బ్యాటింగ్?లో ఈ జోడీపైనే ఆర్సీబీ ఎక్కువగా ఆధారపడింది. అయితే ఫైనల్? మ్యాచ్?కు సాల్ట్ దూరం కానున్నాడని తెలుస్తోంది. వ్యక్తిగత కారణాల వల్ల సాల్ట్ ఐపీఎల్? నుంచి వైదొలిగినట్లు సమాచారం. దీంతో ఆర్సీబీ ఫ్యాన్స్ ఆందోళనలో ఉన్నారు. ఈ ఒక్క మ్యాచ్?లో సాల్ట్ ఉంటే బాగుంటుందని అభిప్రాయపడుతున్నారు. అయితే సాల్ట్ అసలు అహ్మదాబాద్?లోనే లేదని తెలిసింది. అతడు క్వాలిఫయర్ మ్యాచ్ తర్వాత ఇక్కడకు రాకుండా, నేరుగా ఇంగ్లాండ్ వెళ్లినట్లు సమాచారం. ఇక ఆర్సీబీ ప్రాక్టీస్ సెషన్?లో కూడా సాల్ట్ ఎక్కడా కనిపించకపోవడంతో ఈ ప్రచారానికి మరింత బలం చేకూరింది. అదే సమయంలో రిప్లేస్?మెంట్ ప్లేయర్ టిమ్ సైఫర్ట్ ?ప్రాక్టీస్ సెషన్?లో పాల్గొన్నాడు. దీంతో ఈ వార్తలు నిజమో కావొచ్చని అనుకుంటున్నారు. సాల్ట్ స్థానంలో సైఫర్ట్? ఓపెనింగ్ చేస్తాడని అంటున్నారు. అయితే దీనిపై మేనేజ్?మెంట్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. ఏదైమైనా సాల్ట్ లేకపోతే ఆర్సీబీ బ్యాటింగ్?పై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. కాగా, ఈ సీజన్?లో సాల్ట్ మంచి ప్రదర్శన ఇచ్చాడు. దూకుడైన బ్యాటింగ్ విధానంతో స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. 12 మ్యాచ్?ల్లో 175.90 స్ట్రైక్ రేట్?తో 387 పరుగులు చేశాడు. క్వాలిఫయర్- 1లోనూ అదిరే హాఫ్ సెంచరీతో రాణించాడు. మొత్తం నాలుగు అర్ధ శతకాలు నమోదు చేశాడు.

# చెక్కు చెదరని సన్‌రైజర్స్ హైదరాబాద్ రికార్డ్!

ఐపీఎల్ 2025 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తీవ్రంగా నిరాశపర్చింది. డిఫెండింగ్ రన్నరప్‌గా భారీ అంచనాలతో బరిలోకి దిగిన ఆరెంజ్ ఆర్మీ కనీసం ప్లే ఆఫ్స్ చేరకుండానే టోర్నీ నుంచి నిష్క్రమించింది. బ్యాటింగ్, బౌలింగ్ వైఫల్యం సన్‌రైజర్స్ విజయవకాశాలను దెబ్బతీసింది. 14 మ్యాచ్‌ల్లో 6 విజయాలు, ఓ మ్యాచ్ రద్దుతో 13 పాయింట్స్ సాధించి ఆరో స్థానంతో సరిపెట్టుకుంది. గతేడాది అసాధారణ ప్రదర్శనతో ఫైనల్ చేరిన సన్‌రైజర్స్ హైదరాబాద్.. ఫైనల్లో ఓడి టైటిల్ చేజార్చుకుంది. ఈ సీజన్‌లో ప్లే ఆఫ్స్ చేరకుండానే వెనుదిరిగింది. 2016లో చివరిసారిగా టైటిల్ గెలిచిన సన్‌రైజర్స్ హైదరాబాద్.. ఆ తర్వాత మళ్లీ విజేతగా నిలవలేదు. 2018లో ఫైనల్ చేరినా.. చెన్నై సూపర్ కింగ్స్ చేతిలో ఓటమిపాలైంది. అయితే గత 9 ఏళ్లుగా సన్‌రైజర్స్ హైదరాబాద్ అరుదైన రికార్డ్ ఒకటి చెక్కు చెదరకుండా ఉంది. 18 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలోనే ఎలిమినేటర్ మ్యాచ్ ఆడి టైటిల్ గెలిచిన ఏకైక జట్టుగా సన్‌రైజర్స్ హైదరాబాద్ నిలిచింది. ఐపీఎల్ 2016 సీజన్‌లో మూడో స్థానంలో నిలిచిన సన్‌రైజర్స్ హైదరాబాద్.. ఎలిమినేటర్‌లో కేకేఆర్‌ను ఓడించింది. క్వాలిఫయర్-1లో గుజరాత్ లయన్స్‌ను ఓడించి ఫైనల్ చేరింది. ఫైనల్లో ఆర్సీబీని చిత్తు చేసి టైటిల్ అందుకుంది. ఆ తర్వాత మరే జట్టు కూడా ఎలిమినేటర్ ఆడి టైటిల్ గెలవలేదు. ఈ ఏడాది ముంబై ఇండియన్స్ ఆ రికార్డ్ బ్రేక్ చేసేలా కనిపించినా.. క్వాలిఫయర్-2లోనే వెనుదిరిగింది. ఈ సీజన్‌లో నాలుగో స్థానంలో నిలిచిన ముంబై ఇండియన్స్.. ఎలిమినేటర్‌లో గుజరాత్ టైటాన్స్‌ను ఓడించింది. కానీ క్వాలిఫయర్-2లో పంజాబ్ కింగ్స్ చేతిలో 5 వికెట్ల తేడాతో చిత్తయ్యింది. దాంతో సన్‌రైజర్స్ రికార్డ్ చెక్కు చెదరకుండా అలానే ఉంది. మరికొద్ది సేపట్లో ప్రారంభమయ్యే ఫైనల్లో ఆర్సీబీ, పంజాబ్ కింగ్స్ తమ అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నాయి. ఈ రెండు జట్లు 18 ఏళ్ల నుంచి టైటిల్ కోసం నిరీక్షిస్తున్నాయి. ఆర్సీబీకి ఇది నాలుగో ఫైనల్ కాగా.. పంజాబ్ కింగ్స్‌కు రెండో ఫైనల్. 2009, 2011, 2016 ఫైనల్లో ఓడిన ఆర్సీబీ.. ఈసారైనా విజేతగా నిలవాలనే పట్టుదలతో ఉంది. 2014 ఫైనల్లో కేకేఆర్ చేతిలో పంజాబ్ కింగ్స్ ఓటమిపాలైంది.

# ఐపీఎల్ 2025లో ఆర్సీబీ కప్ కొడుతుంది

## ఆశాభావం వ్యక్తం చేసిన మాజీ ప్లేయర్లు

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు లేదా పంజాబ్ కింగ్స్ రూపంలో ఐపీఎల్ తన కొత్త ఛాంపియన్ ను పొందనుంది. 18 సంవత్సరాలుగా తమ తొలి ఐపీఎల్ ట్రోఫీ కోసం ఎదురుచూస్తున్న ఆర్సీబీ, పంజాబ్ కింగ్స్ జట్లు ఫైనల్‌లో తలపడనున్నాయి. రెండు జట్లు అద్భుత ఫామ్‌కు చేరుకున్నాయి. రెండు జట్లూ టైటిల్ గెలవడానికి ఫేవరెట్లుగా ఉన్నాయి. ఇది పంజాబ్ జట్టు రెండో ఫైనల్ కాగా.. ఆర్సీబీకి నాలుగో ఫైనల్. ఈ కీలక మ్యాచ్‌కు ముందు శ్రీలంక దిగ్గజం తిలకరత్నే దిల్షాన్ కీలక ప్రకటన చేశాడు. ఫైనల్ మ్యాచ్‌లో తాను ఏ జట్టుకు మద్దతు ఇస్తున్నానో చెప్పాడు. ఐపీఎల్ 2025 ఫైనల్‌లో తిలకరత్నే దిల్షాన్ ఆర్సీబీ జట్టుకు మద్దతు ఇస్తున్నాడు. దిల్షాన్ ఏఎన్ఐతో మాట్లాడుతూ.. "ఐపీఎల్ ప్రారంభానికి ముందు ఈ ఏడాది ఆర్సీబీ గెలవాలని కొన్ని మీడియా సంస్థలకు చెప్పాను. వారు టోర్నమెంట్ అంతటా చాలా బాగా రాణించారని భావిస్తున్నాను. ఈ సారు వారు గెలవగలరని ఆశిస్తున్నాను. విరాట్ కోహ్లీ, ఆర్సీబీ జట్టుకు నా శుభాకాంక్షలు" అని తిలకరత్నే దిల్షాన్ పేర్కొన్నాడు. దిల్షాన్


# 'కుబేర' నుంచి 'అనగనగా కథ' సాంగ్




శేఖర్ కమ్ముల డైరెక్షన్ లో వస్తున్న కుబేర ప్రమోషన్లలో జోరు పెంచేశారు. నాగార్జున, ధనుష్ కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమాపై అంచనాలు బాగానే ఉన్నాయి. ఇప్పటికే భారీ ఈవెంట్ కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా మూవీ గురించి చాలా విషయాలను పంచుకున్నారు. తాజాగా మూవీ నుంచి 'కుబేర' నుంచి 'అనగనగా కథ' సాంగ్ ను రిలీజ్ చేశారు. ఇందులో నాగార్జున, ధనుష్‌పైనే సాంగ్ సాగుతోంది. ఈ పాట ఒకింత ఆలోచించే విధంగానే కనిపిస్తోంది. రెండు పాత్రల స్వభావాలను, వారి పరిస్థితులను ఇందులో వివరించబోతున్నారు. రష్మిక ఇందులో హీరోయిన్ గా నటిస్తోంది. ఇప్పటికే వచ్చిన ట్రైలర్ బాగానే ఆకట్టు-కుంది. ఇందులో ధనుష్ పాత్ర ఇం-టె-స్టింగ్ గా ఉంది. శేఖర్ కమ్ముల సినిమా అంటేనే ఒకింత డిఫరెంట్ గా, భావోద్వేగాలను తట్టి లేపేవిగా ఉంటాయి. ఈ సారి కూడా అలాంటి భావోద్వేగాల నేపథ్యంలోనే మూవీని తెరకెక్కిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ సినిమా జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నాడు. అనగనగా కథ పాటను చంద్రబోస్ లిరిక్స్ అందించగా.. హైడ్ కార్తి, కరీముల్లా పాడారు. ఈ సినిమాలో నాగార్జున, ధనుష్ పాత్రలు చాలా డిఫరెంట్ గా ఉండబోతున్నాయి. వీరిద్దరి కాంబోలో వస్తున్న మొదటి మూవీ కావడంతో అటు తమిళంలో, ఇటు తెలుగులో ఆసక్తిని రేపుతోంది. వారం ముందు వీరమల్లు, వారం తర్వాత కన్నప్ప సినిమాలు రాబోతున్నాయి. అయినా సరే మూవీని భారీ పోటీ నడుమ రిలీజ్ చేస్తున్నారు.

# శేఖర్ కమ్ములకు పెన్ బహూరించిన చిరు

దర్శకుడు శేఖర్ కమ్ములపై చిరంజీవి ప్రశంసలు కురిపించారు. ఆయన మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకున్నారు. పెన్నును బహుమతిగా ఇచ్చారు. తాను ఇండస్ట్రీక్రి వచ్చి 25 ఏళ్లు అయిన సందర్భంగా శేఖర్ కమ్ముల ఇటీవల చిరంజీవిని కలిసిన విషయం తెలిసిందే. కలలను వెంటాడితే విజయం తప్పకుండా మనల్ని ఫాలో అవుతుందని నమ్మకం ఇచ్చిన వ్యక్తి చిరంజీవి అని.. తన 25 ఏళ్ల ప్రయాణాన్ని ఆయన సమక్షంలో చేసుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ఆ ఫొటోలనే ఇప్పుడు చిరు షేర్ చేశారు. మీలాంటి అభిమానులు ఉండడం నాకూ ఆనందమే. మీ ప్రస్థానానికి నేను స్ఫూర్తినిచ్చానని తెలిసి మరింత సంతోషించాను. మీ 25 ఏళ్ల జర్నీలో నేనూ భాగమైనందుకు గర్వంగా ఉంది. సున్నితమైన వినోదంతో పాటు సందేశాన్ని జోడిస్తూ ఆలోచనాత్మకంగా తీసే మీ సినిమాలంటే నాకు ఎంతో ఇష్టం. ఫిల్మ్ మేకింగ్‌లో మీ కంటూ ప్రత్యేకతను క్రియేట్ చేసుకున్నారు. మీరు ఇలాగే మరో 25 ఏళ్లు జనరంజకమైన సినిమాలు తీస్తూ మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరుకుంటున్నాను అని చిరు తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఇక సినిమాల విషయానికొస్తే.. చిరంజీవి ప్రస్తుతం 'విశ్వంభర'తో బిజీగా ఉన్నారు. శేఖర్ కమ్ముల దర్శకత్వం వహించిన 'కుబేర' విడుదలకు సిద్ధంగా ఉంది. ధనుష్, నాగార్జున ప్రధానపాత్రల్లో నటించిన ఈ చిత్రం జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది.





# అందాల ఆరబోతపై నెటిజన్ల ట్రోల్

## ఘాటుగా సమాధానం ఇచ్చిన -మాళవికా మోహనన్

ఈ రోజుల్లో అందాల ముద్దుగుమ్మలు గ్లామర్ షో చేయడం మనం చూస్తూనే ఉన్నాం. సినిమా ఆఫర్స్ తగ్గిన సమయంలో నిత్యం అందాలు ఆరబోస్తూ రచ్చ చేస్తున్నారు. అయితే గ్లామర్ షో సమయంలో కొందరు దీనిపై పెద్ద ఎత్తున విమర్శలు చేస్తుంటారు. ఈ క్రమంలోనే ఓ ముద్దుగుమ్మని దారుణంగా ట్రోల్ చేయడంతో ఆమె ఇచ్చిన సమాధానం అందరిని ఆశ్చర్యపరిచింది. నేను ఒక్క దానినే అందాలు ఆరబోయడం లేదు.. మిగతా హీరోయిన్స్ కూడా అదే చేస్తున్నారంటూ కామెంట్ చేసింది. ప్రస్తుతం ఈ అమ్మడి కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. మలయాళం, తమిళం, తెలుగు చిత్రాల్లో నటిస్తూ తన కంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న మాళవిక మోహనన్ నెటిజన్ల ట్రోల్స్‌కు గట్టిగా సమాధానం ఇచ్చింది. 2011లో మలయాళ సినిమా ద్వారా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన ఈ మలయాళీ ముద్దుగుమ్మ ఇప్పటివరకు 60పైనే సినిమాల్లో కథానాయికగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా నటించి పేరు తెచ్చుకుంది. ఇటీవల ఈ భామ నటించిన రెండు మలయాళ చిత్రాలు తంకమణి , వన్స్ అపాన్ ఏ -టైమ్ ఇన్ కొచ్చి విడుదలై మంచి గుర్తింపును తీసుకువచ్చాయి. వరుస సినిమా ఆఫర్స్‌తో ఫుల్ జోరులో ఉన్న ఈ ముద్దుగుమ్మ అందాల వడ్డింపులో ఏ మాత్రం కాంప్రమైజ్ కావడం లేదు. తరచు తన గ్లామర్ షోతో రచ్చ చేస్తూనే ఉంటు-ంది. అయితే దీనిపై కొందరు నెటిజన్స్ ట్రోల్ చేశారు. అవకాశాల కోసమే మాళవిక అలా తన బాడీ చూపించుకుంటుందని కొందరు కామెంట్స్ చేశారు. దీని గురించి తాజాగా స్పందించిన మాళవిక మోనన్.. నేను ఎప్పుడు కూడా ఛాన్స్‌ల కోసం గ్లామర్ షో చేయలేదు. అయిన అందాలు చూపించడంలో తప్పేంటి. మలయాళ చిత్రాలలో ఎక్స్‌పోజ్ చేసే ఛాన్స్ ఉండదు. తెలుగు, తమిళ భాషలలోనే అలా నటించవచ్చు. ముఖం చూపించకుండా సోషల్ మీడియాలో నా గురించి రాసే వారిని నేను పట్టించుకోను. అయిన నేను ఒక్క దానినే గ్లామర్ ఫొటోలు షేర్ చేయడం లేదు, చాలా మంది హీరోయిన్స్ అలానే చేస్తున్నారు అని పేర్కొంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.

# మా అఖిల్ పెళ్లికి రండి

## చంద్రబాబును ఆహ్వానించిన నాగార్జున



అక్కినేని అఖిల్ పెళ్లి పీటలు ఎక్కే సమయం ఆసన్నమైంది. జూన్ 6న అఖిల్ ఏడడుగులు వేయబోతున్నట్టు తెలుస్తుంది. ఈ క్రమంలో నాగార్జున తన కుమారుడి వివాహానికి పలువురు సెలబ్రిటీలని ప్రత్యేకంగా ఆహ్వానిస్తున్నారు. ఇటీవల తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డిని కలిసి తన కుమారుడి వివాహానికి రావాలని ఆహ్వానించిన నాగార్జున తాజాగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడిని కలిసారు. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో కలిసి తన చిన్న కొడుకు అఖిల్ వివాహానికి రావాల్సిందిగా చంద్రబాబును స్వయంగా ఆహ్వానించి వివాహ పత్రిక అందజేశారు. ఇక ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ని కూడా నాగార్జున ఆహ్వానించనున్నట్టు తెలుస్తుంది. గతేడాది నవంబర్ నెలలో అక్కినేని అఖిల్, జైనబ్ రవ్జీ అనే అమ్మాయితో నిశ్చితార్థం జరగగా,ఆ విషయాన్ని నాగార్జున తన సోషల్ మీడియా ద్వారా తెలియజేశారు. ఇక పెళ్లి ఎప్పుడు జరుగుతుందా అని అందరు ఆసక్తిగా ఎదురు చూస్తున్న నేపథ్యంలో వారి వివాహం జూన్ 6న హైదరాబాద్ లోని అన్నపూర్ణ స్టూడియోలోనే జరగనున్నట్లు- సమాచారం. గతేడాది హీరో నాగచైతన్య, శోభితా ధూళిపాళ్ల వివాహం సైతం అదే స్టూడియోలో జరిగిన విషయం విదితమే. గతంలో అఖిల్.. శ్రియా భూపాల్ అనే యువతితో నిశ్చితార్థం జరుపుకున్నాడు. కాని పలు కారణాల వలన వారి బంధం పెళ్లి పీటల వరకు వెళ్లలేదు. ఇక కొన్నాళ్లుగా సింగిల్‌గా ఉన్న అఖిల్ జైనబ్ రవ్జీ అనే అమ్మాయితో ప్రేమలో పడ్డాడు. కొంతకాలంగా ప్రేమలో ఉన్న వీరిద్దరు ఇప్పుడు పెద్దల సమక్షంలో పెళ్లి పీటలు ఎక్కనున్నారు. జైనబ్ ప్రముఖ వ్యాపారవేత్త జుల్ఫీ రవ్జీ కుమార్తె. ఇక అక్కినేని అఖిల్ కొన్నాళ్లుగా మంచి హిట్ కోసం ఎదురు చూస్తున్నారు. లెనిన్ చిత్రంతో త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుండగా, ఈ చిత్రాన్ని కిశోర్ అబ్బూరు తెరకెక్కిస్తున్నారు.ఈ చిత్రంలో శ్రీలీల కథానాయికగా నటిస్తుంది. మూవీపై అంచనాలు భారీగానే ఉన్నాయి.

# ప్రభాస్ అభిమానులకు ఇక పండగే

## 16న రాజాసాబ్ టీజర్ విడుదల

ప్రభాస్ అభిమానులకు ఇక పండగే. త్వరలోనే శుభవార్త అంటూ వార్తలు వస్తున్నాయి. కథానాయకుడిగా మారుతీ దర్శకత్వంలో రూపొందుతున్న రొమాంటిక్ కామెడీ హారర్ ఫిల్మ్ 'ది రాజా సాబ్' భారీ అంచనాల మధ్య రానున్నది. ఈ మూవీ అప్‌డేట్ గురించి అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా నిర్మాణ సంస్థ అప్‌డేట్‌ను పంచుకుంది. ఈ సినిమా టీజర్ జూన్ 16న రానున్నట్లు తెలిపింది. అలాగే డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా సినిమా విడుదల కానున్నట్లు ప్రకటించింది. ఈ విషయాన్ని వెల్లడిస్తూ ఓ పోస్టర్‌ను పంచుకుంది. ప్రభాస్ మొదటిసారి హారర్ నేపథ్యంలో ఉన్న కథలో నటిస్తుండటంతో అందరి దృష్టి 'ది రాజాసాబ్' పైనే ఉంది. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధికుమార్, సంజయ్‌దత్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన వీడియోలు, పోస్టర్‌లు సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేశాయి. రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తూ దర్శకుడు మారుతీ పోస్ట్ పెట్టారు. 'మీ అందరకీ ప్రామిస్ చేసినట్లే మీరు కోరుకున్నట్లు- ప్రభాస్‌ను బిగ్‌స్క్రీన్‌పై చూస్తారు. ఆరోజు అభిమానులకు పండగే. మీలో జోష్ నింపేందుకు మరిన్ని అప్‌డేట్స్ రానున్నాయి' అని క్యాప్షన్ పెట్టారు. మారుతి - ప్రభాస్ కాంబోలో వస్తోన్న తొలి చిత్రమిది. తమన్ ఇప్పటికే ఈ సినిమాలో నాలుగు పాటలు పూర్తి చేసినట్లు ఆయన చెప్పారు. వైవిధ్యమైన థీమ్స్‌తో వీటిని డిజైన్ చేసినట్లు- వెల్లడించారు.



EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685